RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com




# వుదయం




గుంటూరు | 03-07-2026 శుక్రవారం | సంపుటి : 13 | సంచిక : 111 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal | Postal Regd. No. GTR/117/2025-27 | Follow us on

# చర్చలపై హైడ్రామా

## అధికార, విపక్ష నేతల మధ్య మాటల తూటాలు • తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌ను అడ్డుకున్న పోలీసులు



గన్‌పార్క్ వద్ద మంత్రులు

గురుకులాల నిర్వహణ, అవినీతి ఆరోపణల అంశంపై గన్‌పార్క్ దగ్గర మంత్రులతో చర్చ పలు కీలక రాజకీయ పరిణామాలకు దారితీసింది. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్‌కు బయలుదేరగా పోలీసులు అడ్డుకు న్నారు. దీంతో పోలీసులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కారు దిగి పాద యాత్రగా వెళ్లేందుకు హరీశ్ రావు యత్నించారు. ఈ క్రమంలో అక్కడ జరిగిన తోపులాటలో ఆయన కిందపడిపోయారు. ఆ వెంటనే మాజీ మంత్రిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హరీశ్‌తో పాటు మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేశారు. దీంతో తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది.



గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్ సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా గన్‌పార్క్‌కు ముగ్గురు మంత్రులు చేరుకుని.. అమరవీరుల స్థూపం దగ్గర కూర్చున్నారు. మంత్రులకు మద్దతుగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గన్‌పార్క్‌కు వచ్చారు. తెలంగాణ మంత్రులు, మాజీ మంత్రుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో గన్‌పార్క్ దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. అటు సోమాజీగూడ ప్రెస్‌క్లబ్, తెలంగాణ భవన్ దగ్గర కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.



### నేను చెప్పింది అబద్ధమైతే
## రాజీనామాకు సిద్ధం

**అప్పులపై చర్చించేందుకు సిద్ధం**

**ఇంకా బుకాయింపులు ఎందుకు?**

**మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్**

**ఎందుకు స్పందించరు: మంత్రి జూపల్లి**

**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. " నేను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్

మిగతా 2లో

## చర్చకు పిలిచి అరెస్టు చేస్తారా..?

2

**జూపల్లి రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని**

**ఆరోపిస్తూ తెలంగాణ భవన్‌కు వచ్చి సవాల్ విసిరారు**

**కేటీఆర్, నేను తెలంగాణ భవన్‌లో ఉంటే చర్చకు రాలేదు**

**చీమూ నెత్తురు ఉంటే, పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలి, నిన్న రూ.8 లక్షల కోట్ల అప్పు అన్నారు**

**ఈరోజు రూ.7 లక్షల కోట్ల అప్పు అంటున్నారు**

**జూపల్లి మాట తప్పారు.. రాజీనామా చేయాలి : హరీశ్ రావు**



# ప్రేమ పైత్యం

**ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ టవర్ పై ఎక్కి ఎంగేజ్‌మెంట్**

**గుబులు పుట్టిస్తున్న టవర్ ఎక్కిన చిత్రం**

**న్యూయార్క్ లోని ఓ ప్రేమ జంట అతి ఉత్సాహం**

**న్యూయార్క్, జులై 2 :** ఒక జంట తమ ప్రేమకు గుర్తుగా ప్రమాదకర స్టంట్ చేసింది. న్యూయార్క్ నగరంలోని ఎంపైర్ స్టేట్ బిల్డింగ్ టవర్ పై భాగానికి ఎక్కి.. ఎంగేజ్‌మెంట్ చేసుకుందా జంట. ఆ వీడియో నెట్టింట్లో వైరల్ అవడంతో వారిద్దరు కటకటాలపాలయ్యారు. రష్యన్ జంట ఇవాన్, ఏంజెలా నికోలవ్ తమ ప్రేమను మరోమెట్టుకు ఎక్కించేందుకు ఎంపైర్‌స్టేట్ భవనం టవర్ ఎక్కారు. 443 మీటర్ల ఎత్తులో ఏంజెలాకు ఇవాన్ ప్రపోజ్ చేశాడు. 10 నిమిషాల పాటు అక్కడే ఉన్నారు. నల్లని దుస్తులు ధరించిన వారిద్దరూ.. అదే రంగులో ఒక బ్యానర్‌ను ప్రదర్శించారు. 'అధికార దాహాన్ని ప్రేమకున్న శక్తి అధిగమించినప్పుడు ప్రపంచంలో శాంతి విలసిల్లుతుంది' అని దానిపై రాశారు. ఆ ఈ నిర్లక్ష్యానికి వారు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. భవనంపై నుంచి కిందికి రాగానే పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. రష్యాకు చెందిన వీరు న్యూజెర్సీలో నివసిస్తున్నారు. 2024లో వచ్చిన 'స్కైవాకర్స్: ఎ లవ్ స్టోరీ' స్ఫూర్తితో ఈ స్టంట్ చేసినట్లు తెలుస్తోంది.

### న్యాయ వ్యవస్థ సమగ్రతను
# దెబ్బతీయొద్దు



**న్యాయ ప్రక్రియలో ఏఐ వినియోగంపై**

**సుప్రీంకోర్టు సీరియస్**

**కల్పిత సమాచారాన్ని ప్రస్తావించడం**

**న్యాయ ప్రక్రియకు చాలా హానికరం**

**నకిలీ, ఉనికిలో లేని పూర్వ**

**తీర్పులను అందులో ప్రస్తావించారు**

**న్యూఢిల్లీ, జులై 2 (వుదయం బ్యూరో) :** న్యాయ ప్రక్రియలో కృత్రిమ మేధ వినియోగంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ధ్రువీకరించని ఏఐ ఆధారిత సమాచారం న్యాయ వ్యవస్థ సమగ్రతను దెబ్బతీస్తుందని పేర్కొంది.. నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలిపింది. న్యాయ ప్రక్రియలో ఏఐ వినియోగాన్ని పరిశీలించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను సుప్రీం కోర్టు ఆదేశించింది. స్పెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ దివాలా కేసులో నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పుపై జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ ఆలోక్ అరాధేలతో కూడిన సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. నకిలీ, ఉనికిలో లేని పూర్వ తీర్పులను అందులో ప్రస్తావించారని, ఏఐ టూల్స్ సాయంతో దానిని సృష్టించినట్లు ధర్మాసనం గుర్తించింది. కల్పిత సమాచారాన్ని ప్రస్తావించడం న్యాయ ప్రక్రియకు చాలా హానికరమని పేర్కొన్న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. సరైన ధ్రువీకరణ లేకుండా రూపొందించే ఈ ఏఐ తీర్పులపై కఠినంగా వ్యవహరించాలని న్యాయ స్థానాలకు సూచించింది.

### భారతదేశ వృద్ధి ప్రయాణంలో
# జపాన్ పాత్ర కీలకం



**రక్షణ, సాంకేతిక సహా పలు అంశాలపై చర్చ**

**భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె**

**తకాయిచినికి ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం**

**ఆమె అందమైన నా చిట్టి చెల్లి : ప్రధాని**

**రెండు దేశాలు అభివృద్ధి వైపు జరుపుతున్న**

**ప్రయాణంతో తామిద్దరం ఒకే మార్గంలో ఉన్నాం**

**ఈ విషయం తమ సంభాషణల్లో స్పష్టమైంది**

**న్యూఢిల్లీ, జులై 2 (వుదయం బ్యూరో) :** భారత పర్యటనకు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచిని ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానించారు. గురువారం ఇరువురు నేతలూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను తన అందమైన తన చిట్టి చెల్లెలుగా మోదీ అభివర్ణించారు. భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకమని కొనియాడారు. ఆత్మీయంగా మోదీ పిలిచిన పిలుపుపై తకాయిచి సంతోషం వ్యక్తంచేశారు. రెండు దేశాలు అభివృద్ధి వైపు జరుపుతున్న ప్రయాణంతో తామిద్దరం ఒకే మార్గంలో ఉన్నామని పేర్కొన్నారు. ఈ విషయం తమ సంభాషణల్లో స్పష్టమైందన్నారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత్-జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం జరిగింది. రక్షణ, సాంకేతిక సహా పలు అంశాలపై వీరు చర్చలు జరిపారు. అనంతరం ఇద్దరు నేతలు మీడియాతో మాట్లాడారు.

మిగతా 2లో

# ఉగ్రపోరులో రాజీలేదు

**ఉగ్రవాది ఉగ్రవాదే.. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోం**

**హంతక భావజాలాన్ని నిర్మూలించడానికి కలిసికట్టుగా పనిచేయాలి**

**ఒక్కతాటిపైకి రావడానికి రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించాలి**

**ఐరాసలో మనదేశం తరపున గళమెత్తిన భారత్ శాశ్వత ప్రతినిధి**




ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోం. ఉగ్రవాది ఉగ్రవాదే! ఉగ్రవాదాన్ని సమర్థించడానికి ఎలాంటి కారణాలు వెతకకుండా.. ఈ హంతక భావజాలాన్ని సమూలంగా నిర్మూలించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి. సీమాంతర ఉగ్రవాదం వల్ల భారత్ భారీగా నష్టపోతోందని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. – పర్వతనేని హరీశ్

**వుదయం డెస్క్, జులై 2 :** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఎలాంటి రాజీ లేదని ఐరాస వేదికగా భారత్ పునరుద్ఘాటించింది. ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని వెల్లడించింది. ప్రపంచ ఉగ్రవాద నిరోధక వ్యూహంపై ఐక్యరాజ్యసమితి తాజాగా జరిపిన సమీక్షలో భాగంగా భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. "ఉగ్రవాది ఉగ్రవాదే! ఉగ్రవాదాన్ని సమర్థించడానికి ఎలాంటి కారణాలు వెతకకుండా.. ఈ హంతక భావజాలాన్ని సమూలంగా నిర్మూలించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి అని మనదేశం తరపున హరీశ్ పిలుపునిచ్చారు. సీమాంతర ఉగ్రవాదం వల్ల భారత్ భారీగా నష్టపోతోందని, ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని ఆయన పేర్కొన్నారు. త ప్రజలకు కలిగిన ఈ వేదన భారతదేశ వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. రాజకీయ కారణాలు, వ్యూహాత్మక లెక్కలతో సంబంధం లేకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిస్సందేహంగా ఖండించాలి. అంతర్జాతీయ సమాజం అంగీకరించిన ఫ్రేమ్‌వర్క్ లేకపోవడం వల్ల.. టెర్రరిజానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం వీలుకావడం లేదు. నియమనిబంధనల్లో ఈ లోపాలను సరిచేసేలా, ఉగ్రముఠాలకు నిధులు, ఆయుధాలు అందకుండా నిరోధించేలా

మిగతా 2లో

### టెండర్ల విలువకంటే
# మూడింతల అవినీతి

**అవినీతి బురదను మాకు అంటించాలని చూస్తారా?**

**మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు**

**మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో**

**ప్రతిపక్ష హోదా కూడా రాదు**

**అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం**

**దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదు**

**బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫైర్**



**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం)మీడియాతో మాట్లాడుతూ.. టెండర్ల విలువ కంటే మూడు రెట్లు ఎక్కువ అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని.. బీఆర్ఎస్ చేసిన అవినీతి బురదను కాంగ్రెస్ ప్రభుత్వానికి అంటించాలని చూస్తున్నారా అంటూ మండిపడ్డారు. చర్చకు వెనకడుగు వేసే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. 'గన్‌పార్క్ దగ్గర మా మంత్రులు గంట సేపు వేచి చూశారు. మీరు తెలంగాణ భవన్‌లో చిట్‌చాట్ పేర్లతో టైమ్ పాస్ చేశారు.

మిగతా 2లో

### కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల
# నటన అద్భుతం

**మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి**

**తెలంగాణ ప్రజలేమైనా అమాయకులు కాదు**

**మిమ్ముల్ని చూసి నవ్వుకుంటున్నారు**

**కాంగ్రెస్, బీఆర్ఎస్ వైఫల్యాలపై చర్చకు రావాలి**

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై బండి సంజయ్ ధ్వజం**



**హైదరాబాద్, జులై 2 (ఎఎంఎస్) :** కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సెటైర్లు గుప్పించారు. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పులతోపాటు అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం.. మీ డ్రామాలు బిగ్‌బాస్ షోను తలపిస్తున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా.... తెలంగాణ ప్రజలేమైనా అమాయకులు అనుకుంటున్నారా..?. మిమ్ముల్ని చూసి నవ్వుకుంటున్నారు' అని బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును బండి సంజయ్ తూర్పారబట్టారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలోని అవినీతి, అక్రమాలపైనా చర్చిద్దాం రావాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు ఆధ్వర్యంలో డేట్, టైం, వేదిక ఫిక్స్ చేస్తామని అన్నారు. ప్రజల ప్రశ్నలకు జవాబిచ్చేందుకు సిద్ధమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు తాము సిద్ధమని స్పష్టం చేశారు.

# దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా

## అంతరాష్ట్ర ముఠా గుట్టురట్టు

**వైద్య సామగ్రి, మెడిసిన్ పేరుతో రవాణా**

**గుట్టుచప్పుడు కాకుండా పక్కదారి పట్టిస్తున్న**

**పెద్ద ముఠా ఉనికిని గుర్తించిన పోలీసులు**

**హైదరాబాద్, జులై 2 (ఎఎంఎస్) :** దేశవ్యాప్తంగా సాగుతున్న భారీ గంజాయి సరఫరా నెట్‌వర్క్‌ను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు ఛేదించారు. వైద్య సామగ్రి, మెడిసిన్ రవాణా పేరుతో గుట్టుచప్పుడు కాకుండా పక్కదారి పట్టిస్తున్న ఒక పెద్ద ముఠా ఉనికిని పోలీసులు గుర్తించారు. ఈ ముఠా జార్ఖండ్ కేంద్రంగా పనిచేస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలకు గంజాయిని చేరవేస్తున్నట్లు విచారణలో తేలింది. నెట్‌వర్క్‌పై నిఘా పెట్టిన హెచ్-న్యూ పోలీసులు.. జార్ఖండ్‌కు చెందిన ప్రధాన నిందితుడు రాహుల్‌ను అరెస్టు చేశారు. నిందితులు ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు మెడిసిన్ బాక్సుల పేరుతో కొరియర్, ఇతర రవాణా మార్గాల ద్వారా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఈ ముఠా కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశంలోని పలు ఇతర రాష్ట్రాల్లో విస్తృతంగా గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడి అరెస్ట్‌తో ఈ అంతరాష్ట్ర ముఠాకు సంబంధించిన మరికొంత మంది కీలక సభ్యుల వివరాలను రాబట్టేందుకు పోలీసులు విచారణను మరింత వేగవంతం చేశారు.

**స్పీడ్ పోస్ట్‌తో దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా : సీపీ సజ్జనార్** 2





# ఏజెన్సీ ప్రాంతంలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాల్లో అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంత శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరారు. చాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారి నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి గారిని కలిసి ఆ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. దివాసీ ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఐటీడీఏలను మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ఖ్యమంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ (అశ్వారావు పేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు) తెల్లం వెంకట్రావు (భద్రాచలం), వెడ్మ బొజ్జు (ఖానాపూర్) ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్ ఉన్నారు.

## భారతదేశ వృద్ధి ప్రయాణంలో జపాన్ పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి

పరస్పర విశ్వాసం, వ్యూహాత్మక రంగాలలో ద్వైపాక్షిక సహకారంతో రెండు దేశాలు ఒక కొత్త దశలోకి ప్రవేశిస్తున్నాయని మోదీ ఈ సందర్భంగా అన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో నెలకొన్న అస్థిరత పరిస్థితుల్లో దేశాల మధ్య పరస్పర విశ్వాసమే వ్యూహాత్మక ఆస్తి అని ప్రధాని పునరుద్ఘాటించారు. దానికి అనుగుణంగానే భారత్–జపాన్ భాగస్వామ్యం ఉండటం గర్వకారణ మని మోదీ కొనియాడారు.

## ఉగ్రపోరులో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి

చట్టాలు ఆవశ్యకం'' అని పర్వతనేని హరీశ్ పేర్కొన్నారు. గ్రవాదంపై ద్వంద్వ వైఖరిని విడనాడి.. ఒక్కతాటిపైకి రావడానికి అవసరమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించాలని సభ్యదేశాలను కోరారు. డ్రోన్లు, ఏఐ, డీప్‌ఫేక్, వర్చువల్ కరెన్సీలు, డార్క్‌వెబ్ వంటి సాంకేతికతలను ఉగ్రవాద సంస్థలు విస్తృతంగా ఉపయోగించుకుంటున్నాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఉగ్రదాడులతో నేరుగా ప్రభావితమయ్యే బాధితులకు పునరావాసం కల్పించే ప్రయత్నాలపైనా అంతర్జాతీయ సమాజం దృష్టిసారించాలని కోరారు.

## టెండర్ల విలువకంటే మూడింతల అవినీతి

మొదటి పేజీ తరువాయి

మీ గూండాగిరికి భయపడే వాళ్లం కాదు. మీరు ఇలాగే వ్యవహరిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదు' అంటూ వ్యాఖ్యానించారు.అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ అహంకారం, దొరల పోకడతో ప్రజలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. బీఆర్ఎస్ నేతల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. తెలంగాణను ఎలా కొల్లగొట్టారో అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి వివరించారని తెలిపారు. ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికలకు రావాలని మతిభ్రమించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఐదేళ్లకు ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## చర్చకు పిలిచి అరెస్టు చేస్తారా..?

**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** తమను చర్చకు రమ్మంటారని.. వస్తే అరెస్టు చేస్తారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తానని ఎందుకు రాలేదని ప్రశ్నించారు. 'ప్రభుత్వ, గురుకుల పాఠశాల టెండర్లలో అవినీతి జరిగింది. దీనిపై చర్చకు రావాలని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆహ్వానించారు. హరీశ్‌రావుతోనే చర్చిస్తామని అన్నారు.. నా షెడ్యూల్ రద్దు చేసుకుని వచ్చాను. చర్చకు వస్తుంటే పోలీసులతో నన్ను ఎందుకు అడ్డుకున్నారు? మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్‌కు ఫోన్ చేశాను.. ఎవరూ ఫోన్ ఎత్తలేదు. చర్చకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.. తోక ముడిచింది. టెండర్లలో అవినీతి జరిగింది కాబట్టే చర్చకు భయపడుతున్నారు. త్రి జూపల్లి తక్షణమే రాజీనామా చేయాలి. ఆయన నిన్నటి వరకూ రూ.8లక్షల కోట్ల అప్పు అన్నారు. ఇవాళ రూ.7లక్షల కోట్లు అంటున్నారు. జూపల్లి చర్చకు వస్తే రూ.3లక్షల కోట్ల అప్పు అని అంగీకరించేవారు. ఈ అంశంపై ఆయన వద్ద సరైన సమాచారం లేదు. సవాల్‌ను స్వీకరించి జూపల్లి తోకముడి చారు. హామీలు అమలు చేయమంటే మాపై నెపం నెట్టి తప్పించుకున్నారు.

## నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామాకు సిద్ధం

మొదటి పేజీ తరువాయి

పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నాం'' అని జూపల్లి అన్నారు. రోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.

## స్పీడ్ పోస్ట్‌తో దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా ముఠాను అరెస్టు చేశాం : సీపీ సజ్జనార్



**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. H-Fast అధికారులు, గుడిమల్కపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని.. జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని.. ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా.. రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి.. సొంత ఊరిలోనే గంజాయి పంట వేశారని తెలిపారు. ఊరిలో చాలా మందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు.

# మంత్రి జూపల్లి కోసం తెలంగాణ భవన్‌లో కుర్చీ వేసి వేచి చూస్తున్నాం

### ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞానం ముందు రేవంత్ రెడ్డి ఏ మూలకీ సరిపోడు : కేటీఆర్



**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** మంత్రి జూపల్లి కోసం తెలంగాణభవన్‌లో కుర్చీ వేసి వేచి చూస్తున్నానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. శాలువాతో సిద్ధంగా ఉన్నా.. ఆయన రాలేదన్నారు. అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న జూపల్లి ఎటువెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. '' గన్‌పార్క్ వద్దకు చర్చకు రావడానికి నేను కూడా సిద్ధం. మేం అక్కడికి వెళ్తామంటే అరెస్టు చేస్తున్నారు. ఇక్కడ వేచి ఉంటేనే కాంగ్రెస్ నేతలు తోక ముడిచారు. అక్కడ కూర్చొని తొడలు కొడితే ప్రయోజనం ఏంటి?మంత్రి పొంగులేటి మీద జరిగిన ఈడీ విచారణ ఏమైందో బండి సంజయ్ చెప్పాలి. రాష్ట్రంలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ చెప్పారు. మోదీ చెప్పినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. అమృత్ టెండర్లలో అవినీతిపై ఎందుకు విచారణ జరపలేదో సమాధానం చెప్పాలి'' అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞానం ముందు ఆయన కున్న చదువు, పరిజ్ఞానం ముందు రేవంత్ రెడ్డి అనే వ్యక్తి ఏ మూలకీ సరిపోడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారుగుండు కింద మెదడు లేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌నుద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపైకేటీఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. లంగాణ భవన్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. కాకపోతే రేవంత్ రెడ్డి అదృష్టం. ఆయన జాక్‌పాట్ కొట్టిండు.. వేల కోట్ల రూపాయలు న్నయ్. ఢిల్లీ మొఖాన డబ్బులు పేమెంట్ కోటాలో ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్నడు. పీసీసీ పదవి కూడా కొనుక్కున్నడని ఆరోపించారు. ర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక పేద కుటుంబం నుంచి వచ్చి స్వతహాగా కష్టపడి ఒక ఐపీఎస్ ఆఫీసర్‌గా ఎదిగారు. రేవంత్ రెడ్డి చదువు లేదు.. సంధ్యలేదు.. బుద్ధి, జ్ఞానం లేదు.. ఇవాళ జాక్‌పాట్‌లో డబ్బులు పెట్టి డబ్బులు కొనుక్కున్నడు. అయినంత మాత్రాన ఇలాంటి ఉన్నత విద్యావంతుడిని ఏ రకంగా వేధింపులకు గురిచేస్తున్నాడో ప్రజలంతా గమనిస్తున్నరు. వారికి రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజం తప్పకుండా బుద్ధి చెబుతుందన్నారు.

## తాండూరు ప్రజలకు శుభవార్త

### మౌలిక వసతులపై ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి ఆరా

**తాండూర్ వుదయం ప్రతినిధి జులై 02:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించిన తాండూరు శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి గురువారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి సరఫరా (ఆర్డబ్ల్యూఎస్) అధికారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నియోజకవర్గ ప్రజల్లో సరికొత్త ఆశలను నింపింది. నిలిచిపోయిన పనులకు మోక్షం కలిగిస్తూ ఆయన తీసుకున్న నిర్ణయాలు ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న ముఖ్యాంశాలు: యుద్ధప్రాతిపదికన రోడ్ల నిర్మాణం: గ్రామీణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అంతర్గత రహదారులు, లింక్ రోడ్ల నిర్మాణ పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల రవాణా సౌకర్యాలుమెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు





## తాండూరు పట్టణాభివృద్ధికి రూ. 5 కోట్లు

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి

**తాండూర్, జులై 2, (వుదయం ప్రతినిధి) :** తాండూరు పట్టణ సమగ్ర అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 7వ వార్డులో రూపుదిద్దుకోనున్న అవుట్ ఫాల్ డ్రైనేజీ పనులకు ఆమె ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు పరిష్కారంగా అవుట్ ఫాల్ డ్రైనేజీ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. పక్షపాతం లేని అభివృద్ధి: రాజకీయాలకు, ఎలాంటి విభేదాలకు తావులేకుండా పట్టణంలోని అన్ని 36 వార్డులను సమానంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు నీటి పొదుపు పిలుపు: ప్రస్తుత సీజన్ లో ఆశించిన స్థాయిలో వర్షాలు లేవని ఛైర్‌పర్సన్ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ తాగునీటిని ఎంతో బాధ్యతగా, పొదుపుగా వాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.పట్టణ ప్రజల మౌలిక వసతుల కల్పనకు రూ. 5 కోట్ల నిధులతో ప్రణాళికలు సిద్ధం చేశాం. వార్డులన్నింటినీ సమానంగా అభివృద్ధి చేస్తాం. అయితే, ప్రస్తుతం వర్షాలు లేని పరిస్థితుల దృష్ట్యా ప్రజలు నీటి వృధాను అరికట్టాలి ప్రజలకు పిలుపునిచ్చారు కౌన్సిలర్లు మున్సిపాలిటీకి సహకరించాలి. అన్నారు"కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగూర్ డ్యాం రిపేర్ పనులను పరిశీలించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్



**వట్టిపల్లి, జులై 2 (వుదయం ప్రతినిధి) :** ఆందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ డ్యాం రిపేర్ పనులను ఈరోజు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ పరిశీలించారు పనులలో నాణ్యత కూడిన పనులు చేపట్టాల్సిన అధికారులు స్పష్టంగా దీని పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్టు అర్థమవుతుంది డ్యాం రిపేర్లలో జరుగుతున్న తీరును డ్యామ్ రిపేరు ఒకచోట ఉంటే ఇంకొక చోట పనులు జరుగుతున్నాయి. అంటే గాయం ఒక దగ్గర జరుగుతే కట్టు ఇంకో దగ్గర కట్టడం ఎంతవరకు సమంజసం, ఇసుకను కూడా శివంపేట బ్రిడ్జి దగ్గర నుండి తీసుకువస్తున్నారు అది నాణ్యతతో కూడిన ఇసుక లేకపోవడం గమనించి వారు మండిపడ్డారు దాదాపుగా సింగూర్ డ్యాం పనులు గత సంవత్సరం నుంచి మొదలు కావాల్సింది కానీ ఈ మూడు నెలల నుండి డ్యాం పనులు జరుగుతుండడం గమనార్హం ఇరిగేషన్ అధికారులు, ప్రభుత్వం ఏం చేస్తుంది డ్యాం పనుల్లో నాణ్యత కూడిన ఇసుక వేయాలని వారు అన్నారు. ఆయన వెంట పుల్కల్ మండల తాజా మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాచర్ల విజయ కుమార్, కృష్ణారెడ్డి, పుల్కల్ గ్రామం మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్, సింగూర్ గ్రామ మాజీ సర్పంచ్ రాజు గౌడ్, రాయి పహాడ్ గ్రామ సర్పంచ్ రాజు, మాణిక్యం క్రాంతి సేన, ఎర్రోళ్ల పోచయ్య, బస్వాపూర్ మాజీ సర్పంచ్ విష్ణయ్య, యువజన సంఘం అధ్యక్షుడు ఇందూరీ మోహన్, కోడూరు గ్రామ సర్పంచ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కు కౌంట్ డౌన్ మొదలైంది

### మహిళలను ఈడ్చుకెళ్లి అరెస్ట్ చేయాలని ఏ పోలీస్ మ్యానువల్ లో ఉంది?

### ముఖ్యమంత్రి, మహిళ మంత్రులు, మంత్రి వర్గం, డీజీపీ సమాధానం చెప్పాలి

### ఉద్యమకారులపై లాఠీలు ఝుళిపిస్తే ఏ ఒక్క పార్టీ ఎందుకు మాట్లాడటం లేదు?

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** ఉద్యమకారుల నెత్తురు చిందేలా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. ఉద్యమకారులతో పెట్టుకుని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం బాగుపడ లేదు.. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా బాగుపడదని తేల్చిచెప్పారు. బోడుప్పల్ లో భూ పోరాటం చేసి అరెస్ట్ అయిన కవిత గురువారం సాయంత్రం బొల్లారం పోలీస్ స్టేషన్ నుంచి విడుదయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన దాష్టీకానికి ఆ పార్టీ కచ్చితంగా మూల్యం చెల్లించుకుంటుందని చెప్పారు. ఉద్యమకారులకు మద్దతుగా పోరాటం చేసేందుకు వెళ్లిన నన్ను, మా పార్టీ మహిళలను ఈడ్చుకుంటూ అమానుషంగా అరెస్ట్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఈడ్చుకుంటూ వెళ్లాలని ఏ పోలీస్ మ్యానువల్ లో ఉందో సీఎం, మహిళా మంత్రులు, మంత్రివర్గం, డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ సర్కార్ ఎందుకు నెరవేర్చటం లేదని కవిత ప్రశ్నించారు. మీరిచ్చిన హామీలనే అమలు చేయాలని మేము అడుగుతున్నామన్నారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం, పెన్షన్, అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి 30 నెలలు గడిచినప్పటికీ ఇప్పటికీ పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటను అమలు చేసే ధైర్యం లేనప్పుడు ఎందుకు మాటిచ్చారని ప్రశ్నించారు. మీరిచ్చిన హామీలను అడిగితే పోలీసులతో కొట్టిస్తారా అంటూ మండిపడ్డారు. ఉద్యమకారుల నెత్తురు చూసిన ఈ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని కవిత చెప్పారు. గతంలో ఉద్యమకారులతో పెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం బాగుపడలేదని, ఇప్పుడు మీరు బాగుపడరని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న దాష్టీకాలకు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తనను పోలీసులు అరెస్ట్ చేసిన విధానం పై కవిత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను ఈడ్చుకుంటూ వెళ్లాలని ఏ మ్యానువల్ లో ఉందో ముఖ్యమంత్రి, మహిళా మంత్రులు, డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. మమ్మల్ని ఈడ్చుకుంటూ వెళ్తే పోలీసులకు అవార్డులు ఇస్తారా? అని ప్రశ్నించారు. తాము మాట్లాడ తామని చెప్పిన కూడా పోలీసులు వినలేదని కవిత అన్నారు. ప్రజాస్వామ్యంలో మాట, ముచ్చట, మాట్లాడే హక్కు లేదా అని ప్రశ్నించారు. తమను అరెస్ట్ చేసిన విధానానికి సంబంధించి వీడియోలు ప్రభుత్వ పెద్దలు చూడాలన్నారు. ఉద్యమకారుల ను రక్తాలు వచ్చేలా కొడితే బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని కవిత ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులు మద్దతిస్తే వాళ్లంతా ఉద్యమకారులు కాకుండా పోతారా అని అడిగారు. ఉద్యమకారులను అన్ని పార్టీలు మోసం చేశాయని చెప్పారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తామన్న దానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. వారి తరుపున మొదటి పోరాటం మొదలు పెట్టామని...హామీలు అమలు చేసే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్నారు. అంతకు ముందు తెలంగాణ రక్షణ సేన పార్టీ బోడుప్పల్ లో చేపట్టిన భూ పోరాటం తీవ్ర ఉద్రిక్తతతకు దారి తీసింది. టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించారు. ఆమెను అరెస్ట్ చేసే సమయంలో ఓవరాక్షన్ చేశారు. బండ రాళ్లపై పడేసి, కారు డోరుకేసి గుద్దుతూ బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఉద్యమకారులు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, జర్నలిస్ట్ లపై లాఠీ ఛార్జ్ చేసి రక్తాలు వచ్చేలా కొట్టారు. కవిత ను బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించి నిర్భందించారు. దీంతో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్ చేరుకొని కవిత ను వదిలిపెట్టాలంటూ ధర్నాకు దిగారు. పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకు ముందు భూ పోరాటాన్ని అడుగడుగునా అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించినప్పటికీ వేలాది మంది బోడుప్పల్ చేరుకున్నారు. భూ పోరాటం చేసిన ప్రాంతానికి తెలంగాణ ఉద్యమకారుల రక్షణ కాలనీగా కవిత నామకరణం చేశారు. ఆ ప్రాంతంలో బొడ్రాయి ప్రతిష్టించి, బోనం ఎత్తి ప్రత్యేక పూజాలు చేశారు. కవితను అరెస్ట్ చేసి తీసుకెళ్తున్న సమయంలో తీవ్ర తోపులాట జరిగింది. పోలీసులు బలవంతంగా చేతులపై అమాంతం ఎత్తుకెళ్తున్నప్పుడు జరిగిన తోపులాటలో కవితని కింద పడేశారు. అక్కడున్న పెద్ద పెద్ద బండ రాళ్లపై కవితను కుదేసినట్టుగా కింద పడేశారు. తోపులాట తాకిడికి పోలీసులు కూడా ఆమె మీద పడ్డారు. మళ్ళీ అక్కడి నుంచి పోలీసు కారు వరకు చేతులపై ఎత్తుకెళ్లిన పోలీసులు తోపులాటలో ఆమెకు రక్షణగా లేకపోవడంతో కారు డోర్ కు ఢీ కొట్టారు. దీంతో కవిత తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల తీరును నిరసిస్తూ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రతిఘటించారు. వారిపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. బలవంతంగా వారిని తోసేస్తూ కవిత ను కారు ఎక్కించారు. టీఆర్ఎస్ నాయకులపై, ఉద్యమకారులపై లాఠీ ఛార్జ్ చేసి రక్తాలు వచ్చేలా కొట్టారు. జర్నలిస్ట్ లను కూడా వదలకుండా వారిపై చేయి చేసుకున్నారు. వందలాది మంది ఉద్యమకారులను, టీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేశారు.

**పోలీస్ స్టేషన్ ముందు ధర్నా**

కవిత ను అరెస్ట్ చేసి బొల్లారం స్టేషన్ కు తరలించారు. కొన్ని గంటల పాటు ఆమెను స్టేషన్ లో నిర్బంధించారు. కవిత ను విడుదల చేయాలని బొల్లారం పోలీస్ స్టేషన్ ఎదుట తెలంగాణ రక్షణ సేన నాయకులు, కార్యకర్తలు బైఠాయించి ఆందోళన చేశారు. ఉద్యమకారుల కోసం పోరాటం చేస్తే ఇంత దారుణంగా అరెస్ట్ చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేషన్ లో కవితను నిర్బంధించడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితను వెంటనే విడుదల చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బోడుప్పల్ లోని హెచ్ఎండీఏ కు చెందిన భూమికి తెలంగాణ ఉద్యమకారుల రక్షణ కాలనీగా కవిత నామకరణం చేశారు. ఆ ప్రాంతంలో బొడ్రాయి ప్రతిష్టించి పూజాలు నిర్వహించారు. ఇక నుంచి ఈ ప్రాంతంలోని భూములు ఉద్యమకారులవే అని స్పష్టం చేశారు. పోలీసులు అడుగడుగునా అడ్డుకున్న సరే వాళ్ల కళ్లుగప్పి కవిత భూ పోరాటం ప్రాంతానికి చేరుకున్నారు. నిన్న రాత్రి నుంచే ఆమెను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. జంజారాహిల్స్ లో కవిత ఇంటి చుట్టూ పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. అయితే పోలీసులను తప్పించుకొని కవిత భూ పోరాటం ప్రాంతానికి చేరుకున్నారు. వేలాది మంది ఉద్యమకారులు, పార్టీ నాయకులతో కలిసి భూ పోరాటం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్ల కార్డులు ప్రదర్శించారు. ఉద్యమకారులకు వెంటనే 250 గజాల స్థలాన్నిఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రక్షణ సేన తలపెట్టిన భూ పోరాటాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు అడుగడునా ప్రయత్నించారు. నిన్న రాత్రి నుంచే అన్ని జిల్లాల్లో టీఆర్ఎస్ శ్రేణులను, ఉద్యమకారులకు అదుపులోకి తీసుకున్నారు. బోడుప్పల్ కు రాకుండా ఎక్కడికక్కడ నిర్భందించారు. అయినా సరే ఉద్యమకారులు, టీఆర్ఎస్ శ్రేణులు కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు. ఉదయం 9 గంటల వరకే వేలాదిగా ఉద్యమకారులు బోడుప్పల్ కు చేరుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలు అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. అయితే కార్యక్రమాన్ని భగ్నం చేసే ప్రయత్నంలో పోలీసులు ఓవరాక్షన్ చేశారు. భూపోరాటం చేసే స్థలంలో వేసిన టెంట్లను తొలగించారు. ఉద్యమకారుల పట్ల అమానుషంగా వ్యవహరించారు. వారిని దుర్భాషలాడుతూ లాఠీలతో కొట్టారు. వందలాది మందిని బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత, తోపులాట జరిగింది. పోలీసుల తీరుపై ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.. ఎన్ని నిర్బంధాలు పెట్టిన ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఉద్యమిస్తామని కవిత స్పష్టం చేశారు.

# వీఐపీ ఎస్కార్ట్‌ల వాహనాల తొలగింపు!

### భద్రతను భారీగా కుదించిన ప్రభుత్వం




**హైదరాబాద్, జులై 2 (వుదయం ప్రతినిధి) :** మాజీ డీజీపీలు, కీలక అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు, ఎస్కార్ట్‌ల తొలగిస్తున్నట్లు తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్టుల్లో ఉన్న ఉన్నతాధికారులకు కేటాయించిన భద్రతను భారీగా కుదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా సుమారు 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రస్తుతం విధుల్లో ఉన్న కొందరు అధికారుల బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను పోలీస్ శాఖ పూర్తిగా తొలగించింది. భద్రతా సమీక్ష అనంతరం తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు పోలీస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను కోల్పోయిన వారిలో ప్రముఖ మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మలతో పాటు పూర్ణచంద్రరావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటీ నాయక్, ఉమేష్ షరీఫ్, రవి గుప్తా వంటి పలువురు సీనియర్ ఐపీఎస్ అధికారులు ఉన్నారు. వీరితో పాటు ప్రస్తుత ఇంటెలిజెన్స్ చీఫ్ విజయకుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను సైతం పోలీస్ శాఖ ఉపసంహరించుకుంది. కేవలం వాహనాలే కాకుండా మాజీ డీజీపీలకు ఇన్నాళ్లూ కొనసాగిన ఎస్కార్ట్ వాహనాలను కూడా పూర్తిగా తీసివేశారు. ఈ భద్రత కుదింపు కేవలం పోలీస్ అధికారులకే పరిమితం కాలేదు. రాష్ట్రంలోని పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీస్ అధికారులకు కేటాయించిన గన్ మెన్ల సంఖ్యను కూడా పోలీస్ శాఖ భారీగా తగ్గించింది. విరివిగా ఉన్న గన్ మెన్ల భద్రతను చాలా వరకు కేవలం 'వన్ ప్లస్ వన్' కే పరిమితం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. క్షేత్రస్థాయిలో భద్రతా అవసరాలు, ముప్పు తీవ్రతను అంచనా వేసిన తర్వాతే ఈ కీలక మార్పులు చేసినట్లు తెలుస్తోంది.

## యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే చర్యలు

### జిల్లా కలెక్టర్




**సిద్దిపేట, జూలై 2 (వుదయం బ్యూరో) :** గత రబీ సీజన్ నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'యూరియా యాప్' ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు యూరియాను పారదర్శకంగా సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రబీ సీజన్ ముగియడంతో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఈ యాప్‌ను తాత్కాలికంగా క్లోజ్ చేసి, యూరియా విక్రయాలను నిలిపివేసినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ యాప్ క్లోజ్ అయినప్పటికీ, నిరంతరం అందుబాటులో ఉండే కేంద్ర ప్రభుత్వ ఈ-పాస్' (e-PoS) పరికరాన్ని ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు అక్రమాలకు తెరలేపారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చేర్యాల పట్టణానికి చెందిన'శ్రీ సాయి శివ ఫర్టిలైజర్స్' వారు ఈ-పాస్ పరికరాన్ని ఉపయోగించి, ఇష్టారాజ్యంగా రైతుల పేర్లను అక్రమంగా నమోదు చేస్తూ యూరియా దారిమళ్లింపునకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు.యూరియా దుర్వినియోగాన్ని, దారిమళ్లింపును అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ 'యూరియా యాప్' ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. కాబట్టి జిల్లాలోని ఫర్టిలైజర్ డీలర్లు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా యూరియా యాప్ ద్వారానే విక్రయాలు జరపాలని, వేరే ఏ ఇతర విధానాలను ఉపయోగించినా చట్టపరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలు జరిగినా ఉపేక్షించేది లేదు. ప్రతి డీలర్ తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వ యూరియా యాప్‌ను మాత్రమే ఉపయోగించి విక్రయాలు జరపాలి. నిబంధనలు ఉల్లంఘించి, కేంద్ర ప్రభుత్వ ఈ-పాస్ పరికరాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడితే సదరు దుకాణాల లైసెన్సులు రద్దు చేయడమే కాకుం డా, బాధ్యులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అన్నారు.

# సర్ ను విజయ వంతం చేయండి



## - బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్

బీరంగూడ (వుదయం)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సర్ ఓటరు నమోదు కార్యక్రమం అధికారులు బీజేపీ నాయకులు పాల్గొని బోగస్ ఓట్లను తొలగించి విజయవంతం చేయాలనీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. నిజమైన ఓట్లను చేర్పించడం బోగస్ ఓట్లను రద్దు చేయడం సర్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని బీజేపీ కార్యకర్తలు చాలా ఉత్సహంగా అధికారులకు సహకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నా కార్యక్రమానికి ప్రతి బీజేపీ bla2 లు పోలింగ్ బూత్ వారీగా అధికారులకు సహకరిస్తు విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. సర్ ఓటరు నమోదు లో భాగంగా బీరంగూడ పోలింగ్ బూతులో blo ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా ఓటరు ఫారం తీసుకున్నరు.

# కవిత అరెస్ట్‌పై సర్వేష్ ఆగ్రహం

శంకర్‌పల్లి, జులై 02 (వుదయం ):

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, ప్రతి అర్హ ఉద్యమకారునికి 250 గజాల ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని తెలంగాణ రక్షణ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేశారు.ఉప్పల్ బాగాయత్ భూ పోరాటంలో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కవిత అక్కను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు గురువారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఉద్యమకారులకు పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా నీరుడు సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ఉద్యమకారులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.అధికారంలోకి రాకముందు





ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు ఇస్తామని ఇచ్చిన హామీని ఇప్పటివరకు అమలు చేయకపోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రజలకు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరచిపోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.ఉద్యమకారులు ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ శాంతియుతంగా నిరసన తెలుపుతుంటే, వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి అక్రమ అరెస్టులకు పాల్పడడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ తమ హక్కులను ప్రశ్నించే హక్కు ఉందని, ఆ హక్కును కాలరాసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. "ఆ రోజు ఉద్యమకారులు రోడ్లపైకి రాకపోతే, లాఠీ దెబ్బలు తినకపోతే, జైలు శిక్షలు అనుభవించకపోతే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వచ్చేదా?" అని ప్రశ్నించారు.అలాంటి ఉద్యమకారులే నేడు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగితే వారిని అరెస్ట్ చేయడం ఎంత వరకు న్యాయమని నిలదీశారు.కవిత అక్కను కేవలం ఉద్యమకారుల హక్కుల కోసం ప్రశ్నించినందుకే అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని పేర్కొంటూ, వెంటనే ఆమెను బేషరతుగా విడుదల చేయాలని, ఉద్యమకారులపై నమోదు చేసిన అన్ని కేసులను ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యమకారులను భయపెట్టేందుకు ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా తెలంగాణ రక్షణ సేన వెనక్కి తగ్గదని, హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు.ప్రభుత్వం ఇప్పటికైనా దిగివచ్చి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని, ముఖ్యంగా 250 గజాల ఇళ్ల స్థలాల కేటాయింపుపై వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.తెలంగాణ కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలే వారికి నిజమైన నివాళి అవుతుందని అన్నారు.ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రగతినగర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వెంకటేశ్వరరెడ్డి

కుత్బుల్లాపూర్, జులై 2,(వుదయం ప్రతినిధి ),



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు. సిఎంసి లోని 276 డివిజన్ ప్రగతి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా పునర్జన్ ఫౌండేషన్ అధ్యక్షులు, పునర్జన్ ఫార్మ ఎండీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి) నియమితులైనారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ బాధ్యత ఒక పదవి మాత్రమే కాదు, పార్టీ మీపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని పేర్కొంటూ ప్రతి అధ్యక్షుడు ప్రజలకు మరింత చేరువై కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. మీ నాయకత్వంలో ప్రతి డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతమై, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్ధాపూర్‌లో ఎకో టౌన్ ఏర్పాటు

రంగారెడ్డి జిల్లా

షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ మండలంలోని సిద్ధాపూర్ గ్రామంలో ఎకో టౌన్ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) సదుపాయాల ఏర్పాటుకు సిద్ధాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 252, 278, 361లోని మొత్తం 86 ఎకరాల భూమిని వినియోగించేందుకు ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది.ఈ మేరకు మెట్రోపాలిటన్ ఏరియా అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (జీహెచ్ఎంసీ2) శాఖ గురువారం జీవో ఆర్‌టీ నెం. 641ను జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం మరియు జపాన్‌లోని ఫుకూకా ప్రిఫెక్చర్‌లోని కిటాక్యూషు నగరాల మధ్య కుదిరిన స్నేహ, సహకార ఒప్పందంలో భాగంగా సర్క్యులర్ ఎకానమీ అభివృద్ధి, నెట్ జీరో లక్ష్యాల సాధన కోసం సిద్ధాపూర్‌లో ఎకో టౌన్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఆధీనంలోని 86 ఎకరాల భూమిని జీహెచ్ఎంసీకి ఉచితంగా బదిలీ చేశారు. అనంతరం హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (హైఎంఎస్‌డబ్ల్యూ)కు ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక అధికారి (క్యూర్) అనుమతులు మంజూరు చేశారు. ఈ చర్యలను ప్రభుత్వం పరిశీలించి అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాజెక్టు అమలుకు అవసరమైన తదుపరి చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.ఈ ఉత్తర్వులతో సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత ఎకో టౌన్, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటుకు పరిపాలనా పరంగా మార్గం సుగమమైంది. అదే విధంగా ఇక్కడ ఏ కోట వద్దు అంటూ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక ప్రజలు ఆయా గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు ఇటీవల అయితే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో దీనిపై ముందడుగు వేయదని ఎమ్మెల్యే భరోసాతో ఆందోళన విరమించారు ఇప్పుడు కథ మొదటికి రావడంతో ఏం జరుగుతుందో వేచి చూడాలి..

# పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు

జిన్నారం
జులై 2(వుదయం ప్రతినిధి)

పైప్ లైన్ లీకేజీని మరమ్మత్తులు చేపట్టారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట బురుజు సమీపంలో గత ఐదు రోజులుగా రోడ్డుపై పైప్ లైన్ లీకేజీ తో నీరు వృధాగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేయగా మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు... వాటర్ సప్లై సిబ్బంది పైప్ లైన్ లీకేజీకి మరమ్మత్తులు చేపట్టారు. గత ఐదు రోజులుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగిపోయాయి. నీటి వృధాతో రోడ్డుపై నిలిచిన నీటితో వాహనదారులు స్థానికులు ఇబ్బందుల పాలయ్యారు. సమస్య పరిష్కారానికి సకాలంలో స్పందించిన మున్సిపల్ అధికారులకు జంగంపేట గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బొల్లారంలో 24 గంటల హాస్పిటల్ ను ప్రారంభించాలి

- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ





బొల్లారంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్, బస్తి దావకాలను సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ అర్బన్ హెల్త్ సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్ సమస్యలకు నిలయంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు, ప్రజలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం వైద్యం పట్ల పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, నిధులు కేటాయించడం లేదని, పోస్టులు భర్తీ చేయడం లేదని, పేదల ప్రాణాలను గాలికి వదిలేసారని ఆయన ఘాటుగా విమర్శించారు. 110 రకాల మందులు అందుబాటులో ఉండాల్సి ఉండగా కేవలం 40 రకాల మందులు మాత్రమే హాస్పిటల్ లో ఉన్నాయని ఆయన అన్నారు. మిగతా మందులను ప్రభుత్వం ఎందుకు సరఫరా చేయడం లేదని ఆయన అన్నారు, ప్రజల ప్రాణాల లెక్క లేదా అని ఆయన ప్రశ్నించారు. బొల్లారంలో 24 గంటల ప్రైమరీ హెల్త్ సెంటర్ లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. 24 గంటల ప్రైమరీ హెల్త్ సెంటర్ వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు, పీహెచ్సీలో కనీసం కట్టు కట్టే వాళ్ళు లేరని, ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పిహెచ్సిసి ని ఇచ్చారు కానీ పోస్టులు మాత్రం ఇవ్వలేదని ఆయన అన్నారు, ఇదేమి ప్రభుత్వమని ఆయన ప్రశ్నించారు, అలాగే కనీసం phc లో తాగడానికి మంచినీళ్లు , వాష్‌రూమ్ లు లేవని ఆయన అన్నారు, మంచినీరు కరెక్షన్ కూడా ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీళ్లు బయట నుంచి తెచ్చుకుంటారని ఆయన అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర కూర్చోవడానికి ఏమాత్రం సౌకర్యం లేవని, వాష్ రూమ్ కూడా లేదని ఆయన అన్నారు, అర్బన్ హెల్త్ సెంటర్ దగ్గర రేకుల షెడ్డు తక్షణమే నిర్మించాలని ఆయన అన్నారు. బొల్లారం లో జనాభాకు తగ్గట్టుగా మరో నాలుగు బస్తి దావకానలు ప్రభుత్వ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బొల్లారంలో తక్షణమే 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు, వైద్య సమస్యల పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు సి ఈ బాబు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 275 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వి. వాసు నియామకం

కుత్బుల్లాపూర్, జులై 2,(వుదయం ప్రతినిధి ),



టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సహకారంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్లకు నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించారు. సిఎంసి లోని 275 డివిజన్ బండారి లేఔట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వరగాని వాసు నియమితులైనారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి వారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ బాధ్యత ఒక పదవి మాత్రమే కాదు పార్టీ మీపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని పేర్కొంటూ ప్రతి అధ్యక్షుడు ప్రజలకు మరింత చేరువై కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. మీ నాయకత్వంలో ప్రతి డివిజన్‌లో పార్టీ మరింత బలోపేతమై, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# సాన్స్ స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి జడ్ పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

శంకర్‌పల్లి: జులై 02: (వుదయం):



సాన్స్ స్కిన్ అండ్ హెయిర్ ట్రాన్స్ ప్లేటేషన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి జడ్ పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో గురువారం నాల్గవ ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని డాక్టర్ సాయి సింధు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు డాక్టర్ ఉచిత ఓపి సేవలు ఉచిత మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య సూచనలు అవసరమైన వారికి వైద్య సలహాలు అందించనున్నట్లు వివరించారు. విద్యార్థులకు ప్రొజెక్టర్ పై చర్మ ఎలర్జీ, వెంట్రుకలు రాలుట, గజ్జి, తామర, దురద, దద్దుర్లు, పులిపిరులు, కురుపులు, పుండ్లు, మొటిమలు, నల్లని, తెల్లని, బొల్లి మచ్చలు, తెల్లని పూత, వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన చర్మ వైద్య సేవలు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. సామాజిక సేవలో భాగంగా భవిష్యత్తు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ అపాయింట్మెంట్ కొరకు మున్సిపల్ పరిధిలోని రామంతాపురం గేటు వద్ద గల సాన్స్ హాస్పిటల్ నెంబర్ (8337000777)ను సంప్రదించాలని పేర్కొన్నారు. డాక్టర్ సాయి సింధు సాన్స్ హాస్పిటల్ తరపున పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వేదశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు సర్ కార్యక్రమంలో బాగా స్వాములు కావాలి



శంకర్‌పల్లి: జులై 02:(వుదయం ):

ప్రభుత్వం చేపట్టిన ఓటర్ల సవరణ, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లన్ని ఒకే పోలింగ్ బూత్ లో ఉండే విధంగా చేపట్టే కార్యక్రమంలో భాగంగా గురువారం చైతన్యపురి డివిజన్ లో సర్ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివ ప్రకాష్, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ తో కలిసి ప్రారంభించారు. దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రతి పౌరుడు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు సూచించారు. ఫణిగిరి కాలనీ బూత్ నంబర్ 41, 42, 43 బూత్ లెవెల్ ఏజెంట్, బూత్ లెవెల్ ఆఫీసర్ కృష్ణవేణి, వల్లీ, ఆసిఫ్, టోనీ పాల్గొన్నారు.

# మినీ స్టేడియం అధ్వాన్నంగా గ్రౌండ్

జిన్నారం
జులై 2(వుదయం ప్రతినిధి)



జిన్నారం మున్సిపల్ కేంద్ర సమీపంలోని శివాజీ మినీ స్టేడియంలో రాళ్లు రప్పలు దర్శనమిస్తున్నాయి. క్రీడాకారుల కోసం ఏర్పాటుచేసిన గ్రౌండ్ పరిసరాల్లో ఇలాంటి దృశ్యాలు కనిపించడంతో స్థానికులు క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గ్రౌండ్ వద్దే లారీలలో వడ్ల సంచులు తరలించడం, కేంద్రం ఏర్పాటుకు షెడ్డు ఏర్పాటు చేయడం ఆపై తొలగించడం తో గ్రౌండ్ పరిసరాలు అస్తవ్యస్తంగా మారాయి. ఐకెపి సిబ్బంది నిర్వాకంతో గ్రౌండ్లో సరైన విధంగా రాళ్లు రప్పలు, తాళ్లు తొలగించకపోవడంతో చిందరవందరగా కనిపిస్తున్నాయి. దీంతో క్రీడాకారులు ఆడుకునేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి గ్రౌండ్ను సంపూర్ణంగా బాగు చేయాలని ఆయా గ్రామాల క్రీడాకారులు కోరుతున్నారు.




**IN THE COURT OF THE HON'BLE III ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD.**
**MVOP. NO. 2703 OF 2025**

*Between:*
K. Megha Mala ...**Plaintiffs**
**AND**
Irfan Alam and others. ... **Respondents**

To
Irfan Alam, S/o. Noor Alam, Aged major, Occ: Owner of Car, R/o. Flat No.501, Mannat Residency, H.No. 71 & 72, Street No.3, Fort View Colony, Rajendranagar, Upperpally, Attapur, Hyderabad-500 030.

Please take notice that MVOP. No. 2703 of 2025 on the file of the Hon'ble III Addl. Chief Judge, City Civil Court, Hyderabad is filed by the petitioner against you for claiming compensation in a motor accident. The said matter is posted on 30-07-2026 at 10-30 A.M. for your appearance. You are hereby summoned to appear before the Hon'ble III Addl. Chief Judge. City Civil Court at Hyderabad in person or through pleader on the above date. On your absence you will be set exparte and the matter will be decided against you.

*(BY ORDER OF THE COURT)*

Sd/-
**MOHAMMED ISMAIL**
**ADVOCATE**
**NO. 13 II FLOOR, TWIN CITY COMPLEX, M. J. MARKET, HYDERABAD.**
**Mobile 9246157595**

**IN THE COURT OF V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS: AT HYDERABAD**
**O S No. 1399 OF 2026**

*Between:*
Samudrala Nanda Gopal & others ...**Plaintiffs**
**AND**
The Tahasildar, Mandal Revenue Office, Khairatabad Mandal and All Concerned ...**Defendants.**

The attention of the General Public is hereby invited that, our Client Samudrala Nanda Gopal and his son and daughter of late Samudrala Mamatha, have filed O.S.No. 1399 of 2026 pending before the Hon'rable V Junior Civil Judge, City Civil Courts, Hyderabad, praying to declare them i.e. Samudrala Nanda Gopal (husband), son Samudrala Ramana Gokul Rao and daughter Samudrala Diya Nanda, as legal heirs to deceased Samudrala Mamatha and if any third party has an objection to the said plea of declaration, they can bring to the notice of the Court as mentioned below on 16-07-2026, as the case is posted to 16-07-2026 for receiving objections, if any from third parties, who have an interest to refute the said plea, if no objections received, the Court will adjudicate the case on the material available.

*(BY ORDER OF THE COURT)*

Sd/-
**MADHUSUDHAN REDDY KASI**
**ADVOCATE**
**H NO 6-3-596/74, Naveen Nagar, Khairatabad-West, Road No.1, Banjara Hills, Hyderabad – 500 004**
**Cell: 984992744**

**IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS COMPLEX:: AT SECUNDERABAD**
**O.S. No. 369 OF 2026**

*Between:*
Majji Chamundeswari Kanaka Srilatha and another ...**Plaintiffs**
**AND**
1. The Tahasildar/Mandal Revenue Officer, Balanagar Mandal, Medchal-Malkajgiri District-500037,
2. All Concerned ... **Defendants**

**NOTICE**

To
All concerned
Sir,
Please take notice that the above Plaintiffs have filed the above Suit for Declaration, declaring the Plaintiffs as legal heirs and successors of Late Majji Venkataramanayya Patrudu, in O.S. No. 369 of 2026 against the Defendants and this Hon'ble Court pass Orders dated 12-06-2026 to issue publication notice to the Defendants through Voodayam Telugu Daily Newspaper for your appearance on 20-07-2026 at 10.30 AM. If you failed to appear on the above date and time before the above Hon'ble Court, the matter will be decided as per law.

*(BY ORDER OF THE COURT)*

Sd/-
**V. Jaya Pradha**
**Mohd. Jahangeer,**
**Advocates.**
**Off. at 22-2-376/1, Hussaini Moholla, Noor Khan Bazar, Hyderabad -500024.**
**Cell: 6304740373**

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE,CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S.No. 649 OF 2026**

*Between:*
Vuyyuri Rajeshwari and Another ...**Plaintiffs**
**AND**
1) The Tahasildhar, Khairtabad Mandal, Revenue Office at Khairtabad, Hyderabad, Telanagana state
2) All concern ....**Defendants**

To,
All Concern
The above Plaintiffs had filed the above suit for declaration of legal heir of Late Panda Lalithamba, W/o. Late Panda Punnaiah and Late Panda Punnaiah, S/o. Panda Venkata Ramaiah. The Plaintiffs are the only legal heir of Late Panda Lalithamba, W/o. Late Panda Punnaiah and Late Panda Punnaiah, S/o. Panda Venkata Ramaiah. Any one is having grievance in the above subject matter directed to appear on 22-07-2026 at 10.30 AM before above mentioned court in person or through your advocate and file their objection, failing which matter will be decided in your absence.

*(BY ORDER OF THE COURT)*

Sd/-
**I.V.RADHAKRISHNA MURTHY**
**Advocate**
**Flat No. 1005, Mount Nasir Apartment, Saifabad, Hyderabad – 500 004.**



"ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో ఎలాంటి రాజీ లేదు. . ఉగ్రవాదాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోం. ఉగ్రవాది ఉగ్రవాదే! ఉగ్రవాదాన్ని సమర్థించడానికి ఎలాంటి కారణాలు వెతకకుండా.. ఈ హంతక భావజాలాన్ని సమూలంగా నిర్మూలించడానికి మనమంతా కలిసికట్టుగా పనిచేయాలి. సీమాంతర ఉగ్రవాదం వల్ల భారత్ భారీగా నష్టపోతోంది. ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయి. ప్రజలకు కలిగిన ఈ వేదన భారతదేశ వైఖరిలో మార్పు తీసుకువచ్చింది. రాజకీయ కారణాలు, వ్యూహాత్మక లెక్కలతో సంబంధం లేకుండా ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో నిస్సందేహంగా ఖండించాలి. అంతర్జాతీయ సమాజం అంగీకరించిన ఫ్రేమ్‌వర్క్ లేకపోవడం వల్ల.. టెర్రరిజానికి వ్యతిరేకంగా కలిసికట్టుగా చర్యలు తీసుకోవడం వీలుకావడం లేదు."

భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్

## వే'మన'పద్యం

గంగ పారునెపుడు గదలని గతితోడ
ముఱికివాగు పారు మ్రోతతోడ
పెద్దపిన్నతనము పేర్మి యీలాగురా,
విశ్వదాభిరామ! వినురవేమ



# యాభై ఏళ్ల 'ఇండియా టుడే'

పత్రికలు చదివే వారికి ఇండియా టుడే పేరు తెలియకుండా ఉండదు. డిసెంబర్ 1975 లో ఆరంభమైన టుడే యాభై ఏళ్ల మైలురాయిని దాటేసింది. కలకలం గుర్తుండేలా ఈ ఘన విజయ సంబరాలకు ఆ పత్రిక చక్కని ప్రణాళిక రచించింది. ఈ జనవరి నుండే స్వర్ణోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టింది. ఈ సుదీర్ఘ ప్రయాణ విశేషాలతో ఓ ప్రత్యేక సంచికను విడుదల చేసింది. పదేళ్లకొక పార్ట్ గా 5 భాగాలుగా డాక్యు ఫిలిం నిర్మించింది. 1975 నుండి 2025 దాకా తమ పత్రికలో ప్రతిఫలించిన ప్రధాన ఘట్టాలు.. రాజకీయ ప్రస్థానాలు, ప్రభుత్వ మార్పులు, యుద్ధాలు, క్రీడలు, కళలు.. ఇలా సకల అంశాల ప్రస్తావన వీటిని ఉంది. పత్రికలో పని చేసిన ఉద్దండ పాత్రికేయుల అనుభవాలతో కూడిన ఇంటర్వ్యూలతో యాభై ఏళ్ల కాలగతి రికార్డు చేసింది.

పత్రిక నడపడమంటే నిత్యాన్న సత్రం నిర్వహణ లాంటిదే. పాఠకులకు రోజూ పొద్దున్నే రుచి, ఆరోగ్యాన్నిచ్చే వార్తలు కడుపారా వడ్డించాలి. పది పేజీల దినపత్రికైనా, నలభై పేజీల వారపత్రికైనా నిరంతరం శ్రమ, ఏకాగ్రతలు తప్పని సరి. ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితంగా వార్త కాగితంపై కథనంగా మారుతుంది. ఇన్ని ఉన్నా కాలానికి తట్టుకొని నిలబడేవి అతి తక్కువ. పాఠకుణ్ణి అంచనా వేయడం, మెప్పించడం బ్రహ్మ విద్య. సంపాదకులు మారినా, యాజమాన్యం వదులుకున్నా పత్రిక భవిత తలక్రిందులైన సందర్భాలు అనేకం. సుదీర్ఘ కాలం నడిచిన ఘనత గల పత్రికలు కూడా కాలగర్భంలో కలిసిపోయాయి. అలాంటిది ఒక పత్రిక యాభై ఏళ్లుగా కొనసాగడం సాధారణ విషయం కాదు. పైగా అశేష ప్రజాదరణతో పాటు వ్యాపార పరంగా విజయం సాధిస్తూ ముందుకు సాగడం అసలైన గొప్పతనం. నేడు ఇండియా టుడే ఆ అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుంది.

పత్రికలు చదివే వారికి ఇండియా టుడే పేరు తెలియకుండా ఉండదు. డిసెంబర్ 1975 లో ఆరంభమైన టుడే యాభై ఏళ్ల మైలురాయిని దాటేసింది. కలకలం గుర్తుండేలా ఈ ఘన విజయ సంబరాలకు ఆ పత్రిక చక్కని ప్రణాళిక రచించింది. ఈ జనవరి నుండే స్వర్ణోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టింది. ఈ సుదీర్ఘ ప్రయాణ విశేషాలతో ఓ ప్రత్యేక సంచికను విడుదల చేసింది. పదేళ్లకొక పార్ట్ గా 5 భాగాలుగా డాక్యు ఫిలిం నిర్మించింది. 1975 నుండి 2025 దాకా తమ పత్రికలో ప్రతిఫలించిన ప్రధాన ఘట్టాలు.. రాజకీయ ప్రస్థానాలు, ప్రభుత్వ మార్పులు, యుద్ధాలు, క్రీడలు, కళలు.. ఇలా సకల అంశాల ప్రస్తావన వీటిని ఉంది. పత్రికలో పని చేసిన ఉద్దండ పాత్రికేయుల అనుభవాలతో కూడిన ఇంటర్వ్యూలతో యాభై ఏళ్ల కాలగతి రికార్డు చేసింది.

ఇండియా టుడే అంటే అరుణ్ పురి అని చెప్పాలి. యాభై ఏళ్లుగా ఆ పత్రికకు ఆయనే ఎడిటర్ ఇన్ చీఫ్. నిజానికి అది ఆయన కోరుకోని వృత్తి. అనుకోకుండా ఆ పత్రిక భారం మీద పడినా.. చేపట్టిన కార్యాన్ని విజయ బాటలో నడిపించి తీరాలనే ఆయన దీక్షా, దక్షతలు ఇండియా టుడేను ఈ స్థాయికి తెచ్చాయి. ఆ పత్రిక ఆరంభించిన నాటికి ఆయన వయసు 31 ఏళ్లు. పత్రికా సారథ్యంలోనే ఆయన వయసు పండిపోయింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో డిగ్రీ చదివిన తర్వాత అరుణ్ పురి చార్టర్డ్ అకౌంటెంట్ కావాలని అనుకున్నాడు. అప్పటికే వారి సొంత వ్యాపారమైన థామస్ ప్రింటింగ్ ప్రెస్ బాధ్యతను తండ్రి మోస్తున్నారు. అరుణ్ ప్రెస్ ను చూసుకోవాలని ఆయన ఆశించాడు. తండ్రి కోరిక మేరకు తన సి ఏ ఆలోచనను పక్కన బెట్టి అరుణ్ పురి ప్రెస్ బాధ్యతలు తీసుకున్నాడు. అప్పుడే ఆయన సోదరి పక్ష




పత్రికగా ఇండియా టుడే ఆరంభించారు. అయితే ఆ బాధ్యతలను ఆమె మధ్యలోనే వదిలేసి విదేశాలకు వెళ్ళిపోయింది. అలా అనుకోకుండా ఇండియా టుడే నిర్వహణ భారం అరుణ్ పురిపై పడింది. ఆ విధంగా ప్రెస్ వ్యాపారం నుండి జర్నలిజం వైపు వచ్చిన ఆయనకు పత్రికే సర్వస్వం అయింది. తనతో పాటు కుటుంబం మొత్తాన్ని మీడియా సామ్రాజ్యం లోకి తెచ్చాడు.

లివింగ్ మీడియా పబ్లికేషన్ ఆరంభించి అప్పటి వరకు పక్షపత్రికగా ఉన్న ఇండియా టుడేను వారపత్రికగా మార్చాడు. పాత్రికేయ మేధావులను సంస్థల్లోకి తీసుకొని ప్రముఖ రాజకీయ, సామాజిక ప్రాతినిధ్య పత్రికగా టుడే ను తీర్చిదిద్దాడు. ఫోటో జర్నలిజానికి ప్రాధాన్యతను పెంచాడు. ప్రసిద్ధ ఫోటోగ్రాఫర్ రఘురాయ్ పదేళ్ల పాటు తన కెమెరా పనితనంతో పత్రిక స్థాయిని పెంచాడు. వేలల్లో ఉన్న సర్క్యులేషన్ లక్షల్లోకి చేరింది. హిందీ ఎడిషన్ మొదలైంది. కొంతకాలం దక్షిణాది భాషల్లోనూ ఎడిషన్స్ వచ్చాయి. పత్రికా రంగం కూడా వ్యాపారమే అని, నాణ్యతను బట్టి సరుకు అమ్ముడవుతుందని నిరూపించాడు. ఇండియా టుడే కు అనుబంధంగా మరిన్ని పత్రికలను, టీవీ చానళ్లు కూడా వచ్చాయి. ఆయన సేవలకు మెచ్చి ప్రభుత్వం 2001 లో పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. దేశంలో ఒక పత్రిక అర్ధ శతాబ్ది పూర్తి సమస్త పాత్రికేయ కుటుంబాలకే గర్వకారణం.



బద్రి నర్సన్
9440128169

# తెలంగాణ సాంస్కృతిక పునరుజ్జీవం రావిచెట్టు రంగారావు

*1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్రయులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచుకొని ఉన్నత చదువులు చెప్పించారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్పై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.*

నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పారావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. మరునాటి నుంచే రంగారావు తెలుగు గ్రంథాలయ ఆవశ్యకతను తెలుగు ప్రజానీకానికి వివరించి చెబుతూ, మంచి గ్రంథాల సేకరణకు ఉపక్రమించారు. 1897 సంవత్సరంలో రంగారావు కొందరు మరాఠీ మిత్రుల సహకారంతో చతుర్వేదములు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణములు, కావ్యాలు, నాటకాలు, ఇతర సంస్కృత గ్రంథాలతో కూడిన 'శ్రీ శంకర భగవద్ పూజ్య పాద గీర్వాణ మంజూష' అనే గ్రంథాలయాన్ని తమ ఇంటిలోనే నిర్వహించేవాడు. తొలుత కొంతకాలం తమ బంగళాలోనే నిర్వహించబడ్డ భాషానిలయానికి రావిచెట్టు సహధర్మచారిణి లక్ష్మీనరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్రభాషా నిలయముకి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. రావిచెట్టు రంగారావు (డిసెంబర్ 10, 1877 – జూలై 3, 1910) తెలంగాణలో విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహారావు, వెంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది.

తల్లిదండ్రుల ఆస్తిపాస్తులు మొత్తం రంగారావుకు సంక్రమించగా, తండ్రినుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబుదారు' అయ్యారు. తెలుగుతోపాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం. మత, సాంఘిక, రాజకీయాల్లోనూ వారికి సరైన అవగాహన ఉండేది. రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, పిమ్మట విజ్ఞాన చంద్రికా గ్రంథమండలిని స్థాపించారు. సంస్కృత భాషపై ఆయనకు ఎనలేని గౌరవం. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి "శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష" అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఆ గ్రంథాలయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. దాదాపు



భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాలకోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూతపడి పోయింది. లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటుపడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీనరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు.

ఐదేండ్లపాటు కార్యదర్శిగా ఉన్నారు. ఎందరో దాతలవద్దకు వెళ్ళి చందాలు వసూలు చేసి, ఆరు వందల రూపాయలు నిలువ చేశారు.

. హైదరాబాద్ లో శ్రీకృష్ణదేవరాయల పేరిట గ్రంథాలయం స్థాపించినట్టే, 1904 జనవరి 26న రాజా నాయిని వెంకటరంగారావు బహద్దూర్ సహకారంతో హనుమకొండ లో 'రాజరాజ నరేంద్ర' గ్రంథాలయాన్ని 1904 లో స్థాపించారు. ఆ గ్రంథాలయం కోసం అనేక ముద్రణాలయాలకు, గ్రంథ విక్రయ శాలలకు లేఖలు వ్రాసి అనేక గ్రంథాలు ఉచితంగా, కొన్ని సగం ధరకు, మరికొన్ని పాతికశాతం ధరకు తెప్పించి ఇచ్చారు. హనుమకొండలో బ్రిటిష్ పోస్టాఫీసు లేనందున గ్రంథాలను, పత్రికలను తమ పేరున హైదరాబాద్‌కు తెప్పించి హనుమకొండకు పంపేవారు. అంతే కాకుండా భాషా నిలయానికి స్వంత గృహవసతి కల్పించడానికి కూడా రంగారావు చాలా కృషి చేశారు.

మునగాల రాజు, కొమర్రాజు లక్ష్మణరావుల సహచర్యంతో రంగారావు మద్రాసుకు తరచూ వెళ్ళేవారు. అక్కడ 1905 లో విజ్ఞానచంద్రికా గ్రంథ మండలి స్థాపించి పుస్తక ప్రచురణలు ప్రారంభించాలని నిర్ణయించారు. ముద్రణ మద్రాసులో లక్ష్మణరావు పర్యవేక్షణలో ఉండగా పుస్తకాలను చందాదారులకు చేర్చడం, వ్యాపార, రవాణా కార్యక్రమాలను రంగారావు హైదరాబాద్ నుండి స్వయంగా చేపట్టారు. కుటుంబ మంతా మద్రాసుకు తరలి వెళ్లి ఆర్నెల్లపాటు అక్కడే నివసిస్తూ గ్రంథ మండలిని అభివృద్ధికి కృషి చేశారు. రావిచెట్టు స్వదేశీ ఉద్యమాన్ని బలపరిచి, స్వదేశంలో తయారైన వస్తువుల ప్రచారానికి దృఢ సంకల్పంతో పనిచేశారు. భాషా నిలయానికి పత్రికలు, కొత్త గ్రంథాలు తెప్పించినంత మాత్రాన మాతృభాషాభివృద్ధి జరుగదని భావించి, భాషా నిలయానికి అనుబంధంగా ఒక పాఠశాలను నెలకొల్పి కొత్త పద్ధతిలో చరిత్ర, భూగోళం, గణితం మొదలైనవి తెలుగులోనే బోధించాలని ఆలోచన చేశారు. దానితో పది, పన్నెండు వేలమంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించారు. కానీ సభ్యులు చేసిన వాగ్దానాలు ఆచరణకు నోచుకోలేదు. రంగారావు చొరవ తీసుకుని, చందాలకోసం తిరుగలవలసి వచ్చింది. విద్యార్థులకు పలకలు, బలపాలు, పుస్తకాలు కొనిచ్చారు. ఫలితం లేక ఆ పాఠశాల మూతపడి పోయింది.

లక్ష్మీ నరసమ్మ కూడా విద్యా వికాసానికి, సాంఘిక కార్యక్రమాలతో భర్తతో పాటు పాల్గొనేవారు. స్త్రీ విద్యకై ఇద్దరూ పాటుపడ్డారు. స్త్రీలకు కుట్టు పనులు మొదలయినవి నేర్పించి వారిలో నైపుణ్యాన్ని పెంచాలనీ విద్యాభివృద్ధి చేయూత లక్ష్యంతో 'ఆంధ్రమహిళా సంఘాన్ని స్థాపించి లక్ష్మీనరసమ్మనే దాని మొదటి అధ్యక్షురాలుగా బాధ్యతల్ని చేపట్టారు. ప్రతి శుక్రవారం వారి ఇంట్లోనే స్త్రీ విద్య, శిశుపోషణ, గృహ నిర్వహణ, పాతివ్రత్యము, ఐకమత్యము మొదలయిన అంశాలపై ఉపన్యాస కార్య క్రమాలు నిర్వహించేవారు. 1908 సంవత్సరంలో మూసీనదికి భయంకరమైన వరదలు వచ్చి హైదరాబాదు నగరాన్ని ముంచి వేయగా, ఎంతో ధన, ప్రాణనష్టం జరిగింది. ఆపద కాలంలో రంగారావు హైదరాబాద్ నగర ప్రజలకు సహాయపడి, నిరాశ్రయులైన వారికి, వసతి సౌకర్యాలు కల్పించారు. వీరు ఎంతోమంది పేద విద్యార్థులను తన ఇంట్లో వుంచుకొని ఉన్నత చదువులు చెప్పించారు. అలా వారి సహాయంతో పైకివచ్చిన వారిలో ఆదిరాజు వీరభద్రరావు లాంటి వారు ఉన్నారు. రావిచెట్టు రంగారావు జీవిత చరిత్రను ఆదిరాజు వీరభద్రరావు 1910 లో 'జీవిత చరితావళి' అనే గ్రంథంలో నిక్షిప్తం చేశారు. ఇది విజ్ఞాన చంద్రికా గ్రంథమండలి పక్షాన 1911 లో ప్రచురితమైంది. మాతృభాష, గ్రంథాలయాల అభివృద్ధి కోసం, సర్వస్వము ధారపోసిన రంగారావు తన ముప్పై మూడో ఏటనే 1910 జూలై 3వ తేదీన ఆకస్మికంగా కన్నుమూశారు.

తెలంగాణలో విద్యావ్యాప్తికి విశేష కృషి చేసిన ప్రముఖులు. రంగారావు 1877, డిసెంబర్ 10 న నరసింహారావు, వెంకమాంబ దంపతులకు నల్లగొండ జిల్లా, దండంపల్లి గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే మరణించారు. ఆయన వివాహం 13వ యేట లక్ష్మీ నరసమ్మతో జరిగింది. తల్లిదండ్రుల ఆస్తి పాస్తులు మొత్తం రంగారావుకు సంక్ర మించగా, తండ్రి నుంచి సంక్రమించిన 'మున్సబుగిరి' స్వీకరించి 'మున్సబు దారు' అయ్యారు. తెలుగుతోపాటు హిందీ, మరాఠీ, ఇంగ్లీషు, సంస్కృతం భాషలు నేర్చుకున్నారు. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం.



సంగనబట్ల
9440595494

# పాఠశాల ముందే ఖాళీ అయింది.. తర్వాత ప్రభుత్వం వచ్చింది

* సోక్రటీస్ తన జీవితంలో ఒక్క పాఠశాలను కూడా నిర్మించలేదు. అయినప్పటికీ ప్రపంచాన్ని ప్రశ్నించడం నేర్పాడు. బుద్ధుడు విశ్వవిద్యాలయాల్లో చదవలేదు.అయినప్పటికీ మానవ చైతన్యానికి కొత్త మార్గం చూపాడు. వేమనకు డిగ్రీలు లేవు. కానీ జీవితాన్ని చదివే కల నేర్పాడు. జడ్జి కృష్ణమూర్తి విద్య అనేది సమాచార సేకరణ కాదు. అవగాహన అని చెప్పాడు. వీరందరూ మనకు ఒకే విషయం గుర్తు చేస్తున్నారు. జ్ఞానం గోడల మధ్య బంధీ కాదు. అందుకే ఈ చర్చ మధ్య ఇంకొక ప్రశ్న నిలిచి ఉంది. పాఠశాల నిజంగా ఎప్పుడు ఖాళీ అయింది? ప్రభుత్వం ప్రశ్న లేవనెత్తిన రోజునా?లేక పిల్లలు దానిని తమ భవిష్యత్తుగా చూడడం మానేసిన రోజునా? ఈ ప్రశ్నకు సమాధానం దొరికిన రోజే బహుశా మూసివేయాలను కుంటున్న పాఠశాలల గురించి కాదు, మన విద్యా వ్యవస్థ భవిష్యత్తు గురించి మనం మాట్లాడగలుగుతాం.

ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుపై తెలంగాణలో చర్చలు జరుగుతున్నాయి. నిరసనలు వినిపిస్తున్నాయి. రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతున్నాయి. విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు తమ తమ అభిప్రాయాలను వినిపిస్తున్నారు. కొందరు దీనిని పరిపాలన అవసరంగా చూస్తే, మరికొందరు సామాజిక అన్యా యంగా చూస్తున్నారు. ఈ వాదోపవాదాల మధ్య నాకు మాత్రం ఒక ప్రశ్న పదేపదే గుర్తుకు వస్తుంది. పాఠశాల నిజంగా ఎప్పుడు ఖాళీ అయింది? ప్రభుత్వం ఈ ప్రశ్నను లేవనెత్తిన రోజునా? లేక పిల్లలు అక్కడికి రావడం మానేసిన రోజునా? ఈ ప్రశ్న గుర్తుకురావడానికి మరో కారణం ఉంది. "The destiny of nation being shaped in the classroom". అని కొఠారి కమిషన్ (1964 1966) ప్రకటించింది. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో రూపుదిద్దుకుంటుందని ఆ తరం విశ్వసించింది.కానీ నేడు కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తుపై చర్చలు, విలీన ప్రతిపాదనలు,మూసివేత పై ఆందోళనలు



వ్యక్తం అవుతున్న వేళ ఆ వాక్యం మన ముందే నిలబడి మరో ప్రశ్న అడుగుతుంది.భవితవ్యం ఇంకా తరగతి గదుల్లోనే రూపుదిద్దుకుంటుందా? లేక తరగతి గదులు భవితవ్యాన్ని కోల్పోయాయా? మన జీవితంలో అత్యంత ప్రమాదకరమైన మరణం శరీరం చనిపోవడం కాదు. విశ్వాసం చనిపోవడం. శరీరం చనిపోతే అంత్యక్రియలు జరుగుతాయి. కాని విశ్వాసం చనిపోయిన తర్వాత కూడా అది బతికే ఉందని మనం చాలా కాలం నమ్ముతూనే ఉంటాం. నేడు ప్రభుత్వ పాఠశాలల విషయంలో కనిపిస్తున్న సంక్షోభం కూడా ఇదే. పాఠశాలల భవిష్యత్తుపై ప్రశ్నలు తలెత్తిన రోజున ఈ సంక్షోభం ప్రారంభం కాలేదు. ఆ పాఠశాలలపై ప్రజల నమ్మకం కరిగిపోవడం ప్రారంభమైన రోజునే దాని మరణం మొదలైంది.

సైకాలజీ చెప్తున్న ఒక సత్యం ఏంటంటే మనుషులు వాస్తవాన్ని కాదు. తాము నమ్మిన వాస్తవాన్ని అనుసరిస్తారు. ఒకసారి ఏదైనా వ్యవస్థపై సమాజం విశ్వాసం కోల్పోతే ఆ వ్యవస్థ క్రమంగా తన ఉనికిని కోల్పోతుంది. ప్రభుత్వ పాఠశాలల విషయంలో కూడా ఇదే జరిగింది. తరగతి గదులు ఖాళీ కావడానికి ముందుగా మనసులు ఖాళీ అయ్యాయి. ఇక్కడ ఒక తాత్విక వైరుధ్యం కనిపిస్తుంది సమాజం విద్యను కోరుకుంటుంది. కానీ విద్యను అందించే ప్రభుత్వ వ్యవస్థలను నమ్మడం లేదు. జ్ఞానాన్ని గౌరవిస్తుంది. కానీ జ్ఞానానికి వేదికగా ఉన్న సంస్థల నుంచి దూరమవుతుంది. ఇది కేవలం విద్యా సంక్షోభం కాదు. ఒక సామూహిక మానసిక సంక్షోభం. ఎందుకంటే విశ్వాసం కోల్పోయిన సమాజం చివరకు తన సంస్థలను కూడా కోల్పోతుంది. అయితే ఈ విశ్లేషణను కేవలం మనస్తత్వశాస్త్రం తోనే పూర్తిగా అర్థం చేసుకోలేము. చరిత్ర కూడా ఇక్కడ మాట్లాడుతుంది. భారతదేశంలో విద్య ఎప్పుడూ కేవలం జ్ఞాన బోధన వ్యవస్థ కాదు. అది సామాజిక శక్తి పంపిణీకి సంబంధించిన అంశం కూడా. జ్యోతిరావు పూలే,సావిత్రి బాయి పూలే, అంబేద్కర్ వంటి మహనీయులు విద్యను కేవలం చదువుగా కాకుండా విముక్తి సాధనంగా చూశారు. శతాబ్దాల పాటు మూసివేయబడిన జ్ఞాన ద్వారాలను ప్రభుత్వ విద్య కొంతవరకు తెరిచింది.

అందుకే ప్రభుత్వ పాఠశాలల బలహీనతను కొందరు కేవలం విద్యా వ్యవస్థ సమస్యగా కాకుండా సామాజిక సమానత్వానికి సంబంధించిన ప్రశ్నగా కూడా చూస్తున్నారు. ఈ అభిప్రాయంతో అందరూ ఏకీభవించకపోవచ్చు.కానీ పాఠశాలలు కేవలం భవనాలు కావు.సమాజం ఎవరికి అవకాశాలు ఇవ్వాలనుకుంటుందో చెప్పే చారిత్రక ప్రకటనలు కూడా. సోక్రటీస్ తన జీవితంలో ఒక్క పాఠశాలను కూడా నిర్మించలేదు. అయినప్పటికీ ప్రపంచాన్ని ప్రశ్నించడం నేర్పాడు. బుద్ధుడు విశ్వవిద్యాలయాల్లో చదవలేదు.అయినప్పటికీ మానవ చైతన్యానికి కొత్త మార్గం చూపాడు. వేమనకు డిగ్రీలు లేవు. కానీ జీవితాన్ని చదివే కల నేర్పాడు. జడ్జి కృష్ణమూర్తి విద్య అనేది సమాచార సేకరణ కాదు. అవగాహన అని చెప్పాడు. వీరందరూ మనకు ఒకే విషయం గుర్తు చేస్తున్నారు. జ్ఞానం గోడల మధ్య బంధీ కాదు. అందుకే ఈ చర్చ మధ్య ఇంకొక ప్రశ్న నిలిచి ఉంది. పాఠశాల నిజంగా ఎప్పుడు ఖాళీ అయింది? ప్రభుత్వం ప్రశ్న లేవనెత్తిన రోజునా?లేక పిల్లలు దానిని తమ భవిష్యత్తుగా చూడడం మానేసిన రోజునా? ఈ ప్రశ్నకు సమాధానం దొరికిన రోజే బహుశా మూసివేయాలనుకుంటున్న పాఠశాలల గురించి కాదు, మన విద్యా వ్యవస్థ భవిష్యత్తు గురించి మనం మాట్లాడగలుగుతాం.ఎందుకంటే ప్రభుత్వం భవనాలను తెరువ గలదు. కొత్త పథకాలను ప్రకటించగలదు. కానీ సమాజం కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి ఎలా నిర్మించాలి? అనే ప్రశ్నకు సమాధానం దొరికినప్పుడే నిజమైన విద్యాసంస్కరణ ప్రారంభమవుతుంది. అప్పటివరకు మాత్రం ఒక వాస్తవం మన ముందే నిలిచి ఉంటుంది. "పాఠశాల ముందే ఖాళీ అయింది తర్వాత ప్రభుత్వం వచ్చింది"



ఆయిరబోయిన
బిక్షపతి

## భూమాతను కాపాడుకుంటేనే మానవజాతి మనుగడ

ఐరాస నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని 1973 నుంచి "యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్ (ఐరాస పర్యావరణ కార్యక్రమం)"ను నిరంతరం నిర్వహించడం కొనసాగుతూ వస్తున్నది. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని అజర్‌బైజాన్‌లో అధికారికంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటి సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే మనకు, భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు. ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ డే)" నిర్వహించుకునే వేళ 2026 ఇతివృత్తంగా "ప్రకృతి స్ఫూర్తితో. వాతావరణం కోసం. మన భవిష్యత్తు కోసం" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్రతికూల వాతావరణ మార్పులకు సరైన సమాధానాలు వెతకాలి. వీటిలో జీవవైవిధ్య పరిరక్షణ, సాంప్రదాయేతర శక్తి వనరుల అన్వేషణ, జీవ వ్యవస్థల పునరుజ్జీవనం లాంటివి చేయాలి. దీనికి తోడుగా ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించే విషయం కాదు ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని అందరూ తెలుసుకోవాలి. మన జీవన విధానంలో ప్రతిక్షణం పర్యావరణ హితం కోరుతూ జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా చూసుకోవడంతో పాటు పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యం. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞంలో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి. మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037



# జాతీయం-అంతర్జాతీయం



## ముద్దుల చెల్లి పై మోదీ ప్రశంసల జల్లు

**న్యూఢిల్లీ :** జపాన్ ప్రధాని సనాయె తకాయిచీని తన అందమైన సోదరిగా ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ చూపిన ఆప్యాయతకు చిరునవ్వుతో స్పందించిన జపాన్ ప్రధాని.. తనను అందమైన చెల్లెలు అని పిలిచినందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇవాళ (గురువారం) ఢిల్లీలో ప్రధాని మోదీతో జపాన్ ప్రధాని భేటీ అయ్యారు. భారత్‌జపాన్ మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి.వచ్చే పదేళ్లలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా.. ఫార్మా, డిఫెన్స్, ఏఐ టెక్నాలజీ రంగాల్లో ఒప్పందాలు జరిగాయి. భారత్‌జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం మొదటిసారి భారతదేశాన్ని సందర్శిస్తున్న నా చెల్లెలు, జపాన్ ప్రధాని తకాయిచీకి నేను ఘన స్వాగతం పలుకుతున్నాను. ఆమె జపాన్‌కు మొదటి మహిళా ప్రధాన మంత్రి,



అలాగే దూరదృష్టి గల నాయకురాలిగా ప్రజాదరణ పొందారంటూ ప్రధాని మోదీ ప్రశంసించారు.జపాన్ ప్రధాని మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం భారత్‌కు చేరుకున్నారు. భారత్‌లో ఇదే ఆమె మొట్టమొదటి అధికారిక పర్యటన. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు పర్యటనకు వచ్చారు. ఇవాళ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో మోదీతో ఆమె సమావేశమయ్యారు. వ్యాపారం, వాణిజ్యం, రక్షణ, పెట్టుబడులు తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. అలాగే 16వ ఇండియా-జపాన్ వార్షిక సదస్సులో పాల్గొన్నారు.

భారత్‌లో అడుగుపెట్టిన ఫొటోను తకాయిచీ 'ఎక్స్'లో షేర్ చేశారు. దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. భారతదేశంలో తొలి పర్యటన సందర్భంగా తకాయిచీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు ఎంతో సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు.వ్యాపారం, వాణిజ్యం, రక్షణ, పెట్టుబడులు తదితర కీలక రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. భారత్-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక, ప్రపంచ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేలా గురువారం జరగబోయే సమగ్ర చర్చల కోసం తాను ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని వెల్లడించారు. మన ఉమ్మడి కృషి ద్వారా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సమృద్ధిని పెంపొందించడాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## అరేబియా సముద్రంలో అమెరికా హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

## ఒకరు గల్లంతు

**అమెరికా నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ కూడా ధ్రువీకరించింది. "సముద్రంలో గల్లంతైన అమెరికా ఎయిర్ క్రూమెన్ కోసం మా దళాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై దర్యాప్తు చేపట్టాము" అని ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలోని అమెరికా విమానవాహక నౌక యూఎస్‌ఎస్ జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్‌పై మోహరించిన హెలికాప్టర్ ఇది. సముద్ర జలాలపై హెలికాప్టర్ ల్యాండింగ్ అత్యంత ప్రమాదకరం. అత్యంత నిపుణులైన పైలట్లకు కూడా ఇది కత్తిమీద సామే 'సముద్రంలో గల్లంతైన అమెరికా ఎయిర్ క్రూమెన్ కోసం మా దళాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై దర్యాప్తు చేపట్టాము" అని ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ప్రాంతంలోని అమెరికా విమానవాహక నౌక యూఎస్‌ఎస్ జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్‌పై మోహరించిన హెలికాప్టర్ ఇది**



**వుదయం డెస్క్,**
అరేబియా సముద్రంలో గస్తీ కాస్తున్న అమెరికా ఎంహెచ్ 60ఎస్ సీహాక్ హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండ్ అయింది. ఈ ఘటనలో అందులోని సిబ్బంది ఒకరు గల్లంతయ్యారు.
ఈ విషయాన్ని అమెరికా నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ కూడా ధ్రువీకరించింది. ''సముద్రంలో గల్లంతైన అమెరికా ఎయిర్ క్రూమెన్ కోసం మా దళాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. ఈ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌పై దర్యాప్తు చేపట్టాము'' అని ఓ ప్రకటన విడుదల చేసింది.

ఈ ప్రాంతంలోని అమెరికా విమానవాహక నౌక యూఎస్‌ఎస్ జార్జ్ హెచ్‌డబ్ల్యూ బుష్‌పై మోహరించిన హెలికాప్టర్ ఇది. సముద్ర జలాలపై హెలికాప్టర్ ల్యాండింగ్ అత్యంత ప్రమాదకరం. అత్యంత నిపుణులైన పైలట్లకు కూడా ఇది కత్తిమీద సామే. సాధారణంగా హెలికాప్టర్ పైభాగం బరువుగా ఉండటం వల్ల అవి నీటిలో తల్లకిందులయ్యే ముప్పు చాలా ఎక్కువ.
జూన్‌లో హర్మూజ్ వద్ద అమెరికాకు చెందిన అపాచీ హెలికాప్టర్ కుప్పకూలింది. దీనిలో ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారు. అదే సమయంలో తాము అమెరికా డ్రోన్‌ను కూల్చినట్లు ఇరాన్ ప్రకటించడం ఈ ఘటనపై అనుమానాలను రేపింది.



## 3 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల!

### జులై 30న పోలింగ్, ఆగస్టు 3న కౌంటింగ్

**ఢిల్లీ** : బిహార్‌లోని బాంకీపూర్, మధ్యప్రదేశ్‌లోని దటియ, గుజరాత్‌లోని మంజల్పూర్ అసెంబ్లీ సీట్లకు ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. బిహార్‌లోని బంకీపూర్ సీటుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజీనామా చేయడంతో ఖాళీ ఏర్పడింది. అసెంబ్లీ ఉపఎన్నికలకు జులై 6 నుంచి జులై 13 వరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. ఆ తర్వాత జులై 14న నామినేషన్ పత్రాలను పరిశీలించనున్నారు. జులై 16 వరకు నామినేషన్ ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత బరిలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితా విడుదల కానుంది. జులై 30న పోలింగ్, ఆగస్టు 3న కౌంటింగ్ ఉంటుంది.

## దౌత్యం విఫలమైతే యుద్ధమే

- **అమెరికాకు ఇరాన్ హెచ్చరిక**

**టెహ్రాన్:**
దౌత్యపరమైన పరిష్కారానికే తమ మొదటి ప్రాధాన్యతని, చర్చలు విఫలమైతే మాత్రం యుద్ధానికి తాము సిద్ధమని ఇరాన్ స్పష్టం చేసింది. యురేనియం శుద్ధి సహా తమ అణు హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపింది. ఒప్పందంలోని కీలక అంశాలన్నీ పూర్తిగా అమలు కానంత వరకు తదుపరి దశకు వెళ్లబోమని పేర్కొంది. ఖతార్‌లో జరగనున్న ప్రత్యేక చర్చల కోసం ఇరు దేశాల అధికారులు సన్నద్ధమవుతున్న తరుణంలో ఇరాన్ ఈ హెచ్చరిక చేసింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, చర్చల ప్రధాన ప్రతినిధి అయిన మొహమ్మద్ బాఘర్ ఘలిబాఫ్ ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.అమెరికాతో చర్చలను కొనసాగిస్తామని, అయితే తమకు ఇచ్చిన హామీలు నెరవేరకపోతే సైనిక ఘర్షణకు కూడా పూర్తిగా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అణు కార్యక్రమంపై ఇరాన్ వైఖరిని పునరుద్ఘాటించిన ఘలిబాఫ్, దేశ అణు హక్కులు, 'రెడ్ లైన్స్' (అతిక్రమించకూడని పరిమితులు) విషయంలో రాజీ లేదని స్పష్టం చేశారు. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ, అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం పరిధిలోనే ఇరాన్ అణు కార్యకలాపాలు సాగుతున్నాయన్నారు. 'అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందంలో ఇరాన్ సభ్యదేశంగా ఉంది. అంతర్జాతీయ అణుశక్తి సంస్థ పర్యవేక్షణలో పనిచేస్తోంది. యురేనియం శుద్ధిని తన హక్కుగా భావిస్తోంది.



ఇరాన్ అణు హక్కులు, రెడ్ లైన్స్ విషయంలో రాజీ ఉండదు, వీటిని ఇస్లామిక్ రిపబ్లిక్ శక్తికి చిహ్నాలుగా, అమెరికా దుశ్చర్యలకు వ్యతిరేకంగా రక్షణ కవచాలుగా పరిగణిస్తామని ఆయన అన్నారు. 2015 నాటి 'జాయింట్ కాంప్రహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్' (జేసీపీఓఏ) ఒప్పందం విషయంలో తమకు ఎదురైన అనుభవాన్ని ప్రస్తావిస్తూ, అంతర్జాతీయ హామీల విశ్వసనీయతను ఘలిబాఫ్ ప్రశ్నించారు. చర్చలు కొనసాగుతున్నాయని, 'లెబనాన్ సమస్య', చమురు ఎగుమతులు, హోర్ముజ్ జలసంధి గుండా నౌకాయానం వంటి ఐదు అంశాలపై స్పష్టత వచ్చే, అవి పూర్తిగా ఖరారయ్యే వరకు ఒప్పంద అమలులో తదుపరి దశకు వెళ్లబోమని స్పష్టం చేశారు. 'ఒప్పందంలోని ఆర్టికల్ 1 ప్రకారం, లెబనాన్‌లో యుద్ధం ముగుస్తుందని, ఎలాంటి సైనిక చర్యలు ఉండవని, ప్రజల తమ నేలకు తిరిగి వస్తారని, ఆ నేలపై లెబనాన్ జాతీయ సార్వభౌమాధికారంమే కొనసాగుతుందని అమెరికా హామీ ఇస్తోంది. ఇది చాలా పెద్ద విజయం.
దీని అమలుకోసమే మేం కృషి చేస్తున్నాం' అని ఆయన అన్నారు. ఇజ్రాయెల్‌తో లెబనాన్ సంబంధాలను సాధారణీకరించడానికి అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో ప్రయత్నిస్తున్నారని గాలిబాఫ్ ఆరోపించారు. అటువంటి ప్రయత్నాలు అవగాహన ఒప్పందానికి విరుద్ధమన్నారు. ఇరాన్ ఒప్పందం లక్ష్యం లెబనాన్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించడం కూడానని స్పష్టం చేశారు. దేశ చమురు ఎగుమతుల్లో పునరుద్ధరణను కూడా ఆయన ప్రస్తావించారు. అమెరికా దిగ్బంధనం సమయంలో ఇరాన్ చమురును ఎగుమతి చేయలేకపోయిందని, అయితే ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత 40 మిలియన్ బ్యారెళ్లకు పైగా రవాణా చేసిందని తెలిపారు. మధ్యవర్తిగా ఖతార్ పాత్రను పునరుద్ఘాటించారు.

## వర్షపు నీటిలో పరీక్షల ప్రశ్నపత్రాలు

**బిహార్ :**
లో పాఠశాల త్రైమాసిక పరీక్షలకు ఇంకా కొన్ని రోజులే సమయం ఉండగా, బక్సర్‌లోని ఓ విద్యా కేంద్రంలో ప్రశ్నపత్రాలు, ఖాళీ జవాబు పత్రాల కట్టలు వర్షపు నీటిలో తేలుతూ కనిపించాయి. ఈ ఘటనపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శలు వచ్చాయి. పరీక్షా సామగ్రి నిర్వహణ తీరు ఉండాల్సింది ఇలాగేనా? అని విమర్శలు వస్తున్నాయి.ఈ ప్రశ్నపత్రాలు, ఖాళీ జవాబు పత్రాలను 9, 10, 12 తరగతుల త్రైమాసిక పరీక్షల కోసం బిహార్ బోర్డు పంపింది. అవి బక్సర్‌లోని బునియాది పాఠశాలకు చేరాయని ప్రధానోపాధ్యాయులకు సమాచారం ఇచ్చి, వచ్చి తీసుకెళ్లాలని సూచించారు.వైరల్ దృశ్యాలు.. ప్రజల్లో ఆగ్రహంఅయితే, భారీ వర్షంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన



వీడియోల్లో ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాల కట్టలు నీటిలో పడి కనిపించాయి. ఇంత కీలకమైన పరీక్షా సామగ్రిని వర్షంలో నిర్లక్ష్యంగా వదిలేశారని పలువురు అధికారులపై విమర్శలు చేశారు. ఈ దృశ్యాలు వేగంగా వైరల్ అయ్యాయి. సున్నితమైన పరీక్షా సామగ్రి వర్షంలోకొట్టుకుపోయేలా ఎలా చేశారంటూ నెటిజన్లు ప్రశ్నించారు. చాలామంది దృష్టిలో ఈ ఘటన రాష్ట్ర విద్యా వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రతీకగా మారింది. మరోవైపు, పరీక్షా సామగ్రికి ఎలాంటి నష్టం జరగలేదని విద్యాశాఖ అధికారులు చెప్పారు. అకస్మాత్తుగా వర్షం పడటంతో కట్టలు నీటిలో కనిపించినా, ప్రశ్నపత్రాలు, జవాబు పత్రాలు సురక్షితంగానే ఉన్నాయని, పరీక్షలపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా మెరుగైన భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్లు వస్తున్నాయి.

## ఇస్రోకు బాంబు బెదిరింపు కాల్




భారత అంతరిక్ష పరిశోధనా సంస్థకు బాంబు బెదిరింపు వచ్చింది. బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి గురువారం ఈ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఇస్రో ) సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు.
బాంబు స్క్వాడ్‌తో హెడ్‌క్వార్టర్స్‌కు చేరుకున్న పోలీసులు ఇస్రో ప్రాంగణంలో సిబ్బందిని ఖాళీ చేయించి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇది నకిలీ బాంబు బెదిరింపు అయి ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈమెయిల్ ఎవరు పంపారు? ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇదిలావుండగా దిల్లీ పోలీసులు నకిలీ బాంబు బెదిరింపులకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశారు. యూపీలోని గాజియాబాద్‌కు చెందిన అతడు.. ఎన్ఐఏ, డీఆర్‌డీఓ, కేంద్ర పౌర విమానయాన శాఖ సహా పలు ప్రభుత్వ కార్యాలయాలకు బెదిరింపు మెయిల్స్ పంపించినట్లు పోలీసులు వెల్లడించారు. సాంకేతికత సాయంతో నిందితుడిని గుర్తించి కస్టడీలోకి తీసుకున్నారు. అతడు కొన్నేళ్లుగా మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి నివాసంలో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదని పేర్కొన్నారు.

## యూజర్‌నేమ్ ఫీచర్ అనుమానాలకు స్పష్టతనిచ్చిన వాట్సప్!

మెటా మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సప్ ) ప్రకటించిన యూజర్‌నేమ్ ఫీచర్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై కేంద్రం కూడా నోటీసులు ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే ఈ ఫీచర్‌పై వస్తోన్న అనుమానాలకు వాట్సప్ వివరణ ఇచ్చింది. ఆ ఫీచర్‌ను ఇటీవలే ప్రకటించామని, విస్తృతస్థాయిలో అది అందరికీ అందుబాటులోకి రాలేదని మరోసారి వెల్లడించింది. ఈ ఏడాది చివరి నాటికి దశలవారీగా ఇది అందరికీ అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా యూజర్ల నుంచి వస్తోన్న ప్రశ్నలకు సమాధానాలిచ్చింది.ప్రశ్న: యూజర్‌నేమ్ తప్పనిసరా..?సమాధానం: కాదు.. ఆప్షనలే. మీకు కావాలనుకుంటేనే మీరు పేరును రిజర్వ్ చేసుకోవచ్చు. లేదంటే నంబరుతోనే కొనసాగించొచ్చు.సమాధానం: కోరుకున్న యూజర్‌నేమ్ అందుబాటులో లేకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. ఆ పేరుమీద ఇప్పటికే ఇన్‌స్టా, ఫేస్‌బుక్ యూజర్లు ఉంటే.. వారికే దాన్ని కేటాయిస్తాం. అలాగే సెలబ్రిటీలు, ప్రభుత్వ సంస్థలు, మెటా ధ్రువీకరించిన ఖాతాదారుల పేర్లు కొన్నింటిని ఇప్పటికే రిజర్వ్ చేశాం. వాటిని చట్టబద్ధమైన యజమానులు మాత్రమే క్లెయిమ్ చేసుకోవడానికి వీలుంది. ఆ పేర్లను మీరు ఉపయోగించడానికి ప్రయత్నిస్తే.. అందుబాటులో లేదనే సమాధానం వస్తుంది. కొత్త పేరుకోసం యూజర్‌నేమ్ జనరేటర్ ఆప్షన్‌ను వాడుకునే వీలు కల్పిస్తున్నాం.మరిన్ని దేశాలకు యూపీఐప్రశ్న: నా పేరిట ఇతరులను మోసం చేయడానికి నా యూజర్‌నేమ్ లాంటిదే క్రియేట్ చేసి మెసేజ్‌లు



చేస్తే.. మోసపూరిత వ్యక్తులను ఎలా ఆపాలి?సమాధానం: మెసేజింగ్ కోసం యూజర్‌నేమ్‌లు ఇంకా అందుబాటులోకి రాలేదు. అవి అందుబాటులోకి వచ్చిన తర్వాత కొత్త వారి నుంచి సందేశం వస్తే.. ఏ దేశం నుంచి అది వచ్చిందో వెల్లడిస్తాం. మొదటిసారి వచ్చినప్పుడు ఒక హెచ్చరిక చేస్తాం. బ్లాక్, రిపోర్ట్ వంటి ఆప్షన్లనూ కొనసాగిస్తాం.ప్రశ్న: నా యూజర్‌నేమ్‌ను ఎవరైనా గెస్ చేసి, అపరిచితులు మెసేజ్ చేయడానికి వీలు ఉందా..? సమాధానం: వాట్సప్‌లో కొత్తవారి నంబర్ కోసం వెతకడానికి అవకాశం లేనట్లే.. యూజర్‌నేమ్‌ను సెర్చ్ చేయడానికీ వీలుండదు. అయినప్పటికీ మీరు మరింత భద్రత కోసం యూజర్‌నేమ్ కీ ఆప్షన్, వాట్సప్‌కే ప్రత్యేకమైన యూజర్‌నేమ్‌ను ఎంచుకోవడం వంటి మార్గాలున్నాయి. ప్రశ్న: యూజర్‌నేమ్ కీ అంటే..? సమాధానం: యూజర్‌నేమ్‌తో పాటు అదనపు భద్రత కోసం ఈ కీని ఉపయోగించుకోవచ్చు. ఇది ఎనేబుల్ అయి ఉంటే.. కొత్త వ్యక్తులు మిమ్మల్ని సంప్రదించడానికి యూజర్‌నేమ్‌తో పాటు ఈ కీ కూడా తెలిసి ఉండాలి. ఈ కీని రీసెట్ చేసుకునే వీలు ఉంటుంది.

ప్రశ్న: మెటాలో ఉన్న ఇతర ఖాతాలను (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) లింక్ చేయాలా..?సమాధానం: ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ఖాతాలకు ఉన్న యూజర్‌నేమ్‌నే కోరుకుంటే.. వాటిని లింక్ చేయాల్సి ఉంటుంది. ఆ ఖాతాకు చట్టబద్ధమైన యజమాని అని నిర్ధరించుకునేందుకు ఇది ఒక మార్గం. కావాలనుకున్నప్పుడు అన్‌లింగ్ చేయొచ్చు. వాట్సప్‌నకు ప్రత్యేకమైన యూజర్‌నేమ్‌ను ఎంచుకోవచ్చు. సమాధానం: ఇన్‌స్టా, ఫేస్‌బుక్ ఖాతాలకు ఉన్న యూజర్‌నేమ్‌నే కోరుకుంటే.. వాటిని లింక్ చేయాల్సి ఉంటుంది. ఆ ఖాతాకు చట్టబద్ధమైన యజమాని అని నిర్ధరించుకునేందుకు ఇది ఒక మార్గం. కావాలనుకున్నప్పుడు అన్‌లింగ్ చేయొచ్చు. వాట్సప్‌నకు ప్రత్యేకమైన యూజర్‌నేమ్‌ను ఎంచుకోవచ్చు.
వాట్సప్ కొత్తగా తీసుకొచ్చిన ఈ యూజర్‌నేమ్ ఫీచర్‌తో.. నకిలీ గుర్తింపు ధ్రువీకరణలు పెరిగి, మోసాలు అధికమవుతాయనే ఆందోళనలు నెలకొన్నాయి. ప్రముఖ సంస్థలు, వ్యక్తులను పోలిన పేర్లతో యూజర్ నేమ్ తీసుకుని, అమాయకులకు మెసేజ్‌లు పంపి మోసగించే వీలుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం నోటీసులు జారీ చేసింది. సైబర్‌నేరాలు పెరిగే ప్రమాదం ఉన్నందున, ఐటీ చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరించాలని మెటాను కేంద్రం ఆదేశించింది. మూడు రోజుల్లో సవివర నివేదిక అందించాలని, దీనిపై సమగ్ర పరిశీలన జరిపి, తాము సంతృప్తి చెందేవరకు భారత్‌లో అమలు చేయొద్దని ఆదేశించినట్లు కథనాలు వెలువడ్డాయి.

## రష్యా అర్ధరాత్రి దాడులు.. పేలుళ్లతో వణికిపోయిన ఉక్రెయిన్!



రష్యాఉక్రెయిన్ యుద్ధం మరోసారి తీవ్రరూపం దాల్చుతోంది. చమురుశుద్ధి కార్మాగారాలు లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులు చేయడంతో రష్యాలో ఇంధన కొరత నెలకొన్న సంగతి తెలిసిందే. ఇందుకు ప్రతిస్పందనగా అర్ధరాత్రి ఉక్రెయిన్‌పై మాస్కో దళాలు విరుచుకుపడ్డాయి.కొన్నిగంటలపాటు క్షిపణులు, డ్రోన్ల వర్షం కురిపించాయి. రాజధాని నగరం కీవ్‌లో భారీ పేలుళ్లు వినిపించడంతో ప్రజలు వణికిపోయారు. ఈ దాడుల్లో నివాస భవనాలు ధ్వంసమయ్యాయి.
ఈ దాడిలో రష్యాబాలిస్టిక్, క్రూజ్ క్షిపణులు ఉపయోగించింది. దీంతో నిప్రో నదికి ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో తీవ్ర నష్టం వాటిల్లింది. ఆ దాడుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించడంతో.. పలువురు మెట్రో స్టేషన్లలో ఆశ్రయం పొందారు. ఇది భయంకరమైన శత్రుదాడి అని ఉక్రెయిన్ ప్రభుత్వం అభివర్ణించింది. హర్మూజ్ దేవుడు మాకిచ్చిన వరం: ఇరాన్‌ఈ దాడిలో రష్యాబాలిస్టిక్, క్రూజ్ క్షిపణులు ఉపయోగించింది. దీంతో నిప్రో నదికి ఇరువైపులా ఉన్న ప్రాంతాల్లో తీవ్రనష్టం వాటిల్లింది. ఆ దాడుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరించడంతో.. పలువురు మెట్రో స్టేషన్లలో ఆశ్రయం పొందారు. ఇది భయంకరమైన శత్రుదాడి అని ఉక్రెయిన్ ప్రభుత్వం అభివర్ణించింది. ఇప్పటి వరకు ఒకరు మరణించారని, 11మంది గాయపడ్డారని వెల్లడించింది. ఇదిలా ఉంటే.. కొన్నిరోజులుగా ఉక్రెయిన్ ప్రతిరోజూ వందల డ్రోన్‌లతో విరుచుకుపడటంతో రష్యా ఉక్కిరిబిక్కిరి అయింది. డ్రోన్లు,

క్షిపణుల విడిభాగాలు తయారు చేసే కార్మాగారాలు సహ సైనిక, ఇంధన స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మాస్కోలో బ్లాక్ రెయిన్ కురిసినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఇంధన స్థావరాలపై దాడులు చేసింది. ఆ తర్వాత మాస్కోలో బ్లాక్ రెయిన్ కురిసినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ దాడులతో ఇంధన కొరత ఏర్పడింది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా స్వయంగా అంగీకరించారు. ప్రస్తుతం బంకుల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. పెట్రోల్ ధరలు పెరిగాయి. ప్రభుత్వం ఇంధనాన్ని రేషన్ పద్ధతిలో అందిస్తోంది. ఈ కొరతను అధిగమించేందుకు భారత్ నుంచి రష్యా పెట్రోల్ దిగుమతి చేసుకుంటోందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## సుజాతనగర్ ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై విచారణకు ఆదేశం

**వుదయం దినపత్రిక కథనంపై స్పందించిన అదనపు కలెక్టర్ (గ్రామీణ అభివృద్ధి) విద్యాచందన**

**అదనపు కలెక్టర్ ఆదేశాలతో విచారణ నిర్వహించిన అడిషనల్ పీడీ విజయభాస్కర్ రెడ్డి**

**విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 2 (వుదయం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వుదయం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా యంత్రాంగం స్పందించింది. ఈ విషయంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ (గ్రామీణ అభివృద్ధి) విద్యాచందన స్పందిస్తూ, కథనంలో ప్రస్తావించిన ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరిపించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు అడిషనల్ పీడీ విజయభాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి ఘటనపై విచారణ నిర్వహించారు.విచారణలో ఎవరైనా అధికారులు, సిబ్బంది లేదా ఇతరులు అక్రమాలకు పాల్పడినట్లు తేలితే వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. ప్రజా ధనం దుర్వినియోగం, నకిలీ హాజరు నమోదు, కృత్రిమ మేధస్సు ఆధారంగా ఫోటోలు సృష్టించడం వంటి ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అవినీతి లేదా అక్రమాలకు ఎలాంటి అవకాశం ఉండదని అదనపు కలెక్టర్ విద్యాచందన తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, మీడియా కథనాలను కూడా ప్రభుత్వం ఎంతో బాధ్యతగా పరిగణిస్తోందని ఆమె అన్నారు.విచారణ నివేదిక ఆధారంగా అవసరమైన పరిపాలనా, క్రమశిక్షణా చర్యలు తీసుకొని బాధ్యులపై చట్టపరమైన చర్యలు అమలు చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన విచారణలో అడిషనల్ పీడీ విజయభాస్కర్ రెడ్డి, సుజాతనగర్ మండలం ఎంపీడీవో భారతి, సుజాతనగర్ మండలం ఏపీవో రంగ పాల్గొన్నారు. దీంతో ఈ వ్యవహారం జిల్లాలో ప్రాధాన్యత సంతరించుకుంది.



## తహసీల్దార్ కార్యాలయం లో ఘనంగా వనమహోత్సవం

**మొక్కలు నాటిన జిల్లా పంచాయతీ అధికారి, డిప్యూటీ కలెక్టర్**

**చర్ల, జూలై 2:(వుదయం ప్రతినిధి)**

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం చర్ల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి అనిత, డిప్యూటీ కలెక్టర్ మురళి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి వనమహోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నేటి అవసరాలకే కాకుండా భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని పెంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు.గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం, ఐక్యత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు పరస్పర సహకారంతో పనిచేస్తూ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.వనమహోత్సవాన్ని ప్రతి గ్రామంలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించి విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని అధికారులకు,ప్రజాప్రతినిధులకు ఆదేశించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని పేర్కొంటూ, మొక్కలు మనకు స్వచ్ఛమైన గాలితో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిస్తాయని అన్నారు. చర్ల మండలాన్ని "గ్రీన్ చర్ల"గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఈదయ్య, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొని మొక్కలు నాటారు. వనమహోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేసి, మొక్కలను సంరక్షించాలని సంకల్పం చేశారు.




## వరిని వీడండి.. పామాయిల్‌తో సిరులు పండించండి

**30 ఏళ్లు స్థిర ఆదాయం..**

**రైతులకు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపు**

**సూర్యాపేట జులై 2; వుదయం ప్రతినిధి**

రైతులు వరి సాగుకు స్వస్తి పలికి, రాబోయే రోజుల్లో లాభసాటిగా ఉండే పామాయిల్ తోటల వైపు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. సూర్యాపేట మండలంలో కాసరాబాద్ లోని ఆయిల్ పామ్ పంటలను కలెక్టర్ పరిశీలించి పామాయిల్ సాగు చేస్తున్న మల్లేష్ అనే రైతుతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పామాయిల్ తోటలు రైతులకు సిరుల పంటగా మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేసే పంటల్లో పామాయిల్ అత్యుత్తమమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. వరిసాగుతో పోలిస్తే ఇందులో పెట్టుబడి భారం చాలా తక్కువని తెలిపారు. ఒక్కసారి ఈ తోటను నాటితే నాలుగు సంవత్సరాల నుంచి మొదలై ఏకంగా 30 సంవత్సరాల వరకు రైతులకు స్థిరమైన, అధిక ఆదాయం లభిస్తుందని ఆయన వివరించారు. పామాయిల్ సాగును ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రైతులకు 70 శాతం నుండి 90 శాతం వరకు భారీ సబ్సిడీని అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న ఈ అద్భుతమైన సదుపాయాలను, రాయితీలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోట నాటిన మొదటి నాలుగు సంవత్సరాల వరకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.4,200 చొప్పున ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. పామాయిల్ తోటల్లో మొదటి మూడు సంవత్సరాల వరకు మొక్కలు పెరిగే లోపు రైతులు వివిధ అంతర పంటలను సాగు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఇందులో కోకో, వక్క మిరియాలు,తమలపాకు వంటి వివిధ రకాల అంతర పంటలను బహుళ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. మూడున్నర ఏళ్ల తర్వాత పామాయిల్ ద్వారా ప్రధాన ఆదాయం రావడం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య ,జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి తీగల నాగయ్య, వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ , వ్యవసాయ విస్తరణ అధికారి ముత్తయ్య,సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కట్ట. స్వాతి,ఉద్యాన విస్తరణ అధికారులు యారాల సుధాకర్ రెడ్డి, రంగు ముత్యం రాజు, వంగూరి అనిల్,ఆయిల్ ఫెడ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నిమ్మ గోపికృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ భవిష్య, రైతులు వెదిరే లక్ష్మీ నరసింహారెడ్డి, కిషన్ రెడ్డి, ఆశబోయిన మల్లేష్, బొమ్మగాని సైదులు, రామకృష్ణ, తన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## కపాస్ కాంతి పథకం విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ బి. చంద్రశేఖర్

**02-07-2026 నల్గొండ:**

కపాస్ కాంతి పథకంలో భాగంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పత్తి విత్తనాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైతులకు సూచించారు. గురువారం కట్టంగూరు రైతు వేదికలో నిర్వహించిన పత్తి విత్తనాల ప్రదర్శన, పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 19 ప్రముఖ కంపెనీలకు చెందిన 1.65 లక్షల పత్తి విత్తనాల ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు వేపనూనె, సూక్ష్మపోషకాలు, జీవ నియంత్రణ ఎరువులను కూడా ఉచితంగా అందజేస్తామని చెప్పారు.రెండున్నర ఎకరాల వరకు సాగు చేసే రైతులకు ఐదు పత్తి విత్తనాల ప్యాకెట్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అధిక సాంద్రతతో పత్తి సాగు చేసే రైతులకు భూవిస్తీర్ణాన్ని బట్టి 10 నుంచి 15 ప్యాకెట్ల వరకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు పప్పు దినుసులు, చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలని, వరి సాగులో సన్న రకాలను ప్రోత్సహించాలని సూచించారు. యూరియాకు బదులుగా నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.కపాస్ కాంతి పథకం ద్వారా ఎకరాకు కనీసం 750 కిలోల దిగుబడి సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలను పాటించి శాస్త్రీయ యాజమాన్య పద్ధతులు అమలు చేయాలని కోరారు. పత్తి విత్తనాల పంపిణీ వివరాలను రైతు వేదికలు, వ్యవసాయ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీల రూపంలో ప్రదర్శించాలని, ఉదయం నుంచి సాయంత్రం వరకు పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి, కట్టంగూరు తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ కట్టంగూరు మండల కేంద్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు.



## ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు అమ్మితే కఠిన చర్యలు: ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు



**మునగాల, జూలై 02 (వుదయం):**

మునగాల మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలలను మండల విద్యాధికారి (ఎంఈఓ) పిడతల వెంకటేశ్వర్లు పాఠశాల యాజమాన్యాలకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ప్రాంగణాల్లో పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంలు లేదా ఇతర విద్యా సామగ్రిని విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం మోపే విధంగా వ్యవహరించవద్దని సూచించారు.అలాగే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, విద్యా బోధన తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని యాజమాన్యాలకు సూచించారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ, మౌలిక సదుపాయాలపై సమీక్షా సమావేశం

**భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి 02_07**

భువనగిరి క్యాంప్ కార్యాలయంలో సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకి సంబందించిన మౌలిక సదుపాయాలపై భువనగిరి ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ఇప్పటికే కేటాయించిన నేపథ్యంలో, వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇళ్లలో నివాసం ఉండేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.కాలనీలో తాగునీటి సరఫరా, విద్యుత్, అంతర్గత సీసీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణతో పాటు మిగిలి ఉన్న అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులో పూర్తి చేయాలని సూచించారు. అవసరమైన అదనపు నిధులను సమకూర్చి అన్ని పనులను పూర్తి స్థాయిలో పూర్తి చేసి, నిర్దేశించిన సమయంలో లబ్ధిదారులకు ఇళ్లను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల అమలులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.డబుల్ బెడ్‌రూమ్ కాలనీని పూర్తిస్థాయిలో నివాసయోగ్యంగా తీర్చిదిద్ది, లబ్ధిదారులు ఎలాంటి అసౌకర్యం లేకుండా నివాసం ఉండేలా అన్ని చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు గారు, మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి గారు, భువనగిరి మార్కెట్ కమిటి ఛైర్పర్సన్ శ్రీరేఖ –బాబురావు గారు,మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి – రవికుమార్ గారు,వైస్ ఛైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల–వెంకటేశ్వర్లు గారు ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ గారు , కౌన్సిలర్లు,పంచాయతీ రాజ్,మున్సిపల్ మరియు హౌసింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కాటారం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**కాటారం జులై 02 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం కాటారం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు ప్రభుత్వ కార్యాలయాలను, విద్యా సంస్థలను తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, సంక్షేమ పథకాల అమలు, రైతులకు అందుతున్న సేవలు, రెవెన్యూ వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ముందుగా కాటారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్యం, పోషణ, విద్యా పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బాలింతలకు, చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లనుపంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం సక్రమంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్నభోజననాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లు పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణలో గడ్డి, పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు తదుపరి కాటారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, యూరియా బుకింగ్ వివరాలు, ఎరువుల నిల్వలు, స్టాక్ నిర్వహణపై వ్యవసాయ శాఖ అధికారులు, పీఏసీఎస్ సీఈఓను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి యూరియా బుకింగ్ ప్రక్రియ సక్రమంగా సాగుతోందా, ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతు వేదికల ద్వారా యూరియా పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో కృష్ణవేణి

**ములుగు, జూలై 02(వుదయం ప్రతినిధి):**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం–2026 పరిశీలనలో భాగంగా ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో), ఎన్నికల నమోదు అధికారి కృష్ణవేణి గురువారం పలు మండలాల్లో పర్యటించారు. గోవిందరావుపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం మండలాల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆమె క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న బూత్ స్థాయి అధికారులతో (బీఎల్ఓ) ఆమె మాట్లాడారు. ఇంటింటి గణన కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను తప్పనిసరిగా అందజేయాలని ఆదేశించారు. ఫారాలు నింపే సమయంలో ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించి ఖచ్చితమైన సమాచారం నమోదు చేయాలని, ఎలాంటి తప్పులు లేదా సమాచార లోపాలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

**కాంగ్రెస్ కండువకప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే నాగరాజు**

**వర్ధన్నపేట జులై 2 (వుదయం ప్రతినిధి):**

మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు,10వ వార్డులకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ఫలితంగా ప్రజలు కాంగ్రెస్ వైపుఆకర్షితులవుతున్నారని ఆయన తెలిపారు.పార్టీలో చేరిన ప్రతి నాయకుడికి కాంగ్రెస్ కుటుంబం తరుపున స్వాగతం పలుకుతూ... ప్రజా సేవలో అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ ఆయుబ్,వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, వైస్ ఛైర్మన్ నేతావాత్ శిభారాణి–రాజేందర్, పట్టణ అధ్యక్షులు మైస సురేష్, పట్టణ నాయకులు ఈగ దామోదర్, కౌన్సిలర్లు పాపారావు, దేవేందర్, కమ్లి–కీమా నాయక్, వాణి కుమారస్వామి,జెబిఎం హన్మకొండ జిల్లా ఛైర్మన్ రుగ్వేద్ రెడ్డి, సీనియర్ నాయకులు పోశాల వెంకటేశ్వర్లు, నాంపల్లి యాదగిరి, మహమ్మద్ అప్సర, అన్వర్,కొండేటి సాంబయ్య, మాజీ కౌన్సిలర్ సుధీర్, నియోజకవర్గ, మున్సిపాలిటీ, మండల, గ్రామ స్థాయి ముఖ్య నాయకు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**జనగామ, జూలై 02 (వుదయం ప్రతినిధి) :**

చదువే భవిష్యత్తుకు బలమైన పునాది అని, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం ఆయన పాలకుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, బోధనా విధానం, వసతులు, పారిశుద్ధ్యం మరియు మధ్యాహ్న భోజనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.పఠన సామర్థ్యం 8వ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠాలు చదివించి, ప్రతి ఒక్కరూ స్పష్టంగా చదివేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.భావనల అవగాహన, ఇంటర్ విద్యార్థులతో గణితం లెక్కలు చేయించి, సూత్రాలను బట్టీ పట్టకుండా కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని సూచించారు. బైపీసీ విద్యార్థులను జువాలజీ ప్రశ్నలు అడిగి వారి పరిజ్ఞానాన్ని పరీక్షించారు.ఆన్‌లైన్ క్లాసులు 10వ తరగతిలో 'అన్ అకాడమీ' ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించి, రియల్ నంబర్స్, లాగరిథమ్స్ వంటి అంశాలను స్వయంగా వివరించారు. ఇంటర్నెట్ సౌకర్యం సక్రమంగా ఉండేలా చూడాలన్నారు.లక్ష్య సాధన రోజుకు కనీసం రెండు గంటలు అదనంగా చదివి, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఉపాధ్యాయులకు ఆదేశాలు:అకడమిక్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం కాన్సెప్ట్ ఆధారిత బోధన సాగించాలి.ప్రభుత్వ టూల్ కిట్ ప్రకారం ప్రతి 15 రోజులకు ఒకసారి పరీక్షలు నిర్వహించి పురోగతిని అంచనా వేయాలి. ఉపాధ్యాయుల హాజరు, సెలవుల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కలెక్టర్ హెచ్చరించారు. వసతులు, పారిశుద్ధ్యంపై తనిఖీ:ఆరోగ్యం – భద్రత, పాఠశాలలోని వైద్య సేవలను, మందుల నిల్వలను ఏఎన్ఎంను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్‌లో పరికరాలు అందుబాటులో ఉంచాలని, గడువు ముగిసిన అగ్నిమాపక యంత్రాన్ని వెంటనే మార్చాలని ఆదేశించారు.భోజన వసతి, వంటశాలను సందర్శించి మెనూ పరిశీలించారు. డైట్ చార్ట్‌ను ప్రదర్శించాలని, స్టోర్ రూమ్‌ను క్రమబద్ధంగా ఉంచాలని సూచించారు. సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించాలని, ఆర్వో ప్లాంట్ పనితీరును ఆరా తీశారు.నిర్మాణాలు – పారిశుద్ధ్యం: అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, పాఠశాల పరిసరాల్లోని పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విద్యా నాణ్యతతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, వసతులలో ఎలాంటి అలసత్వం వహించకుండా పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఓ వేదవతి, ఎంఈవో మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాలపై కలెక్టర్ సత్య శారద కఠిన సమీక్ష

**నెలకు 150 కేంద్రాల తనిఖీ తప్పనిసరి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి జూలై 2.**

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, పిల్లలకు అందుతున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం కలెక్టరేట్‌లో సీడీపీఓలు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఆట వస్తువులు, ప్రీ-స్కూల్ కిట్లు, బాలామృతం, గుడ్లు, పాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, 2½ నుంచి 6 ఏళ్ల పిల్లల నమోదు, హాజరు శాతం, ఫీల్డ్ విజిట్లపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రతి సీడీపీఓ తమ పరిధిలో నెలకు కనీసం 150 అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీలు కేవలం రిజిస్టర్‌లో సంతకం చేసే ప్రక్రియగా కాకుండా, పిల్లలతో మాట్లాడటం, వంటశాల పరిశుభ్రత, స్టాక్ పరిశీలన, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించి, ఫోటోలు, నివేదికలను అదే రోజు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ప్రతిరోజూ సీడీపీఓల పనితీరును సమీక్షించి, తనిఖీల వివరాలు, గుర్తించిన లోపాలు, పరిష్కార చర్యలపై రోజువారీ నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 2½ నుంచి 6 ఏళ్ల పిల్లల హాజరు 90 శాతానికి పైగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు సమన్వయంతో ఇంటింటి సర్వే నిర్వహించి డ్రాప్‌ఔట్స్ లేకుండా చూడాలని సూచించారు. సమీక్షలో కొందరు సీడీపీఓలు విధుల్లో నిర్లక్ష్యం వహించడం, క్షేత్రస్థాయి పరిస్థితులపై అవగాహన లేకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో నిబద్ధతతో పనిచేస్తున్న సీడీపీఓలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లను అభినందిస్తూ, వచ్చే నెల సమీక్ష నాటికి జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి రాజమణి, అంగన్‌వాడీ సూపరింటెండెంట్, జిల్లాలోని అన్ని మండలాల సీడీపీఓలు పాల్గొన్నారు.



# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**మంచిర్యాల/రామకృష్ణాపూర్ /జూలై 2 (వుదయం ప్రతినిధి)**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్లో నిర్వహించిన సింగరేణి పరిరక్షణ సదస్సు బాల్క సుమన్ అధ్యక్ష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గాతన్నీరు హరీష్ రావు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని, బొగ్గు బావుల్లో టి బి జి కె ఎస్ జెండా రెపరెపలాడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేలా వ్యవహరిస్తోందనినాయకులు మండిపడ్డారు. బి ఆర్ ఎస్ హయాంలో సుమారు 16 వేల మంది కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు కల్పించామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో మెడికల్ బోర్డును కూడా ఏర్పాటు చేయలేదని, కార్మికుల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీ ఆర్ ఎస్ ఎల్లవేళలా కార్మికులకు అండగా ఉంటుందని, సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాటం ఆగదని నాయకులు తేల్చిచెప్పారు. సింగరేణి సంస్థను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఏకమై బీఆర్ ఎస్ వెంట నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొప్పుల ఈశ్వర్ ,నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ,మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, టీబీజీకేఎస్ యూనియన్ నాయకులు మిర్యాల రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి రాజా రమేష్, కార్మికులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మగ్గిడి ఆదర్శ పాఠశాలలో నేరుగా ప్రవేశాలు



**ధర్మపురి, జూలై 2 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మండలం మగ్గిడి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి నేరుగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు వివిధ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లను ఈ ప్రక్రియ ద్వారా భర్తీ చేయనున్నారు.శని,సోమవారాల్లో అవకా శం ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యా ర్థులు నేరుగా పాఠశాలకు వచ్చి ప్రవేశం పొందవచ్చు.ఆధార్ కార్డు, టీసీ,స్టడీ సర్టిఫికేట్లు.శనివారం సోమవా రం రోజుల్లో నేరుగా పాఠశాల వేళల్లో సంప్రదించాల్సి ఉంటుంది.మెరుగైన విద్యా ప్రమాణాలుమగ్గిడి ఆదర్శ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు, అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. చదువుతో పాటు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఆటలు,సాంస్కృతిక కార్యక్రమా ల్లో పాఠశాల ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. పరిసర ప్రాంతాల విద్యార్థులు, తల్లిదండ్రు లు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అక్కపల్లిగూడ పాఠశాల ను సందర్శించిన అమెరికా ఎన్ఆర్ఐ లు



**జన్నారం, జూలై 2(వుదయం విలేఖరి)**

దిక్సూచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమెరికా నుంచి గత సంవత్సరం నుండి ఆన్లైన్ క్లాసులు బోధిస్తున్న ఎన్ఆర్ఐ గాజుల లాస్య, తిరుమలశెట్టి హంసిని భారత్కు వచ్చిన సందర్భంగా గురువారం అక్కపల్లిగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.విద్యార్థులతో ముచ్చటించి, పలు ప్రశ్నలు అడిగారు.విద్యార్థులు ఇచ్చిన సమాధానాలకు వారు సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలకు అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.వార్డు మెంబర్ ముద్రకోల రవి హారిక, సర్పంచ్ సుష్మ భూమేష్ లాస్య, హంసినిలకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో దిక్సూచి ఫౌండేషన్ సభ్యులు బండారు మారుతీరాజ్,కర్నె నరసింహులు,అంకం మహేష్,గాజుల దేవేందర్ పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు శెట్టి రాజశేఖర్, తరాల సుదీప వారిని అభినందించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## బాసర ఆలయ దొంగతనం కేసును ఛేదించిన నిర్మల్ పోలీసులు

**నిర్మల్ జిల్లా 2 జూలై (వుదయం ప్రతినిధి)**

### వెండి కిరీటం స్వాధీనం

బాసర ఆలయంలో జరిగిన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు.ఇద్దరు అంతర్జిల్లా దొంగలు, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తి అరెస్ట్ – సుమారు 1.48 కిలోల వెండి స్వాధీనంలోని అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించిన ఇద్దరు అంతర్జిల్లా దొంగలను, దొంగిలించిన సొత్తును స్వీకరించిన మరో వ్యక్తిని అరెస్ట్ చేశారు.కేసు వివరాలుగత నెల జూన్ 22వ తేదీన గుంటూరు జిల్లాకు




నంచేసుకున్నారు. నేరం జరిగిన వెంటనే ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నాందేడ్, ధర్మాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. బాసర పోలీస్ స్టేషన్, సీసీఎస్ సిబ్బంది సమన్వయంతో సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారం ఆధారంగా చాకచక్యంగా దర్యాప్తు నిర్వహించి, బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ ప్రాంగ చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణ గోడదూకి ఆలయంలోకి చొరబడి గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగలించరు.అనంతరం హుండీలోని సుమారు రూ.16,000 నగదును తీసుకొని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీసి అమ్మవారి ఆలయం వెనకాల వ్యాస గుహ దగ్గర ఉన్న గుట్టల పైనుండి పరారయ్యారు.

## జీజీహెచ్‌లో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్

### ప్రతిరోజు ఎక్స్‌రే నివేదిక కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలి

### మౌలిక సదుపాయాల కల్పనకు ఆదేశాలు

**పెద్దపల్లి, జూలై 2 (వుదయం కస్పాండెంట్ ):**



గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ సెంటర్, అన్ని వార్డులు, ఇన్‌పేషెంట్ (ఐపీ) విభాగం, ప్రయోగశాలలు, ఎక్స్‌రే విభాగం, ఆసుపత్రి ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణ, అందుబాటులో ఉన్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎక్స్‌రే పరీక్షల నివేదికను తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లిఫ్ట్‌ను మాన్యువల్ ఆపరేషన్ విధానంలోకి మార్చేందుకు తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎస్ఎంఎస్ఐడీసీ)ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలో కొత్త లిఫ్ట్ ఏర్పాటు చేయడంతోపాటు భద్రతా ప్రమాణాల దృష్ట్యా ఆరు గ్రిల్స్ ఏర్పాటు చేయా లని ఆదేశించారు.ఆసుపత్రికి అవసరమైన రెండు ఫ్యూమిగేటర్లు, రెండు కంప్యూటర్లు, రెండు రిఫ్రిజిరేటర్లు, ప్రయోగశాలకు ఐదు యూపీఎస్‌లు, ఒక ప్రింటర్ కొనుగోలు చేసేందుకు టీఎస్ఎంఎస్ ఐడీసీ ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను త్వరితగతిన కల్పించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హిమబిందు, ఆర్ఎంఓ కృపాబాయి, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలను అమలు చేయని తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి: కలెక్టర్‌కు వినతి

**మంథని, జూలై 2 (వుదయం ప్రతినిధి):**

మంథని తహసీల్దార్ కార్యాలయంలో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం (ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికేట్) జారీ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మంథనికి చెందిన చంద్రశేఖర్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎనిమిది మంది కుటుంబ సభ్యుల పేర్లతో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసేందుకు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా, అధికారులు దరఖాస్తును స్వీకరించలేదని తెలిపారు. అంతేకాకుండా, "రేపు తొమ్మిదో వ్యక్తి పుడితే ఎలా?" అంటూ తమను అవమానించే విధంగా మాట్లాడి దరఖాస్తును తిరస్కరించారని ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తును స్వీకరించి, గ్రామస్థాయిలో విచారణ నిర్వహించి అర్హతలను పరిశీలించిన అనంతరం ధ్రువీకరణ పత్రం జారీ చేయాల్సి ఉండగా, ఎలాంటి విచారణ లేకుండానే తిరస్కరించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలతో అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అవమానకరంగా మాట్లాడడం తగదని అన్నారు. అలాగే, ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇచ్చిన ఆదేశాలను మంథని తహసీల్దార్ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చంద్రశేఖర్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే తమ కుటుంబానికి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే జారీ చేయాలని వినతిపత్రంలో కోరారు.

## వర్షాకాలానికి అప్రమత్తంగా ఉండాలి

**నిజాంసాగర్, జూలై 2 (వుదయం ప్రతినిధి) :**

### నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి, ప్రాజెక్టు భద్రతతో పాటు నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించి ప్రస్తుత నీటి నిల్వలు, గేట్ల పరిస్థితి, ఖరీఫ్ సాగునీటి విడుదల ప్రణాళిక, అలాగే ఎకో టూరిజం అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారుల నుంచి నీటి నిల్వలపై పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు (17.802 టీఎంసీలు) కాగా, ప్రస్తుతం 1394.70 అడుగుల వద్ద 6.653 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఖరీఫ్ సీజన్‌లో ఆయకట్టు రైతులకు సాగునీటి సరఫరా, నీటి విడుదల ప్రణాళికపై ఈఈ కెన్యా నాయక్‌ను అడిగి తెలుసుకున్న కలెక్టర్, నీటి వినియోగంలో సమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. ప్రాజెక్టులోని గేట్ల పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేలా సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ వర్షాకాలంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలి. ప్రాజెక్టు భద్రత విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం ఉండకూడదు. నీటి నిల్వలు, గేట్ల నిర్వహణ, వరద నీటి విడుదల వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలి. రైతులకు ఇబ్బందులు కలగకుండా సాగునీటి నిర్వహణకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేయాలి అని అన్నారు. అనంతరం నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద అభివృద్ధి చేస్తున్న ఎకో టూరిజం పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న డీలక్స్ కాటేజీలు, సూట్ కాటేజీలు, స్పా, యోగా సెంటర్, రెస్టారెంట్, బ్యాంక్వెట్ హాల్ తదితర నిర్మాణాలను సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. నిజాంసాగర్‌ను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేసి, వచ్చే ఆగస్టు నెల నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని కలెక్టర్ పేర్కొన్నారు.నిజాంసాగర్ ఆయకట్టుకు సాగునీటి విడుదలపై కమిటీ సీనియర్ ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించనున్న సమీక్ష సమావేశం అనంతరం నీటి విడుదలపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ రవితేజ, బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ దామోదర్, జిల్లా టూరిజం అధికారి వెంకటేశ్వర్ గౌడ్, టూరిజం డీఈ విద్యాసాగర్, టూరిజం ఏఈ సోహెల్, ఈఈ కెన్యా నాయక్, మండల ప్రత్యేక అధికారి కుటుంబరావు, తహసీల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీవో శివకృష్ణ, ఎంఈఓ తిరుపతి రెడ్డి, ఎంపీఓ అనిత రెడ్డి, నీటిపారుదల శాఖ ఏఈలు సాకేత్, అక్షయ్, అధికారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి..జిల్లా కలెక్టర్

**మెట్ పల్లి జులై 02 (వుదయం విలేకరి)**



మెట్పల్లి అర్బన్ కాలనీలో నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సెంటర్ తో పాటు కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట వద్ద నిర్మిస్తున్న హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి నాణ్యత మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులను నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని భవన నిర్మాణంతో పాటు తాగునీరు విద్యుత్ పారిశుద్ధ్యం ప్రహరీ రహదారి వంటి సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు చేరేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు అనంతరం మెట్పల్లి పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (సర్) నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు. నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పారదర్శకంగా వేగవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు తప్పనిసరిగా నమోదు అయ్యేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ ప్రజలకు సహాయ సహకారాలు కల్పించాలని సూచించారు నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి కోరుట్ల ఆర్డీఓలు నరసింహారావు జీవాకర్ రెడ్డి,1 జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) సుజాత తహసీల్దార్లు మున్సిపల్ కమిషనర్లు వైద్యశాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే 'ఆరోగ్య పాఠశాల' లక్ష్యం:కలెక్టర్



**ఆదిలాబాద్ :**

విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భద్రత, వ్యక్తిత్వ వికాసమే 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్‌లో నిర్వహించిన మూడో విడత 'ఆరోగ్య పాఠశాల' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.పాఠశాలల్లో పాక్సో చట్టంపై అవగాహన, ఫిర్యాదు పెట్టెల ఏర్పాటు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, మానసిక ఆరోగ్యం, మాదకద్రవ్యాల నివారణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇంగ్లీష్, గణితం, సైన్స్‌లో విద్యార్థుల నైపుణ్యాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, తాగునీటి శుద్ధి ప్లాంట్లు తదితర సౌకర్యాలు కల్పించి విద్యార్థుల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో పాక్సో చట్టం–2012 క్యాలెండర్‌ను ఆవిష్కరించి, పోషకాహార తోటను ప్రారంభించి మొక్కలు నాటారు.

## వైద్య ఆరోగ్య సేవలు మెరుగుపర్చాలి.. జిల్లా కలెక్టర్




**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

జిల్లాలోని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ భవన సముదాయంలోని తన ఛాంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలకు, చిన్నారులకు, రోగులకు అవసరమైన చికిత్స, మందులు, పరీక్షలు సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు.ఆసుపత్రుల్లో అవసరమైన పరికరాలు, మందులు ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోగులను అత్యవసర పరిస్థితుల్లో తరలించేందుకు అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉండాలని, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీ, వైద్య విద్యా బోధన, మెరుగైన వసతుల కల్పనపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి, జూలై 2 (వుదయం ప్రతినిధి):**

ఎల్లారెడ్డి మండలం శబ్దల్పూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం పర్యటించారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ నాణ్యత, బిల్లుల చెల్లింపుల పరిస్థితిపై ఆరా తీశారు. గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి అందుతున్న సేవలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అవసరమైన సౌకర్యాలను మెరుగుపరచి ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చూడడమే ఇటువంటి పర్యటనల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఆయిల్ పామ్ వంటి వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించి రైతుల ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) లో భాగంగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, తప్పులు లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వనమహోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకుని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్, తహసీల్దార్, ఎంపీడీఓ, అసిస్టెంట్ ఇంజనీర్, సంబంధిత శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి, జూలై 2 (వుదయం ప్రతినిధి):**



ఎల్లారెడ్డి మండలం మాచాపూర్ గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం సందర్శించారు. కేంద్రంలోని చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార నిల్వలు, రికార్డులను పరిశీలించి, చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యతను తనిఖీ చేశారు. కేంద్ర భవనానికి మరమ్మతులు అవసరమని గుర్తించిన జిల్లా కలెక్టర్, తక్షణ పునరుద్ధరణ పనుల కోసం రూ.50 వేల నిధులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పనులను వెంటనే ప్రారంభించి నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మెరుగైన సేవలు అందించడంలో అంగన్ వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి కేంద్రంలో పిల్లలకు నాణ్యమైన పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం, అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వంప్రత్యేక దృష్టిసారిస్తోందని తెలిపారు. మాచాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతుల మెరుగుదల కోసం రూ.50 వేల నిధులు మంజూరు చేశామని, సంబంధిత అధికారులు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని, చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, తహసీల్దార్, ఎంపీడీఓ, అంగన్‌వాడీ టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## దత్తాత్రేయ ప్రార్థనతో పిత్రు దోషాలు తొలగుతాయి

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్....

వుదయం న్యూస్ శివ్వంపేట జులై 2....



మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామ వాస్తవ్యులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్టించిన దేవతామూర్తులు శ్రీ దత్తాత్రేయ మహా స్వామి. శిరిడి సాయి బాబా . దేతమ్మ తులకు నేడు శాస్త్రుల నటరాజ్ శర్మ. శాస్త్ర వంశీ శర్మల .చే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెద్ద గోని జిన్నారం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ గురువారం దత్తాత్రేయ స్తుతితో పిత్రు దోషాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక పండితులు అంటుంటారు. పుట్టుకతోనే యోగి అవతారంగా భావిస్తున్న దత్తాత్రేయుని గురువారం పూట పూజించేవారికి సకల సంపదలు చేకూరుతాయి. ఇంకా పితృదేవతల సంతృప్తి చెందుతారు. పిత్రు దోషాలు తొలగిపోతాయి. వేద ఉపన్యాస జ్ఞానులకు సద్గురు వైన దత్తాత్రేయ స్వామిని పూజిస్తే సమస్త దోషాలు ఉండవు. పరశురాముని ఇచ్చే హతమైన కార్తవీరార్జునుడి దత్తాత్రేయ శిష్యుడే. దత్తాత్రేయ పూజతో కార్తవీరార్జున మంత్ర జపంతో దోపిడీకి చోరీకి గురైన వస్తువులను తిరిగి పొందవచ్చు. అలాగే దత్తాత్రేయుని పూజిస్తే త్రిమూర్తులను పూజించిన ఫలితం దక్కుతుంది. ఇంకా మనోబలం దయ బలం చేకూరుతుంది. సంతాన ప్రాప్తి సిద్ధిస్తుంది. ఉన్నత పదవులను అలంకరిస్తారు. అందుకే గురువారం పూట దత్తాత్రేయ గాయత్రి మంత్రాన్ని 108 సార్లు పఠిస్తే అనుకున్న కోరికలు సంప్రాప్తిస్తాయి. ఓం దత్తాత్రేయ విద్మహే దిగంబరాయ దిమహి. తన్నోదత్త ప్రచోదయాత్. అనే మంత్రాన్ని పఠించడం ద్వారా అష్టైశ్వర్యాలు చేకూరుతాయి. దరిద్యం తొలగిపోతుంది. రుణ బాధల నుంచి విముక్తి లభిస్తుందని. ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కొడకంచి సుదర్శన్ గౌడ్. సత్యనారాయణ గౌడ్. ఆంజనేయులు యాదవ్. కుమ్మరి భాస్కర్. శ్రీనివాస్ గౌడ్. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వలనపెచ్చుమీరుతున్నదారుణాలు

- కట్టడి చేయడం లో విఫలమౌతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు...!
- ప్రత్యేక కార్యక్రమం రూపొందించి కూకుడువేళ్లతో పీకేయాలి
- డిమాండ్ చేస్తున్న ప్రజానికం

వికారాబాద్ జులై 2 (వుదయం బ్యూరో)





మాదక ద్రవ్యాలు అనగా మానవ శరీరానికి, ముఖ్యంగా కేంద్ర నాడీ వ్యవస్థకు హాని కలిగించే మత్తు పదార్థాలు. వీటిని వినోదం కోసం లేదా మైకం కోసం వాడటం వల్ల తీవ్రమైన వ్యసనం ఏర్పడుతుంది. ఇవి వాడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాక, భవిష్యత్తు కూడా నాశనమవుతుంది.మాదక ద్రవ్యాలలో అనేక రకాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి:ఓపియాయిడ్స్: నల్లమందు , మార్ఫిన్ , హెరాయిన్ .కానబినాయిడ్స్: గంజాయి , చరస్ .స్టిమ్యులెంట్స్: కొకైన్ , యాంఫేటమిన్లు.డిప్రెసెంట్స్, హాల్యూసినోజెన్స్: ఎల్.ఎస్.డి., బ్రౌన్ షుగర్.వీటి వల్ల కలిగే నష్టాలు:మానసిక సమస్యలు: మతిస్థిమితం కోల్పోవడం, భ్రాంతులు నిరాశ .ఆరోగ్య సమస్యలు: జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఊపిరితిత్తులు, కాలేయం, గుండె సంబంధిత దీర్ఘకాలిక వ్యాధులు.సామాజిక సమస్యలు: ఒకసారి బానిసలయ్యాక డబ్బు కోసం నేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ప్రమాదం ఉంది.

మాదక ద్రవ్యాల మత్తు ప్రవా హం మనిషిలోని విచక్షణను హ రించి వేసి, ఎలాంటి దారుణాల కు దారి తీస్తుందో చెప్పటానికి అనేక కారణాలు మన కంటికి కనిపిస్తున్నాయి. వాటి నియంత్రించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పకడ్బందీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. మాదకద్రవ్యాల మత్తు ప్రవాహం మనిషిలోని విచక్షణను హ రించి వేసి, ఎలాంటి దారుణాల కు దారి తీస్తుందో చెప్పటానికిఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఫిబ్రవరి నెలలో జరిగిన బా లిక అత్యాచార దుర్మార్గం ఒక ఉదాహరణ. అభంశుభం తెలియని పసి పాపను చిదిమేసిన కర్కశానికి కారకుడుగా కులవర్ధన్ అనే దుర్మార్గుడు బయటికికనిపించినా దీని వెనుక ఉన్న అసలు సిస లు కారణం రాష్ట్రంలో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియో గం; దాని నియంత్రణకు, నిర్మూ లనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోని ప్రభుత్వ వైఫల్యమూ నూ, తెలంగాణ రాష్ట్రంలో కూడా అనేక సంఘటనలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రాల్లో వరుసపెట్టి ఈతర హా దారుణాలు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వాలు తగు విధంగా కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. ఇది ప్రతిపక్షా ల మీద విమర్శలకో, లెక్కలతో సర్దిచెప్పుకొని, అంతా సవ్యంగా ఉందనే సమర్ధనలకో సమయం కాదు. రాష్ట్రంలో జరుగుతున్న చాలా నేరాలవెనుక మత్తు, మా దక ద్రవ్యాలు ప్రేరేపకాలుగా ఉన్న గమనింపు ప్రభుత్వానికి ఉండాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తోనో, వారే తీసుకుంటేనో చల్లారిపోయే తాత్కాలిక సంఘ టనలుగా వీటినిచూడకూడదు. విస్తరిస్తున్న మత్తు వృక్షాన్ని అ ప్పుడప్పుడు కొమ్మల్ని తెగనరికి ఉపేక్షించటం కాదు; కూకటివేళ్ల తో సహా పెకలించాలి. దానికి ని రంతర, నిర్దిష్ట కార్యాచరణ కా వాలి!తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల అనేక చోట్ల గంజా యి పట్టుకోవడం పత్రికలలోకన్పిస్తోంది. కానీ గంజాయి పండించే రైతులను ప్రత్యామ్నా య పంటలు పండించేలా ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. చర్యలు తీసుకోవాలి. విపరీతంగా పెరిగిపోతున్న

**గంజాయి వాడకం**

ఇది భయం కరమైన మాన వ సంక్షోభం. అడ్డ దారుల్లో డ బ్బు సం పాదించటానికి సమా జంలో చెదలా విస్తరించిన నేర సామ్రాజ్యపు పర్యవసానం!

గంజాయి మాఫియా

హత్యా రాజకీయాలు

గతేడాది డిసెంబరులో నె ల్లూరు నగరంలో పట్టపగలే అం దరూ చూస్తుండగానే పెంచల య్య అనే ప్రజాక ళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టు కొంది.

నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరి లో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణా లు బలిగొంది. Jan 23 న ఆమెను హాస్పిటల్ లో చేర్పితే ఫిబ్రవరి 1 న మరణించింది. అ విధంగా గంజాయి కి అల వాటు పడ్డ ముఠాలు హత్యల కు, అత్యా చారాలకు పాల్పడు తున్న దారుణ ఉదంతాలు త రచూ వార్త లకెక్కుతూనే ఉన్నా యి.

ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ కి అంట కాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చె లాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభు త్వం ఈ సమస్యను తీవ్రంగా ప రిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యల తో ఈ గంజాయి సామ్రా జ్యం నశించి పోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలు పుకొని ఒక ఖచ్చితమైన కార్యా చరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలి వేయాలి. రాజకీయ దన్ను తో విర్రవీ గుతున్న గంజాయి సామ్రా జ్యా న్ని సామాజికంగా, రాజకీయం గా అన్ని విధాలా ఒంటరిపాటుచేసి నప్పుడే -దానినియంత్రణ,నిర్మూలన సాధ్యమవుతుంది.

## సంగారెడ్డికి అందని పాస్‌పోర్ట్ సేవలు

- జిల్లా ఏర్పడి ఏళ్లు గడిచినా కేంద్రం జాడే లేదు... చిన్న పని కోసం మెదక్, హైదరాబాద్‌కే పరుగులు

సంగారెడ్డి ప్రతినిధి. వుదయం.



రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం లేకపోవడం వేలాది మంది ప్రజలకు నిత్యసమస్యగా మారింది. ఒకప్పుడు అందుబాటులో ఉన్న పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని మూసివేయడంతో గత రెండు దశాబ్దాలుగా జిల్లా ప్రజలు ప్రతి సేవ కోసం హైదరాబాద్‌లోని పాస్‌పోర్ట్ కార్యాలయాలపై ఆధారపడాల్సి వస్తోంది.

విదేశీ విద్య, ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం పాస్‌పోర్ట్ తప్పనిసరి అయినా, జిల్లా కేంద్రంలో ఆ సేవలు లేకపోవడంతో ప్రజలు సమయం, డబ్బు వెచ్చిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**బాధలు ఇలా...**

పాస్‌పోర్ట్ అపాయింట్‌మెంట్ కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిందే.

ధ్రువపత్రాల ధృవీకరణ కోసం పలుమార్లు ప్రయాణం.

ప్రయాణ ఖర్చుతో పాటు ఒకరోజు ఉపాధి కోల్పోతున్నారు.

విద్యార్థులు, ఉద్యోగార్థులు, విదేశీ ఉపాధి కోరేవారిపై అదనపు భారం.

**జిల్లా పెరిగింది... సేవలు పెరగలేదు**

సంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వ కీలక సేవ అయిన పాస్‌పోర్ట్ సేవలు మాత్రం ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ప్రభుత్వ కార్యాలయాలు పెరిగినా ఈ సేవ లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్**

జిల్లా కలెక్టరేట్ లేదా ప్రధాన తపాలా కార్యాలయంలో వెంటనే పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు, విద్యార్థి సంఘాలు, సామాజిక సంస్థలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. దీంతో జిల్లా వ్యాప్తంగా వేలాది మందికి ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు.

**"సంగారెడ్డి జిల్లా ప్రజలకు పాస్‌పోర్ట్ కోసం ఇంకా హైదరాబాద్ ప్రయాణమే దిక్కు!"**

జిల్లా: సంగారెడ్డి

సమస్య: పాస్‌పోర్ట్ సేవా కేంద్రం లేకపోవడం

ప్రభావితులు: విద్యార్థులు, ఉద్యోగార్థులు, వ్యాపారులు, విదేశీ ఉపాధి కోరేవారు

ప్రజల డిమాండ్: జిల్లా కేంద్రంలో వెంటనే పాస్‌పోర్ట్ సేవా కేంద్రం ఏర్పాటు

ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు

ప్రతి పని కోసం హైదరాబాద్‌కు ప్రయాణం

సమయం, డబ్బు వృథా

అత్యవసర సేవల్లో జాప్యం

విద్యార్థులు, ఉద్యోగార్థులకు అదనపు భారం

జిల్లా ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి

**"ప్రజల మాట"**

"రాష్ట్ర రాజధానికి దగ్గరగా ఉన్న సంగారెడ్డి జిల్లాలోనే పాస్‌పోర్ట్ సేవలు లేకపోవడం బాధాకరం. వెంటనే పాస్‌పోర్ట్ సేవా కేంద్రాన్ని పునరుద్ధరించాలి."

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఊర్కొండ పర్యటన

- ముఖ్యమంత్రి పర్యటనలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవు.

ఊర్కొండ న్యూస్ 2 వుదయం ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం సందర్శిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఎర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 4వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండల పరిధిలోని ఉరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్‌తో కలిసి ఉరుకొండ పేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న నూతన హెలిప్యాడ్ నిర్మాణ పనులను కలెక్టర్ , ఎస్పీ అధికారులతో కలిసి పరిశీలించి సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి ఆలయానికి ముఖ్యమంత్రి ప్రయాణించే మార్గం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

అనంతరం ఊర్కొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి శాఖలవారీగా అప్పగించిన బాధ్యతలను మరోసారి సమీక్షించి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

హెలిప్యాడ్ నుంచి ఆలయానికి చేరుకోవడం, దర్శనం అనంతరం ప్రముఖులతో భోజన కార్యక్రమం వరకు ప్రతి దశలో వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, రవాణా, వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ముఖ్యంగా వీఐపీల పార్కింగ్ ప్రాంతాలు, ప్రధాన రహదారుల వెంట పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటాలని, పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అదేవిధంగా ప్రస్తుతం సాగు సీజన్ కొనసాగుతున్న నేపథ్యంలో మండల పరిధిలో రైతులకు విత్తనాలు, యూరియా కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లు సకాలంలో అందుబాటులో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి చిన్న అంశాన్ని కూడా అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దేవ సహాయం, అరుణ రెడ్డి, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి డి.ఎస్.పి, ఆలయ ఈవో సత్య చంద్రా రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల ఆసుపత్రి క్యాంటీనా.. దోపిడీ కేంద్రమా?!

- నిరుపేదల ఆకలిపై 'టెండర్' బాణం!
- రేట్ల పట్టిక మాయం.. ఇష్టారాజ్యంగా వసూళ్ల పర్వం
- అర లీటర్ వేడి నీళ్లకు రూ.20.. రూ.15 టబ్ రూ.40!
- ప్రశ్నిస్తే 'లక్షల టెండర్' దబాయింపులు.. నిమ్మకు నీరెత్తిన అధికారులు!




గద్వాల జులై 02 (వుదయం బ్యూరో):

రోగంతో అల్లాడుతూ, రూపాయి చేతిలో లేక ప్రభుత్వ ఆసుపత్రి గడప తొక్కిన నిరుపేదల ఆకలిని, అవసరాలను కొందరు కాసుల కక్కుర్తికి పెట్టుబడిగా మార్చుకుంటు న్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని క్యాంటీన్ నిర్వా హకులు నిలువుదోపిడీకి తెరలేపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆహారం, తాగునీరు అందించాలనే కనీస మానవత్వాన్ని మరిచి.. ఇష్టారాజ్యంగా ధరలు వసూలు చేస్తూ పగటి దొంగతనానికి పాల్పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వినియోగదారులకు స్పష్టంగా కనిపించాల్సిన 'ధరల పట్టిక' (రేట్ బోర్డు)ను మాయం చేసి, తెరవెనుక దందా సాగిస్తుండటం ఇక్కడి అక్రమాలకు అద్దం పడుతోంది.

**కాసుల కక్కుర్తి.. 'వేడి నీళ్లకూ' వేటు!**

బహిరంగ మార్కెట్ ధరలకు, ఈ ఆసుపత్రి క్యాంటీన్ ధరలకు అసలు పొంతనే లేకుండా పోయింది. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులను ప్రతి వస్తువు దగ్గరా గుల్ల చేస్తున్నారు. సాధారణ వాటర్ బాటిల్‌ను రూ.25 కు, కుల్లా వాటర్ బాటిల్‌ను రూ.20 కు విక్రయిస్తున్నారు.రోగులకు అత్యంత అవసరమైన అర లీటర్ వేడి నీళ్లకు ఏకంగా రూ.20 వసూలు చేస్తూ రాక్షసానందాన్ని పొందుతున్నారు.మార్కెట్లో కేవలం రూ.15 లభించే ప్లాస్టిక్ టబ్‌ను ఏకంగా రూ.40 కి అమ్ముతూ రోగుల బంధువుల జేబులకు చిల్లులు పెడుతున్నా రు. ఈ దోపిడీని ప్రశ్నించిన రోగుల బంధువులపై క్యాంటీన్ నిర్వాహకులు జులుం ప్రదర్శిస్తున్నారు. "మేము మూడు లక్షల రూపాయలు పెట్టి టెండర్ దక్కించు కున్నాం.. ఆ డబ్బులు రాబట్టుకోవాలంటే ఈ ధరలకే అమ్ముతాం.. మీ ఇష్టముంటే తీసుకోండి లేకపోతే పోండి" అంటూ ఖాకీలను తలపించేలా దబాయిస్తుండటం గమనార్హం.

**టెండర్ రద్దు చేయాల్సిందే!**

"ఒకవైపు రోగంతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే, ఇక్కడ తాగే నీటికి కూడా దోపిడీ చేస్తున్నారు. రూ.3 లక్షల టెండర్ సాకుతో మా రక్తాన్ని పిండుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? తక్షణమే ఈ క్యాంటీన్‌పై చర్యలు తీసుకోవాలి."

**రోగి సహాయకుడు, గద్వాల**

ప్రభుత్వ నిబంధనల మేరకు క్యాంటీన్‌లో ధరల పట్టికను స్పష్టంగా ప్రదర్శించేలా చూడాలని, నిర్ణీత ధరలకే వస్తువులు విక్రయించేలా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు (డిఎం &హెచ్ఓ), ఆసుపత్రి సూపరింటెండెంట్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన క్యాంటీన్ నిర్వాహకుల టెండర్‌ను రద్దు చేయాలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## న్యాయస్థాన భవనం ప్రారంభం

మహబూబ్ నగర్ జూలై 2(వుదయం ప్రతినిధి)

మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జికమ్‌జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ న్యాయస్థానం భవనాన్ని తెలంగాణ హైకోర్టు, మహబూబ్‌నగర్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి న్యాయమూర్తి ఎన్. వి. శ్రావన్ కుమార్, హైదరాబాద్ నుండి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి తో కలిసి గురువారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు.స్థానికంగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఎం. ప్రేమలత, దేవరకద్ర ఎమ్మెల్యే జీ. మధుసూదన్ రెడ్డి, రిబ్బన్ కట్ చేసి న్యాయస్థానం భవనాని ప్రారంభించారు.కొత్త న్యాయస్థానం ప్రారంభం ద్వారా దేవరకద్ర మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యాయ సేవలు మరింత చేరువ అవుతాయని, కేసుల విచారణ వేగవంతం కావడంతో పాటు ప్రజలకు సమయపాలనతో కూడిన న్యాయ సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్.పి. డి. జానకి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి(డి.ఎల్.ఎస్.ఎ) ఇందిర, ఇతర అధికారులు, న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రవాణా రంగంలో నూతన శకం

- ఈ నెల 8న నూతన బస్టాండ్‌కు మంత్రి పొన్నం శంకుస్థాపన
- ఆధునిక హంగులతో నిర్మాణం : ప్రయాణికుల చిరకాల స్వప్నం సాకారం
- స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి :

నాగర్ కర్నూల్ జులై 02 (వుదయం బ్యూరో)



జిల్లా కేంద్రంలో రవాణా రంగానికి నూతన శకం ఆరంభం కానుంది. ప్రతిష్ఠాత్మకంగా నిర్మించనున్న నూతన బస్టాండ్ నిర్మాణ పనులకు ఈ నెల 8వ తేదీన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేయనున్నట్లు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రకటించారు.గురు వారం ఎమ్మెల్యే డాక్టర్. రాజేష్ రెడ్డి ఆర్టీసీ ఆర్ఎం, డిపో మేనేజర్, మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతోకలిసి నూతన బస్టాండ్ నిర్మించనున్న స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన నూతన బస్టాండ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించామన్నారు. దశాబ్దాల కాలంగా ఇరుకుగా, అసౌకర్యంగా ఉన్న ప్రస్తుత బస్టాండ్ స్థానంలో అన్ని ఆధునిక హంగులతో నూతన బస్టాండ్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు.

**ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు**

నూతన బస్టాండ్‌లో 20కి పైగా విశాలమైన ప్లాట్‌ఫారాలు, సెంట్రల్ ఎయిర్ కండిషన్డ్ వెయిటింగ్ హాళ్లు, మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు, ఆధునిక మరుగుదొడ్లు, మినరల్ వాటర్ ప్లాంట్, ఫుడ్ కోర్ట్, షాపింగ్ కాంప్లెక్స్, డిజిటల్ డిస్‌ప్లే బోర్డులు, సీసీ కెమెరాల నిఘా, విశాలమైన పార్కింగ్ సౌకర్యం కల్పిస్తామని ఎమ్మెల్యే వివరించారు. దీంతో నాగర్‌కర్నూల్ జిల్లా రవాణా వ్యవస్థ మరింత మెరుగుపడి ప్రయాణికులకు సౌకర్యవంతంగా, సురక్షితంగా ఉంటుందన్నారు.

**8న శంకుస్థాపన మహోత్సవం**

ఈ నెల 8వ తేదీ ఉదయం 10 గంటలకు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా జరిగే శంకుస్థాపన కార్యక్రమానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆర్టీసీ, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ తదితర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు.

## సన్న రకం వరి సాగుపై కీలక ఆదేశాలు

వనపర్తి జులై 2 (వుదయం ప్రతినిధి)



పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్ని వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిగుడిసెల్లో నివసించే వారికే ప్రథమ ప్రాధాన్యతగా కొత్త ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లను వెంటనే గ్రౌండింగ్ చేయించి పనులు ప్రారంభించేలా క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులు ప్రైవేట్ అప్పులపై ఆధారపడకుండా స్వయం సహాయక సంఘాల (SHGs) ద్వారా రుణాలు పొందేలా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు సంబంధించి అర్హులను వేగంగా గుర్తించి తమ లాగిన్ కు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గుడిసెల్లో నివసించే వారే ప్రథమ ప్రాధాన్యతగా ఇండ్ల మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**దొడ్డు రకం వరి వేయకుండా చర్యలు తీసుకోవాలి**

గ్రామాల్లో రైతులు దొడ్డు రకం వరి పంట వేయకుండా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సన్న రకం వరి ధాన్యం మాత్రమే పండించేలా వారికి అవగాహన కల్పించాలని, పంట మార్పిడి పైన కూడా అవగాహన కల్పించాలని సూచించారు. నివల్ల రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలియజేశారు. విత్తన సరఫరా డీలర్లతోసమావేశం నిర్వహించి అటువంటి రకాలను అమ్మ వద్దని ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. అదేవిధంగా నానో యూరియా పైన కూడా రైతుల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. అంతకుముందు కార్యాలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించి లబ్ధిదారుల నుంచి నిర్మాణ వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, హౌసింగ్ పీడీ విఠోబా, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా చిలుకూరి మహేందర్ రెడ్డి

- మహేందర్ రెడ్డికి కీలక బాధ్యతలు!

సిద్దిపేట, జూలై 2 (వుదయం బ్యూరో)

సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ రాజకీయం సరికొత్త జోష్‌ను సంతరించుకుంది. పార్టీ బలోపేతమే లక్ష్యంగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, డీసీసీ అధ్యక్షులు తూకుంట ఆంక్ష రెడ్డి సహకారంతో జిల్లా నూతన కమిటీని అధికారికంగా ప్రకటించారు. సీనియారిటీ జాబితాలో ఆయనకు రెండవ స్థానం కల్పించడం విశేషం.

***ఆ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ సహకారంతోనే..!**

ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా నూతన ఉపాధ్యక్షులు చిలుకూరి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన రాజకీయ ఎదుగుదలకు కారణమైన నేతలను స్మరించుకుంటూ కృతజ్ఞతలు తెలిపారు.నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రాబోయే రోజుల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తుగా ఎదిగేందుకు నా వంతు శాయశక్తులా కృషి చేస్తాను.

***కార్యకర్తలే నా బలం.. అందరికీ రుణపడి ఉంటా*!**

పదవులు బాధ్యతను పెంచుతాయని పేర్కొంటూ.. తనను వెన్నంటి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరినీ మహేందర్ రెడ్డి గుర్తుచేసుకున్నారు. రాజకీయాల్లో నాయకుడికి కార్యకర్తలే కొండంత బలమని, తనను ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్క నాయకుడికి, ప్రతి సామాన్య కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన స్పష్టం చేశారు. మహేందర్ రెడ్డి నియామకంతో జగదేవపూర్ మండలం సహా గజ్వేల్ నియోజకవర్గవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల్లో పండుగ వాతావరణం నెలకొంది. విధేయతకు దక్కిన అరుదైన గౌరవం.. గజ్వేల్ గడ్డపై కాంగ్రెస్ జైత్రయాత్రకు చిలుకూరి మహేందర్ రెడ్డి నియామకం ఒక దిక్సూచి! ఇకపై క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా సరికొత్త శకం ప్రారంభం.

## సమాజ స్థైర్యా నిర్మాణానికి కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక

నారాయణపేట టౌన్ జూలై 2(వుదయం ప్రతినిధి):



నారాయణపేట జిల్లాలో స్థిరమైన జీవనోపాధులు, సురక్షిత వలసలు, సమాజ స్థైర్య నిర్మాణానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఎఫ్ ఏ వో, ఐ ఓ ఎం, నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంయుక్తంగా అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీపార్ట్నర్ ట్రస్ట్ ఫండ్ సంయుక్త కార్యక్రమ మూడవ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్ ,మొబైల్ మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్, ప్రవాసి హెల్ప్‌లైన్ పనితీరును కూడా సమీక్షించారు. వలస కార్మికులు వారి కుటుంబాలకు సమాచారం, మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్, సహాయ సేవలు అందిస్తున్న ఈ కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. ముఖ్యంగా కార్మిక కార్డులు, ఇతర సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ సేవలకు ఒకే వేదికగా మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయాలని ఆమె స్పష్టం చేశారు.కార్యక్రమం కింద సాధించిన విజయాలు వలస కుటుంబాలకు చెందిన 40 మంది మహిళలకు సమూహాల వారీగా మేకల పెంపకానికి అవసరమైన షెడ్లు, ప్రతి బృందానికి 30 మేకలు, 2 మగ మేకలను అందజేసి జీవనోపాధి అవకాశాలను కల్పించినట్లూ సంస్థ ప్రతినిధులు వివరించారు. అలాగే కోస్గి, గుండుమల్ మండలాల్లో మహిళల స్వయం సహాయక సంఘాల ద్వారా పేపర్ ప్లేట్ తయారీ యూనిట్లు సహా మొత్తం ఏడు మహిళా ఆధ్వర్యంలోని సూక్ష్మ వ్యాపారాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సమావేశం చివరగా మహిళలు, యువత సాధికారత, స్థిరమైన జీవనోపాధి, సురక్షిత, క్రమబద్ధమైన గౌరవ ప్రదమైన వలసలను ప్రోత్సహిస్తూ నారాయణపేట జిల్లాలో మరింత స్థైర్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కలిసి కృషి చేయాలని సంకల్పించారు. అనంతరం భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్, ఎఫ్ ఏ వో నుంచి జగన్, ఐ వో ఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ట్ ఆశీర్, కోస్గి, గుండుమల్ ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# బద్ధకించక అడుగేస్తే మంచి భవిష్యత్తు

- **జిన్నాడం పెద్దగోని శివకుమార్ గౌడ్...**

**వుదయం న్యూస్, శివ్వంపేట జులై 2**



మెదక్ జిల్లా శివంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామ వాస్తవ్యులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్ఠించిన దేవతా మూర్తులు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి. శిరిడి సాయిబాబా . దేవతామూర్తుల ఆలయం ప్రథమ వార్షికోత్సవం దిగ్విజయంగా పూర్తి చేసుకొని .రెండవ ఏటా అడుగుపెట్టిన ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా గూడూరు గ్రామంలోని మొట్ట మొదటి గురు పీఠం. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ సాయి భగవానుడు నిష్పక్షపాతి. శ్రీ సాయినాథునికి వ్యక్తుల పట్ల, వస్తువుల పట్ల ప్రత్యేక ఇష్టాయిష్టాలు లేవు. ఆనందాన్నిచ్చే పనిలో మునిగి తేలుతూ నిరంతరం ముందుకు సాగే ప్రయత్నం చేసే వారిని బాబా వెన్నంటి ఉంటారు. ఆధ్యాత్మిక ప్రగతి సాధించాలన్నా, జీవితంలో పురోగతి ఉండాలన్నా బద్ధకమనే అవలక్షణాన్ని వదులుకోవాలని శ్రీ సాయి ఉద్భోధించేవారు.జీవ పరిణామ సూత్రం ప్రకారం ప్రతి జీవీ కష్టనష్టాలను ఎదుర్కొంటూ, నిరంతర కృషితో ముందుకు సాగాల్సిందే! ఎవరో వచ్చి చేయందిస్తారని, కూర్చున్న చోటే కదలక మెదలక ఉండి పోయే వారికి మనుగడ ఉండదు. అలాంటి వారిని దేవుడు కూడా క్షమించడు.శ్రీకృష్ణుడైనా, శ్రీ సాయిబాబా అయినా పనినే దైవంగా భావించమన్నారు. దానిని నిర్లక్ష్యం చేసి బద్ధకించే వారి జీవనం మందగిస్తుంది. లెండీ వనంలో పూలమొక్కలకు నీళ్లుపోయడం, షిరిడీ వీధుల్లో భిక్షాటన చేయడం. యోగ సాధన.ఈ పనులన్నీ శ్రీ సాయి దేహాన్ని చాలించే వరకు క్రమం తప్పకుండా నిర్వర్తించారు. నిజానికి బాబా కనుసైగ చేస్తే చాలు.చిటికెలో సేవలందించడానికి ఎందరో సిద్ధంగా ఉండే వారు. కానీ, 'పని' పరమార్థాన్ని చాటడానికి శ్రీసాయి చివరి వరకు తన పనులు తానే చేసుకున్నారు. మనము ఆయన ఆశీస్సులతో ముందుకెళ్లాలని వివరించారు.

# రూ.7 లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు





**ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి.**

**,వికారాబాద్ జిల్లా( వూదయం )**

జులై 3,పరిగి నియోజకవర్గంలోని పూడూరు మండలం, మిట్టకంకల్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజే టిఎస్ ఎ యు ) ఆధ్వర్యంలోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టీఆర్ వికె ), పరిగి, వ్యవసాయ పరిశోధనా స్థానం (ఎ ఆర్ ఎస్ ), తాండూరు మరియు ఐసీఏఆర్-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఓ ఆర్ ), రాజేంద్రనగర్, హైదరాబాద్ సంయుక్తంగా అమలు చేస్తున్న ఎస్సీ సబ్ ప్లాన్ (2025-26) కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పూడూరు మండలం, మిట్టకంకల్ గ్రామంలో 60 మంది ఎస్సీ రైతులకు సుమారు రూ.7 లక్షల విలువైన వ్యవసాయ పనిముట్లు, పంట సంరక్షణ ఇన్‌పుట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమానికి పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఆధునిక వ్యవసాయ యంత్రాలు, శాస్త్రీయ సాంకేతికతలను వినియోగించి సాగు వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం, వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిశోధనా సంస్థలు సమిష్టిగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఐసీఏఆర్-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఓ ఆర్ ) డైరెక్టర్ డాక్టర్ ఆర్. కె. మాథుర్ మాట్లాడుతూ, పరిశోధన ఫలితాలను రైతుల క్షేత్రస్థాయికి చేర్చడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడం సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (టీఆర్ వికే ), పరిగి సమన్వయకర్త డాక్టర్ టి. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 60 మంది ఎస్సీ రైతులకు మొత్తం రూ.7 లక్షల విలువైన స్ప్రేయర్లు, సికెటర్లు , స్పేడ్లు, వేపనూనె, డైమిథోయేట్, వేపపిండి,టార్పాలిన్లు మరియు కమ్యూనిటీ ఆధారిత సీడ్ డ్రిల్ వంటి వ్యవసాయ పనిముట్లు, పంట సంరక్షణ ఇన్‌పుట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ పరికరాలు రైతుల సాగు వ్యయాన్ని తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడంలో దోహదపడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్, మిట్టకంకల్ గ్రామ సర్పంచ్ గోపాల్, ఉప సర్పంచ్ బంధయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం లబ్ధిదారులైన రైతులు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం , తాండూరు, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, పరిగి, ఐసీఏఆర్-భారతీయ నూనెగింజల పరిశోధనా సంస్థ , రాజేంద్రనగర్ మరియు వ్యవసాయ శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి రైతు సంక్షేమ కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- **కాంగ్రెస్ పార్టీ నారాయణపేట పట్టణ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్**

**నారాయణపేట జులై 2**
**(వుదయం ప్రతినిధి)**



రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా నిధులను సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి, నారాయణపేట శాసనసభ్యులు చిట్టెం పర్ణికా రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కుంభం శివకుమార్ రెడ్డికి నారాయణపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ తరపున పట్టణ అధ్యక్షుడు కర్రె వెంకటేష్‌గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అమలు చేస్తున్న రైతు భరోసా పథకం రైతులకు ఆర్థిక అండగా నిలుస్తోందనీ, ఈ నిధులు సకాలంలో అందడంతో రైతులు వ్యవసాయ పనులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనసాగించ గలుగుతున్నారని ఆయన పేర్కొన్నారు. నారాయణపేటలోని ప్రతీ రైతుకు కూడా ఈనెల 15 తేదీ లోపు రైతు భరోసా నిధులు ఖాతాలలో జమ చేస్తారనీ, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంకటేష్‌గౌడ్ తెలిపారు. రైతుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి నారాయణపేట ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని వెంకటేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం దరఖాస్తుల గడువు పొడిగింపు

- **జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి డి. వెంకటేశ్వరరావు**

**సంగారెడ్డి, జులై 2:--వుదయం.**

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న పేద మైనారిటీ విద్యార్థుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న *ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకం (స్ప్రింగ్ సెషన్-2026)*కు దరఖాస్తు చేసుకునే గడువును జులై 15, 2026 సాయంత్రం 5.00 గంటల వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి డి. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ప్రభుత్వం ఎంపిక చేసిన విదేశీ విశ్వవిద్యాలయాల్లో 2026 జనవరి 1 నుంచి జూన్ 30 మధ్యకాలంలో అడ్మిషన్ పొందిన వారు అయి ఉండాలని ఆయన పేర్కొన్నారు.అర్హత, ఆసక్తి గల మైనారిటీ విద్యార్థులు జూలై 15, 2026 సాయంత్రం 5.00 గంటలలోపు అధికారిక వెబ్‌సైట్ www.telanganaepass.cgg.gov.inద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు,అర్హత ప్రమాణాలు, విద్యార్హతలు, దరఖాస్తు చేసుకోవడానికి అర్హత కలిగిన దేశాల జాబితా, అభ్యర్థుల ఎంపిక విధానం తదితర పూర్తి వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు. అర్హులైన మైనారిటీ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ముందుకు రావాలని జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి డి. వెంకటేశ్వరరావు సూచించారు.

# ప్లాస్టిక్ మల్చింగ్ షీట్లతో అధిక దిగుబడులు

- **రైతులు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్**

**వికారాబాద్ జులై 2**
**(వుదయం బ్యూరో )**





వ్యవసాయంలో నీటి పొదుపు, కలుపు నివారణ, నాణ్యమైన అధిక దిగుబడుల సాధనకు ప్లాస్టిక్ మల్చింగ్ షీట్లు ఎంతో ఉపయోగకరమని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్ తెలిపారు. రైతులు ఈ సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకొని ప్రభుత్వ రాయితీని పొందాలని ఆయన సూచించారు.మొక్కల చుట్టూ ఉన్న నేల భాగాన్ని ప్లాస్టిక్ షీట్‌తో కప్పే విధానాన్ని మల్చింగ్ అంటారు. ఈ పద్ధతిని అనుసరించడం వల్ల సూర్యరశ్మి నేరుగా కలుపు మొక్కలకు అందకపోవడంతో సుమారు 85 శాతం వరకు కలుపు నివారణ జరుగుతుంది. దీంతో కలుపు మందుల వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుంది. మల్చింగ్ షీట్ల వినియోగంతో నేలలో తేమ ఎక్కువ కాలం నిల్వ ఉండి 30-40 శాతం వరకు నీటి ఆదా అవుతుంది. దీనిని బిందు సేద్యంతో కలిపి ఉపయోగిస్తే అదనంగా మరో 20 శాతం వరకు నీటిని ఆదా చేయవచ్చు. ఫలితంగా పంటలకు అవసరమయ్యే 2-3 నీటి తడులు తగ్గుతాయి.వర్షపు నీరు లేదా సాగునీరు నేరుగా నేలపై పడకుండా ఉండటంతో నేల కోత తగ్గి భూసారం సంరక్షించబడుతుంది. అలాగే నేల ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉండి సూక్ష్మజీవుల కార్యకలాపాలు మెరుగుపడి వేర్ల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. దీనివల్ల మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహించి ఆరోగ్యంగా పెరుగుతాయి.మల్చింగ్ షీట్లపై పడిన సూర్యరశ్మి పరావర్తనం కావడంతో ఆకుల అడుగు భాగంలో ఉండే రసం పీల్చే పురుగుల ప్రభావం తగ్గి, వైరస్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణలో ఉంటుంది. దీంతో సస్యరక్షణ ఖర్చు కూడా తగ్గుతుంది. డ్రిప్ సేద్యంతో కలిపి మల్చింగ్‌ను వినియోగించడం వల్ల ఎరువులు, నీరు నేరుగా మొక్కల వేర్లకు చేరి వృథా కాకుండా ఉంటుంది. భూసార పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగంతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చు.మల్చింగ్ పద్ధతి ద్వారా పంటలకు అనుకూల సూక్ష్మ వాతావరణం ఏర్పడి 20 నుంచి 50 శాతం వరకు అధిక దిగుబడులు రావడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తి లభిస్తుందని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వికారాబాద్ జిల్లాకు 952 ఎకరాల ప్లాస్టిక్ మల్చింగ్ లక్ష్యాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ప్రభుత్వం రాయితీ అందజేయనుంది. రైతులు భూమి పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతో సమీప ఉద్యాన శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన & పట్టు పరిశ్రమల అధికారి ఎం.ఏ. సత్తార్ కోరారు.

# ఐఎంఎస్ సంస్కృతి లో 'షీ' టీమ్ అవగాహన




**నల్గొండ, జులై 2:** నల్గొండ పట్టణంలోని డీవీకే రోడ్‌లో ఉన్న ఐఎంఎస్ సంస్కృతి హైస్కూల్‌లో గురువారం నల్గొండ జిల్లా 'షీ' టీమ్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి బాలికల భద్రత, ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. రమేష్ ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిస కావడంతో కలిగే దుష్పరిణామాలను వివరించి, మొబైల్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కృష్ణారెడ్డి మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) గురించి వివరించి, అనుమానాస్పద వ్యక్తులు, సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కాగా విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అలక జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత, సామాజిక చైతన్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు అవసరమని అన్నారు. కాగా విలువైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన నల్గొండ జిల్లా'షీ' టీమ్ సభ్యులకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ చక్ర యంత్ర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న



- **ఎమ్మెల్యే విజయుడు**

**అలంపూర్, జులై 02**
**(వుదయం కరస్పాండెంట్):**

ఐదోవ శక్తి పీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్యే విజయుడు దర్శించుకున్నారు. అనంతరం శ్రీ జోగులాంబ దేవి ఆలయంలో శ్రీ చక్ర యంత్ర ప్రతిష్ఠాపన కార్యక్రమం శృంగేరి శారద పీఠాధిస్వరులైన జగద్గురు శంకరాచార్య శ్రీ శ్రీ భారతి తీర్థం మహా సన్నిధానం వారి అనుగ్రహంతో శ్రీ శ్రీ విధుశేఖర భారతి సన్నిధానం వారి అమృత హస్తముల చేత కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, పూజారులు మరియు బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో 90.99 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తి

- **జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్**

**గద్వాల,జులై 02**
**(వుదయం బ్యూరో):**



జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 90.99 శాతం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ పూర్తయిందని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి, సరైన వివరాలతో నింపి సంబంధిత బీఎల్‌వోలకు తిరిగి అందించేలా ప్రజలను చైతన్యపరచాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి,ఓటరు జాబితా పారదర్శకంగా రూపొందేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. జూన్ 25వ తేదీ నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని తెలిపారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసి,సెప్టెంబర్ 28 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించి, వాటి పరిశీలన అనంతరం అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం అధికారి మంజుల, గద్వాల తహసిల్దార్ హరికృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జోగులాంబ ఆలయంలో శ్రీచక్ర యంత్ర ప్రాణ ప్రతిష్ఠ



**శృంగేరి పీఠాధిపతి చేతుల మీదుగా ఘనంగా నిర్వహణ**

**అలంపూర్ జులై 02**
**(వుదయం కరస్పాండెంట్)**

దేశంలోని ప్రముఖ శక్తిపీఠాలలో ఒకటైన అలంపూర్ శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం మరో విశిష్ట ఘట్టానికి వేదికైంది. దేవీశక్తి స్వరూపంగా భావించే శ్రీచక్ర యంత్ర ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం వంద మందికి పైగా వేదపండితుల వేద ఘోషల నడుమ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనల మేరకు జోగులాంబ అమ్మవారి ఆలయంలో శ్రీచక్ర యంత్రాన్ని ప్రతిష్ఠించేందుకు ఎపిటోమ్ ప్రాజెక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి శృంగేరి శ్రీ శారదా పీఠాధిపతి శ్రీశ్రీ విధుశేఖర భారతీ సన్నిధానం స్వామీజీ జోగులాంబ ఆలయానికి విచ్చేయగా, దేవస్థానం ఈఓ దీప్తి, వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ అధికారులు, వేదపండితులు, ఎపిటోమ్ ప్రాజెక్ట్స్ ఎండీ జైపాల్ కాంత ఆధ్వర్యంలో శ్రీచక్ర యంత్రాన్ని అమ్మవారి గర్భగుడిలోకి చేర్చారు. సింహలగ్న సుముహూర్తంలో ఉదయం 10 గంటలకు శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీ విధుశేఖర భారతీ సన్నిధానం స్వామీజీ చేతుల మీదుగా తెలంగాణ దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, దేవస్థానం ఈఓ దీప్తి, ఎపిటోమ్ సంస్థ ఎండీ జైపాల్ కాంత, శ్రీవిద్య దంపతులు, వేదపండితుల సమక్షంలో శ్రీచక్ర యంత్రానికి ప్రాణ ప్రతిష్ఠ నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, శ్రీచక్రారాధన ద్వారా మనోనిగ్రహం, ఏకాగ్రత, ఆత్మీయ ప్రశాంతత కలుగుతాయని పేర్కొన్నారు. జోగులాంబ ఆలయంలో శ్రీచక్ర ప్రతిష్ఠకు సహకరించే అవకాశం కల్పించినందుకు తెలంగాణ ప్రభుత్వం, దేవాదాయ శాఖకు ఎపిటోమ్ ప్రాజెక్ట్స్ ఎండీ దంపతులు జైపాల్ కాంత, శ్రీవిద్యలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవ తన పూర్వజన్మ సుకృత ఫలమని పేర్కొంటూ, భవిష్యత్తులోనూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదయ శాఖ స్థపతి వల్లి నాయగం, ధార్మిక అడ్వైజర్ గోవింద హరి పాల్గొన్నారు. శాక్తేయ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన యంత్రంగా భావించే శ్రీచక్రాన్ని "యంత్రరాజం"గా పిలుస్తారు. శ్రీలలితా త్రిపురసుందరి దేవి సూక్ష్మ స్వరూపంగా పరిగణించే ఈ యంత్ర ప్రతిష్ఠ వల్ల ఆలయంలో సానుకూల ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులకు శుభఫలితాలు కలుగుతాయని శాస్త్రాలు పేర్కొంటున్నాయి.

# యూరియా అక్రమ విక్రయాలపై ఉక్కుపాదం: సిద్దిపేట కలెక్టర్ హెచ్చరిక

- **చేర్యాల డీలర్ అరెస్ట్, లైసెన్స్ రద్దు.. ఇద్దరు హోల్‌సేల్ డీలర్ల లైసెన్సులు కూడా కట్**
- **విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఏఓ సస్పెన్షన్!**

**సిద్దిపేట, జులై 02 (వుదయం బ్యూరో)**



జిల్లాలో రైతాంగానికి అందించే యూరియా పంపిణీలో ఎలాంటి అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు. చేర్యాల మండలంలో గురువారం చోటుచేసుకున్న యూరియా అక్రమ విక్రయాల నేపథ్యంలో ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ, తప్పు చేసిన వారిపై తీసుకున్న శాఖాపరమైన, చట్టపరమైన చర్యల వివరాలను వెల్లడించారు. ఇటీవల చేర్యాల మండలంలోని 'శ్రీసాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్'లో యూరియా సరఫరాలో అక్రమాలు జరిగినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. దీనిపై జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా తక్షణమే విచారణ జరిపించారు. ప్రాథమిక విచారణలో షాప్ నిర్వాహకుడు సందీప్ రెడ్డి.. హోల్‌సేల్ డీలర్ల నుండి ఈపాస్ (ePoS) మిషన్‌ద్వారా 6,429 బ్యాగుల యూరియాను తీసుకున్నట్లు తేలింది. అయితే, దాన్ని సిస్టమ్‌లో కన్ఫర్మేషన్ చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా రైతుల ఆధార్ కార్డుల ఆధారంగా వాళ్లే కొనుగోలు చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు నిర్ధారణ అయ్యింది.ప్రభుత్వ సబ్సిడీ యూరియాను దుర్వినియోగం చేసినందుకు గాను సందీప్ రెడ్డిపై కేసు నమోదు చేయగా, పోలీసులు అతడిని వెంటనే అరెస్ట్ చేశారు. అలాగే, వ్యవసాయ శాఖ అతని ఫెర్టిలైజర్ లైసెన్సును రద్దు చేసింది.చేర్యాల డీలర్‌కు యూరియా సరఫరా చేసిన సిద్దిపేట అర్బన్ మండలంలోని 'శ్రీఆంజనేయ ఫర్టిలైజర్స్, 'శ్రీగణేష్ ట్రేడర్స్' హోల్‌సేల్ షాపులకు కూడా ఈ వ్యవహారంలో సంబంధం ఉన్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. దీంతో వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఈ రెండు హోల్‌సేల్ షాపుల లైసెన్సులను తక్షణమే రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలో ఇంత పెద్ద ఎత్తున యూరియా డైవర్షన్, అక్రమాలు జరుగుతున్నా పర్యవేక్షణలో ఘోరంగా విఫలమైన చేర్యాల మండల వ్యవసాయ అధికారి (AO) భోగేశ్వర్ స్వామిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఆయన్ను సర్వీసు నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కుంభకోణంలో ప్రమేయం ఉన్న మిగతా వారిపై కూడా విచారణ జరుపుతున్నామని, తేలితే ఎవరినీ వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందించే యూరియాను పక్కదారి పట్టిస్తే ఊరుకునేది లేదు. ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ (అవసర వస్తువుల చట్టం) ప్రకారం అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకునే పూర్తి అధికారం ప్రభుత్వానికి ఉంది. జిల్లాలో ఎక్కడైనా యూరియా అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ దందా కనిపిస్తే కఠినంగా అణచివేస్తాం అని కలెక్టర్ కె. హైమావతి హెచ్చరించారు.



# ధర్మపురిలో అర్ధరాత్రి దొంగతనం

- **రెండు తులాల బంగారం, పది తులాల వెండి మాయం**

**ధర్మపురి,జులై 02**
**(వుదయం ప్రతినిధి):**



ధర్మపురి పట్టణంలో బుధవారం అర్ధరాత్రి ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. యజమానులు ఇంట్లోనే నిద్రిస్తున్న సమయంలో దుండగు లు లోపలికి చొరబడి పగటిదొం గతనానికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి ఇంటి యజమానులు భవ నంపై ఉన్న గదిలో నిద్రిస్తున్నారు. ఇదే సమయాన్ని అదనుగా చేసు కున్న గుర్తుతెలియని దుండగులు పైకప్పు మార్గం గుండా కింది అం తస్తులోకి ప్రవేశించారు.అక్కడ తాళం వేసి ఉన్న ఒక గది తలు పులను పగలగొట్టారు. అనంతరం గదిలోని కబోర్డ్‌ను తెరిచి, అందు లో దాచి ఉంచిన విలువైన ఆభరణాలను దోచుకెళ్లారు.గురువారం ఉదయం నిద్రలేచిన గృహస్థులు కిందికి వచ్చి చూడగా గది తాళా లు పగిలి ఉండటం గమనించి దిగ్భ్రాంతికి గురయ్యారు. బాధి తురాలిని విచారించగా సుమారు రెండు తులాల బంగారు గొలుసు, పది తులాల వెండి పట్టీలు చోరీకి గురైనట్లు పోలీసులకు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జి. మహేష్ తెలిపారు. క్లూస్ టీమ్ సహాయంతో ఘటనా స్థలంలో ఆధారాలు సేకరిస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీ

- **బాయ్స్, గర్ల్స్‌కు ఉపాధి అవకాశం**
- **ఆకర్షణీయమైన వేతనంతో వెంటనే నియామకాలు**
- **జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

**గద్వాల జులై 02 (వుదయం బ్యూరో)**



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో జిల్లా కేంద్రంలోని పోలీస్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు బాయ్స్, గర్ల్స్ కు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పెట్రోల్ బంక్ సిబ్బందిగా పనిచేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెంటనే సంప్రదించవచ్చు. ఎంపికైన వారికి నెలకు ఆకర్షణీయమైన వేతనం అందించబడుతుంది. క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని ఏ.ఆర్. హెడ్‌క్వార్టర్స్‌లో ఎమ్.టి. సెక్షన్ ఆర్.ఐ. వెంకటేష్ ని సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 8712670281

# ఎస్ఐఆర్ ప్రత్యేక పరిశీలన మెదక్ ఆర్డీఓ రమాదేవి

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల కేంద్రంతో పాటు నందిగామ గ్రామంలో చేపడుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని మెదక్ ఆర్‌డీఓ రమాదేవి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడి కార్యక్రమం అమలు తీరును తెలుసుకున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఫారాలను అర్హులైన ఓటర్లకు అందజేసి, వాటిని పూర్తి చేయించేందుకు అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, కార్యదర్శి యాదవ లక్ష్మి, బిఎల్వోలు, పాల్గొన్నారు

# చక్కని ఆరోగ్యం

## ఎముకల ఆరోగ్యం కోసం క్యాల్షియం మాత్రమే కాదు.. ఇవి కూడా దోహదం చేస్తాయి..



ఎముకల ఆరోగ్యం వయసు పెరిగే కొద్దీ మాత్రమే ప్రభావితమవుతుందని చాలామంది భావిస్తారు. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజువారీ జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ వంటి అంశాలు కూడా ఎముకల బలంపై కీలక ప్రభావం చూపుతాయి. ప్రతిరోజూ పాటించే కొన్ని మంచి అలవాట్లు ఎముకల సాంద్రతను పెంచి, భవిష్యత్తులో ఎముకలు బలహీనపడే ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. విటమిన్ డి శరీరంలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాల శోషణకు ఎంతో అవసరం. ఈ రెండు ఖనిజాలు ఎముకల నిర్మాణం, దృఢత్వానికి కీలకం. విటమిన్ డి లోపిస్తే రక్తంలో కాల్షియం స్థాయిని నిలబెట్టేందుకు శరీరం ఎముకల్లోని కాల్షియాన్ని ఉపయోగించడం ప్రారంభిస్తుంది. దీంతో కాలక్రమేణా ఎముకలు బలహీనపడే అవకాశం ఉంటుంది. అందువల్ల తగినంత సూర్యరశ్మి పొందడం, అవసరమైనప్పుడు విటమిన్ డి ఉన్న ఆహారం లేదా వైద్యుల సూచన మేరకు సప్లిమెంట్లు తీసుకోవడం మంచిది. రెసిస్టెన్స్ ట్రైనింగ్ లేదా బరువులతో చేసే వ్యాయామాలు ఎముకలకు అవసరమైన ఒత్తిడిని కలిగించి వాటిని మరింత బలంగా మారేలా ప్రోత్సహిస్తాయి. ఈ తరహా వ్యాయామాలు ముఖ్యంగా నడుము, తుంటి భాగంలోని ఎముకల సాంద్రతను కాపాడటంలో లేదా మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ప్రోటీన్ కూడా ఎముకల ఆరోగ్యానికి కీలక పోషకం. ఎముకల నిర్మాణంలో ముఖ్యమైన కొలాజెన్ అనే ప్రోటీన్ అధికంగా ఉంటుంది. అంతేకాకుండా ప్రోటీన్ కండరాల బలాన్ని కాపాడి, ఎముకలపై అవసరమైన శారీరక ఒత్తిడి ఏర్పడేలా చేస్తుంది. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవడం అవసరం. కాల్షియం ఎముకలకు బలం, దృఢత్వాన్ని ఇచ్చే ప్రధాన ఖనిజం. ఆహారం ద్వారా తగినంత కాల్షియం అందకపోతే శరీరం ఎముకల్లో నిల్వ ఉన్న కాల్షియాన్ని ఉపయోగించుకోవడం ప్రారంభిస్తుంది. ఇది దీర్ఘకాలంలో ఎముకల బలాన్ని తగ్గించే ప్రమాదం కలిగిస్తుంది. అందువల్ల పాలు, పెరుగు, పనీర్, ఆకుకూరలు, నువ్వులు వంటి కాల్షియం అధికంగా ఉండే ఆహారాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి. రోజంతా చురుకుగా ఉండటం కూడా ఎముకల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరం. నడక, మెట్లు ఎక్కడం, నిలబడి పనులు చేయడం, ఇంటి సరుకులు మోయడం వంటి సాధారణ బరువు మోయించే కార్యకలాపాలు ఎముకలపై సహజ ఒత్తిడిని కలిగించి వాటి సాంద్రతను నిలబెట్టడంలో సహాయపడతాయి. అలాగే ఇవి శరీర సమతుల్యతను, కండరాల బలాన్ని పెంచి పడిపోవడం వల్ల ఎముకలు విరిగే ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి. ఎముకలు బలంగా ఉండాలంటే కేవలం కాల్షియం ట్యాబ్లెట్లను తీసుకోవడం మాత్రమే సరిపోదు. తగినంత విటమిన్ డి, కాల్షియం, ప్రోటీన్ ఉన్న ఆహారం, రెసిస్టెన్స్ వ్యాయామాలు, రోజువారీ శారీరక చురుకుదనం వంటి అలవాట్లను పాటిస్తే ఎముకల ఆరోగ్యాన్ని దీర్ఘకాలం పాటు కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## కాఫీని సేవిస్తే మైగ్రేన్ తగ్గుతుందా, పెరుగుతుందా..

ఆధునిక జీవనశైలిలో మైగ్రేన్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. మైగ్రేన్ తలనొప్పి వచ్చినప్పుడు కాఫీ తాగితే ఉపశమనం లభిస్తుందని కొందరు చెబుతుంటే, మరికొందరు మాత్రం కాఫీనే మైగ్రేన్‌కు కారణమవుతుందని భావిస్తారు. దీంతో కాఫీ నిజంగా మైగ్రేన్‌కు మేలు చేస్తుందా? లేక హాని చేస్తుందా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం దీనికి ఒకే సమాధానం ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి కాఫీ ప్రభావం మారుతుంది. కాఫీలో ఉండే కెఫీన్ మెదడులోని అడెనోసిన్ రిసెప్టర్లను నిరోధించి రక్తనాళాలు కుచించుకునేలా చేస్తుంది. మైగ్రేన్ సమయంలో మెదడులోని రక్తనాళాలు విస్తరించడం వల్ల నొప్పి పెరుగుతుంది. అలాంటి సమయంలో కెఫీన్ రక్తనాళాలను మళ్లీ కుచించడంలో సహాయపడటంతో కొందరిలో తలనొప్పి తగ్గే అవకాశం ఉంటుంది. అందుకే కొన్ని తలనొప్పి నివారణ మందుల్లో కూడా కెఫీన్‌ను ఉపయోగిస్తారు. అయితే ప్రతి మైగ్రేన్ బాధితుడికి కాఫీ ఒకే విధంగా పనిచేయదు. కొందరిలో కాఫీ తాగిన వెంటనే మైగ్రేన్ దాడి ప్రారంభమయ్యే అవకాశం ఉంటుంది.



అలాంటి వారు కాఫీని దూరంగా ఉంచడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రతిరోజూ ఎక్కువగా కాఫీ తాగే వారు ఒక్కసారిగా కాఫీ తగ్గిస్తే లేదా పూర్తిగా మానేస్తే కూడా తలనొప్పి వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని కెఫీన్ ఉపసంహరణ తలనొప్పి అంటారు. అంటే కాఫీ తాగడం వల్ల కాదు, ఒక్కసారిగా తాగడం ఆపేయడం వల్ల కూడా తల నొప్పి వస్తుంది. నిపుణుల సూచనల ప్రకారం, కాఫీ తాగిన తర్వాత మైగ్రేన్ వస్తే దానిని నివారించడం ఉత్తమం. అయితే కాఫీ తాగని రోజుల్లో మాత్రమే తలనొప్పి వస్తే అది కెఫీన్ ఉపసంహరణ ప్రభావం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కసారిగా కాఫీ మానేయకుండా క్రమంగా తగ్గించడం మంచిది. రోజూ కాఫీ తాగే వారు పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల కాఫీని సమయానికి తాగడం సాధారణంగా సురక్షితంగా భావిస్తారు. అయితే రోజుకు మూడు నుంచి నాలుగు కప్పులకు మించి కాఫీ తాగే అలవాటు ఉంటే, తర్వాత దానిని తగ్గించినప్పుడు ఉపసంహరణ తలనొప్పులు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మైగ్రేన్ విషయంలో కాఫీ కొందరికి ఉపశమనం ఇస్తుంది, మరికొందరికి సమస్యను పెంచుతుంది. కాబట్టి కాఫీ ప్రభావాన్ని గమనిస్తూ, మితంగా తీసుకోవడం, ఒక్కసారిగా మానేయకుండా అలవాట్లలో మార్పులు చేయడం ద్వారా మైగ్రేన్‌ను మెరుగ్గా నియంత్రించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

## ఆరోగ్యానికి నల్ల ద్రాక్ష, నువ్వులు!



నలుపు, నీలం.. రంగుల్లో ఉండే కొన్ని పదార్థాలను బ్లాక్ ఫుడ్స్ అంటారు. వీటివల్ల పలు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. నల్ల ద్రాక్ష, నల్ల నువ్వులు ఇదే కోవకు చెందుతాయి. ఈ క్రమంలో వీటి వల్ల కలిగే కొన్ని ప్రయోజనాల గురించి తెలుసుకుందాం.. నల్ల ద్రాక్ష పండ్లలో విటమిన్ 'సి', విటమిన్ 'బి6', ఐరన్, మెగ్నీషియం.. వంటి పోషకాలెన్నో నిండి ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ పండ్లలో కొవ్వులు చాలా తక్కువగా ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునే వారు, గుండె జబ్బులున్న వారు వీటిని మితంగా తీసుకోవచ్చు. వీటిని నేరుగానైనా తినచ్చు.. లేదంటే సలాడ్స్, స్మూతీస్, జామ్స్.. రూపంలోనైనా ఆహారంలో చేర్చుకోవచ్చంటున్నారు నిపుణులు.

నల్ల నువ్వులతో లడ్డూలు తయారుచేసుకోవడం, సలాడ్స్‌లో గార్నిష్ కోసం వాడడం, స్మూతీస్ తయారీలో భాగం చేయడం.. ఇలా నల్ల నువ్వులు ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. రోజూ తగిన మోతాదులో వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుందని కొన్ని అధ్యయనాల్లో వెల్లడైంది. నల్ల నువ్వుల్లో విటమిన్ 'బి', జింక్, మెగ్నీషియం, కాపర్.. మొదలైనవి అధికంగా ఉంటాయి. ఇవి పలు ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు. చర్మ ఆరోగ్యం దెబ్బతినకుండా ఉండాలన్నా, జుట్టు ఒత్తుగా పెరగాలన్నా నల్ల నువ్వుల్ని ఆహారంలో చేర్చుకోవడంతో పాటు దీంతో తయారుచేసిన నూనెను కూడా ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు.

## మెరిపించే మాచా టీ?

అందంగా కనిపించడానికి రకరకాల క్రీములు వాడేస్తాం. మరెన్నో ప్రయోగాలూ చేస్తాం. కానీ, అవేవీ ఈ మాచా టీ ఇచ్చే మెరుపుని ఇవ్వలేవంటున్నారు జపనీస్ మహిళలు. సౌందర్య పరిరక్షణకోసం వందల సంవత్సరాలుగా దీన్ని వాడిన అనుభవంతోనే ఈ విషయం చెబుతున్నారట. జపాన్, చైనా సంస్కృతుల్లో భాగమైన దీని ప్రయోజనాల గురించి పలు శాస్త్రీయ పరిశోధనలూ నిర్ధరించాయి. మాచాలో ఉండే శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఇది ముడతలను తగ్గించి చర్మాన్ని టైట్‌గా ఉంచడమే కాకుండా, మొటిమలను కలిగించే బ్యాక్టీరియాను సమర్థంగా ఎదుర్కొంటుంది. ఇందులోని విటమిన్–ఇ, బి2లు... చర్మానికి సహజమైన మెరుపును ఇస్తాయి. ఇక, ఈ ఆకుల్లో క్లోరోఫిల్ అధికంగా ఉండటం వల్ల, సహజ డీ టాక్సిఫయర్‌గా పనిచేసి, చర్మ రంధ్రాల్లోని మలినాలను తొలగించి చర్మాన్ని లోతుగా శుభ్రపరుస్తుంది. అంతేనా, ఎండ వల్ల వచ్చే మంట, ఎరుపుదనాన్ని తగ్గించడంలో ఇది అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తుంది. మరి ఇంతకీ దీన్ని ఎలా వాడాలనేదేగా సందేహం మీ చర్మ రకానికి అనుగుణంగా (జిడ్డు చర్మం కోసం పెరుగుతో, పొడి చర్మం కోసం కొబ్బరి నూనెతో) మాచా ఫేస్ ప్యాక్ తయారుచేసుకుని వేసుకోవచ్చు.



## ఇవీ మాయిశ్చరైజర్లే!

చర్మం పొడిబారినప్పుడు బయట దొరికే వాటికి బదులు.. ఇంట్లోనే లభించే కొన్ని సహజసిద్ధమైన పదార్థాలను మాయిశ్చరైజర్లుగా వాడుకోవచ్చంటున్నారు నిపుణులు. చర్మం రోజంతా తేమగా, తాజాగా ఉండాలంటే విటమిన్ 'ఇ' నూనెను వాడమంటున్నారు నిపుణులు. ఇది చర్మంపై సులువుగా పరచుకోవడంతో పాటు చర్మం లోపలి పొరల్లోకి బాగా ఇంకుతుందట. యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేసే ఈ నూనె.. ఎండ వల్ల కమిలిన చర్మానికీ చక్కటి పరిష్కారం! దీంతో పాటు కొబ్బరి నూనె, ఆలివ్ నూనె, ఆర్గన్ ఆయిల్.. వంటివి కూడా సహజసిద్ధమైన మాయిశ్చరైజర్లుగా పనిచేస్తాయని చెబుతున్నారు నిపుణులు. పొడిబారిన చర్మానికి, పెదాలకు తేమనందించడంలో షియా బటర్ చక్కగా పని చేస్తుంది. ఇందులోని ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని పునరుత్తేజితం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయంటున్నారు నిపుణులు. కలబంద గుజ్జులో 'ఎ', 'సి', 'ఇ'.. వంటి విటమిన్లు ఉంటాయి. ఇవి చర్మంపై ఏర్పడిన ర్యాషెస్‌ను తగ్గించడంతో పాటు ఎక్కువ సమయం పాటు చర్మాన్ని తేమగా ఉంచుతాయని చెబుతున్నారు నిపుణులు.



## ఆరోగ్యంగా పోషకాహారం ముఖ్యమే..

ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో మందులతోపాటు ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా కూరగాయల్లో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు శరీరానికి అవసరమైన పోషకాలను అందించి అనేక ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. కొన్ని కూరగాయలను క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి వంటి అంశాలకు మేలు జరుగుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయే ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు కాలీ ఫ్లవర్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో ఉండే ఇండోల్స్, గ్లూకోసినోలేట్స్ వంటి సమ్మేళనాలు కాలేయం సహజంగా వ్యర్థాలను తొలగించడంలో తోడ్పడి, కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. రక్తపోటు ఉన్నవారికి బీట్‌రూట్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో ఉండే సహజ నైట్రేట్లు శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి రక్తనాళాలను విస్తరించడంలో సహాయపడతాయి. దీంతో రక్త ప్రసరణ మెరుగుపడి రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నవారు కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. ఇందులో ఉండే పోలీపెప్టైడ్–పీ, కారంటిన్ వంటి సమ్మేళనాలు సహజ ఇన్సులిన్ మాదిరిగా పనిచేసి గ్లూకోజ్ నియంత్రణకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి పాలకూర మంచి ఎంపిక. ఇందులో ఐరన్‌తోపాటు ఫోలేట్ కూడా సమృద్ధిగా ఉంటుంది. ఇవి ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి అవసరం. పాలకూరతో పాటు నిమ్మరసం వంటి విటమిన్ సి అధికంగా ఉండే పదార్థాలను తీసుకుంటే ఐరన్ శోషణ మరింత మెరుగుపడుతుంది. జీర్ణక్రియ సమస్యలు ఉన్నవారికి ముల్లంగి ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం మలబద్ధకాన్ని తగ్గించి పేగుల పనితీరును మెరుగుపరుస్తుంది. అలాగే పిత్తరసం విడుదలను ప్రోత్సహించడం ద్వారా కొవ్వు జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. కంటి ఆరోగ్యానికి క్యారెట్ ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి చూపును కాపాడటంలో, కంటి ఉపరితలాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు క్యాప్సికమ్‌ను ఆహారంలో చేర్చుకోవచ్చు. ఇందులో నారింజ కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఈ పోషకం తెల్ల రక్తకణాల ఉత్పత్తిని పెంచి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు శరీరానికి సహాయపడుతుంది. చర్మం కాంతివంతంగా ఉండేందుకు తోటకూర ఉపయోగపడుతుంది. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం తో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించి చర్మానికి సహజమైన మెరుపును అందించడంలో తోడ్పడుతుంది. ఉసిరికాయను పోషకాహార నిపుణులు సూపర్‌ఫుడ్‌గా పేర్కొంటున్నారు. ఇందులో నారింజ రసం కంటే ఎన్నో రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా జుట్టు, గుండె ఆరోగ్యం, జీవక్రియకు కూడా మేలు చేస్తుంది. అయితే ఈ కూరగాయలు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ, ఇవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావని గుర్తుంచుకోవాలి.



## పానిక్ అటాక్, గుండె పోటు.. రెండింటికీ లక్షణాలు ఒకే విధంగా ఉంటాయా..

ఆందోళన, ఒత్తిడి పెరిగిన సమయంలో ఛాతిలో నొప్పి, చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు మొద్దుబారినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే చాలామంది గుండెపోటు వచ్చిందేమోనని భయపడతారు. అయితే ఇలాంటి లక్షణాలు పానిక్ అటాక్ సమయంలో కూడా కనిపిస్తాయి. దీంతో పానిక్ అటాక్ వల్ల నిజంగానే గుండెపోటు వస్తుందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యంగా ఉన్న వ్యక్తుల్లో ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల నేరుగా గుండెపోటు వచ్చే అవకాశం చాలా తక్కువ. పానిక్ అటాక్, గుండెపోటు రెండింటిలోనూ ఛాతి నొప్పి, చెమటలు పట్టడం, చేతుల్లో తిమ్మిరి లేదా మొద్దుబారిన భావన, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే ఈ రెండు పరిస్థితులను చాలామంది వేరు చేయలేకపోతారు. ఛాతి నొప్పితో అత్యవసర విభాగానికి వెళ్లే వారిలో ఇలాంటి సందేహాలు తరచూ వస్తుంటాయి. అయితే ఈ రెండు సమస్యలకు కారణాలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. గుండెపోటు సాధారణంగా గుండెకు రక్తాన్ని సరఫరా చేసే కరోనరీ ధమనుల్లో అడ్డంకి ఏర్పడడం వల్ల వస్తుంది. కానీ పానిక్ అటాక్ సమయంలో శరీరంలో ఒత్తిడి హార్మోన్లు ఒక్కసారిగా అధికంగా విడుదల కావడం వల్ల ఈ లక్షణాలు కనిపిస్తాయి. అందువల్ల లక్షణాలు ఒకేలా ఉన్నప్పటికీ, వాటి వెనుక ఉన్న కారణాలు వేర్వేరుగా ఉంటాయి. ఒక్కసారి వచ్చే పానిక్ అటాక్ వల్ల ఆరోగ్యకరమైన గుండెకు సాధారణంగా పెద్ద ప్రమాదం ఉండదు. అయితే తరచూ పానిక్ అటాక్‌లు రావడం, దీర్ఘకాలిక ఆందోళన, మానసిక ఒత్తిడి కొనసాగడం వల్ల కాలక్రమేణా గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే గుండె జబ్బులు ఉన్నవారిలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలం కొనసాగే ఒత్తిడి, ఆందోళన గుండెపై అదనపు భారం మోపి హృదయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అయినప్పటికీ ఆరోగ్యకరమైన గుండె సాధారణంగా ఒక పానిక్ అటాక్‌ను తట్టుకోగలదని నిపుణులు చెబుతున్నారు. అయితే తరచూ పానిక్ అటాక్‌లు వస్తుంటే వాటిని నిర్లక్ష్యం చేయకుండా చికిత్స తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. ఛాతి నొప్పి, చెమటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చేతులకు నొప్పి లేదా తిమ్మిరి వంటి లక్షణాలు కనిపించినప్పుడు అది పానిక్ అటాకా, గుండెపోటా అనే విషయాన్ని ఇంట్లోనే నిర్ణయించేందుకు ప్రయత్నించకూడదు. ఎందుకంటే ఈ రెండింటి మధ్య తేడాను వైద్య పరీక్షల ద్వారానే కచ్చితంగా నిర్ధారించగలుగుతారు. అందువల్ల ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం అత్యంత సురక్షితమైన మార్గమని నిపుణులు సూచిస్తున్నారు.



## యూఏఈ ఎఫ్‌టీఏ కింద బంగారం దిగుమతి లైసెన్సులకు గడువు పొడిగింపు



మనదేశంతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కింద.. పసిడి దిగుమతి చేసుకునేందుకు 2025–26లో టారిఫ్ రేట్ కోటా (టీఆర్‌క్యూ) అనుమతి పొందిన వారి లైసెన్సుల గడువును సెప్టెంబరు 30 వరకు పొడిగించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఎఫ్‌టీఏ కింద టీఆర్‌క్యూ లైసెన్స్ కలిగిన వారందరూ కలిపి ఏడాదిలో గరిష్ఠంగా 200 మెట్రిక్ టన్నుల బంగారాన్ని 1% సుంకంపైనే దిగుమతి చేసుకోవచ్చు. గడువు పొడిగింపు కోసం లైసెన్సుదారులు ప్రత్యేకంగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు – కాంపోజిషన్ ఫీజు కూడా చెల్లించనక్కరలేదని, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) ప్రకటించింది.




# ఏడాదికి రెండుసార్లే పీఎఫ్ ఉపసంహరణ

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సామాజిక భద్రత కోడ్‌లో భాగంగా ఉద్యోగుల భవిష్యనిధి పథకం–2026, ఉద్యోగుల పింఛను పథకం–2026, ఉద్యోగుల డిపాజిట్ బీమా పథకం–2026 అమల్లోకి వచ్చాయి. ఈపీఎఫ్–1952, ఈపీఎస్–1995, ఈడీఎల్ఐ–1976 స్థానాల్లో వాటిని తెస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. పూర్వ పథకాల్లో స్వల్ప మార్పులు చేపట్టింది. పీఎఫ్ నుంచి ఏడాదికి రెండుకన్నా ఎక్కువ పాక్షిక ఉపసంహరణలు చేయకుండా నిబంధనలు కఠినతరం చేసింది. పూర్వ పథకంలో అనారోగ్యం పేరిట ఎన్నిసార్లయినా పాక్షికంగా ఉపసంహరించేందుకు వీలుండేది. ఇప్పుడూ అదే నియమం ఉన్నా ఒక ఏడాదిలో గరిష్ఠంగా రెండుసార్లకే అనుమతిస్తారు. ఒక ఏడాది వేరే అవసరానికి కొంత మొత్తాన్ని తీసుకుంటే ఆ సంవత్సరం అనారోగ్యం కింద ఇంకా ఒక్కసారే ఉపసంహరించుకోగలరు. విద్య కోసం సర్వీసు మొత్తంలో పదిసార్లు తీసుకోవచ్చు. ఫ్లాట్, గృహం కొనుగోలు, గృహనిర్మాణం, ఇంటిరుణం తిరిగి చెల్లించడం, లేదా మరమ్మతుల కోసం గతంలో రెండుసార్లే అవకాశం ఉండేది. ఇక నుంచి సర్వీసులో ఐదుసార్లు ఉపసంహరించవచ్చు. ఈపీఎఫ్–2026 పథకంలో కనీస నిల్వ 25శాతాన్ని తప్పనిసరి చేసింది. పాక్షిక ఉపసంహరణ చేసే తేదీ నాటికి ఆ ఖాతాలో జమ అయిన ఉద్యోగి వాటా, యజమాని వాటా, ఆ మొత్తంపై వచ్చిన వడ్డీ.. ఈ మూడింటినీ కలిపి 25శాతం కనీస నిల్వను లెక్కిస్తారు. ఈపీఎఫ్ చందాదారుగా ఏడాది సర్వీసు కాలం పూర్తిచేసిన తరువాతే పాక్షిక ఉపసంహరణకు అవకాశం లభిస్తుంది. ఇక నుంచి 20 మందికి మించి పనిచేసే సంస్థలన్నీ ఈపీఎఫ్‌వో పరిధిలోకి వస్తాయి. ఈపీఎఫ్ ఖాతాలో యజమాని, ఉద్యోగి 12 శాతం వాటా చొప్పున జమ చేయాలి. యజమాని వాటాను ఉద్యోగుల నుంచి మినహాయించడానికి వీల్లేదు.

# 20 రోజుల్లో క్లెయిమ్ సెటిల్ చేయకుంటే 12% పెనాల్టీ




ఈపీఎఫ్ క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పీఎఫ్ విత్‌డ్రా, పెన్షన్ ఫిక్సేషన్‌కు కాలపరిమితిని నిర్దేశించింది. ఈపీఎఫ్–1952, ఈపీఎస్–1995, ఈడీఎల్ఐ–1976 స్థానాల్లో సామాజిక భద్రత కోడ్ కింద ఉద్యోగుల భవిష్యనిధి పథకం–2026, ఉద్యోగుల పింఛను పథకం–2026, ఉద్యోగుల డిపాజిట్ బీమా పథకం–2026 తీసుకొస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. అందులో ఈ నిబంధనలను పొందుపరిచింది. పీఎఫ్ విత్‌డ్రా, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్ నిర్ణయం, ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లను వేగంగా పూర్తి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఇకపై అర్హత కలిగిన క్లెయిమ్‌లను ఎలాంటి సహేతుక కారణం లేకుండా 20 రోజుల్లోగా పరిష్కరించకపోతే సంబంధిత ఈపీఎఫ్ఓ కమిషనర్‌పై 12 శాతం పెనాల్టీ విధిస్తారు. క్లెయిమ్ మొత్తంపై విధించే వడ్డీ మొత్తాన్ని సదరు అధికారి జీతం నుంచి మినహాయించి.. క్లెయిమ్ చేసిన వ్యక్తికి ఆలస్యానికి పరిహారంగా చెల్లిస్తారు. చెల్లింపుల ఆలస్యానికి పరిహారం చెల్లించే నిబంధన గత పథకాల్లోనూ ఉందని అధికార వర్గాలు తెలిపాయి. గతంలో నిర్ణయించిన వడ్డీ మొత్తాన్ని చెల్లించే నిబంధన ఉండగా.. ఇప్పుడు 12 శాతంగా నిర్ణయించినట్లు తెలిపారు. కోడ్‌ను అనుసరించి కొత్త పథకాలను నోటిఫై చేయడం మినహా ఈపీఎఫ్ఓ, ఈపీఎస్ పథకాలకు సంబంధించిన చెల్లింపుల్లో ఎలాంటి మార్పులూ చేయలేదని పేర్కొన్నారు. అలాగే, ఈపీఎఫ్ఓ సేవలు ఆన్‌లైన్‌లో నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా నిబంధనలను కేంద్రం పొందుపరిచింది. ఎంప్లాయర్లు, ఈపీఎఫ్ఓ కార్యాలయాలు, ఈపీఎఫ్ఓ నుంచి మినహాయింపు పొందిన పీఎఫ్ ట్రస్ట్‌లన్నీ.. క్లెయిమ్‌ల దాఖలు కోసం మెంబర్లకు ఆన్‌లైన్ సదుపాయాలను తప్పనిసరిగా కల్పించాల్సి ఉంటుందని కేంద్రం పేర్కొంది. ఈపీఎఫ్ నుంచి ఏడాదికి రెండుకన్నా ఎక్కువ పాక్షిక ఉపసంహరణలు చేయకుండా నిబంధనలు కఠినతరం చేసింది.

# మరిన్ని దేశాలకు యూపీఐ

విదేశాలకు వెళ్లే భారతీయులకు యూపీఐ చెల్లింపులను మరింత సులభతరం చేసే దిశగా నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కీలక అడుగు వేసింది. అంతర్జాతీయ (క్రాస్–బోర్డర్) చెల్లింపుల కోసం 'రియల్–టైమ్ ఫారిన్ ఎక్స్ఛేంజ్' సెటిల్మెంట్ అందించేందుకు హెచ్‌ఎస్‌బీసీ ఇండియాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ఎన్‌పీసీఐ బుధవారం ప్రకటించింది. ప్రస్తుతం సింగపూర్, యూఏఈ, నేపాల్, భూటాన్, మారిషస్, ఫ్రాన్స్, శ్రీలంక, ఖతార్, కంబోడియా దేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి.




నూతన సదుపాయం వల్ల, విదేశాల్లో పర్యటించే మన దేశీయులు, ఇక్కడి తమ బ్యాంకు ఖాతాల నుంచే నేరుగా భారతీయ రూపాయల్లో క్యూఆర్ కోడ్ ఆధారంగా చెల్లింపులు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. బ్యాంకింగ్ భాగస్వామిగా ఉన్న హెచ్‌ఎస్‌బీసీ ఇండియా, డైరెక్ట్ ఏపీఐ అనుసంధానం ద్వారా వాస్తవ విదేశీ మారకపు రేట్లను అందిస్తుంది. విదేశాల్లో కొనుగోళ్లు చేసే సమయంలో తాము కచ్చితంగా ఎన్ని రూపాయలు చెల్లించాల్సి ఉంటుందో వినియోగదారులకు తెలుస్తుంది. అంతర్జాతీయ వ్యాపారులు, ఆర్థిక సంస్థలు తమ స్థానిక కరెన్సీలలోనే నిధులు స్వీకరించేందుకు వీలవుతుంది. సెటిల్‌మెంట్ ప్రక్రియా సులభమవుతుంది. ఈ ఏడాది జూన్‌లో రూ.28.9 లక్షల కోట్ల విలువైన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) లావాదేవీలు చోటుచేసుకున్నాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తెలిపింది. మే నెలలో ఇవి రికార్డు గరిష్ఠమైన రూ.29.9 లక్షల కోట్లుగా నమోదైన సంగతి విదితమే. ఇదే సమయంలో లావాదేవీల సంఖ్య కూడా 2320 కోట్ల నుంచి 2272 కోట్లకు తగ్గింది.

# జూన్‌లో భారీగా చమురు దిగుమతి




మనదేశంలోకి గత నెలలో రోజుకు 4.93 మిలియన్ బ్యారెళ్ల చొప్పున ముడిచమురు దిగుమతి అయ్యింది. ఇప్పటివరకు ఒక నెలలో దిగుమతి అయిన చమురులో ఇదే అధికమని పరిశోధనా సంస్థ కెప్లర్ నివేదిక తెలిపింది. ఇందులో రష్యా నుంచే రోజుకు 2.6 మి.బ్యారెళ్ల చమురు వచ్చింది. మే నెలలో మనదేశం దిగుమతి చేసుకున్న మొత్తం ముడిచమురులో రష్యా వాటా 36.5% కాగా, జూన్‌లో ఇది 50 శాతాన్ని మించింది. మే నెలలో రష్యా నుంచి మనకు రోజుకు 2.13 మి.బ్యారెళ్ల ముడిచమురు వచ్చింది. 2022–23 నుంచి మనదేశానికి అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా రష్యా నిలిచింది. భారత రిఫైనరీ సంస్థలు ఆగస్టు తొలి అర్ధభాగం వరకు సరిపడా ముడిచమురుకు ఆర్డర్లు ఇచ్చాయని కెప్లర్ వివరించింది. అంతర్జాతీయ సరఫరాలు మెరుగు: సమీప భవిష్యత్తులో అంతర్జాతీయంగా ముడిచమురు సరఫరా బాగానే ఉంటుందని నివేదిక వివరించింది. ఆఫ్రికా, రష్యా, వెనెజువెలాతో పాటు ఒపెక్+ దేశాలు కూడా ఉత్పత్తి పెంచడం ఇందుకు కారణమని విశ్లేషించింది.

# యోనోలో ఏఐ ఆధారిత సేవలు: ఎస్‌బీఐ

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన 71వ వార్షికోత్సవం సందర్భంగా, 53 కోట్ల మంది వినియోగదారులకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డిజిటల్ సేవలను ఆవిష్కరించింది. యోనో ప్లాట్‌ఫామ్ వేదికగా ఖాతాదారుల బ్యాంకింగ్ లావాదేవీలను మరింత సులభతరం చేసేందుకు, వ్యాపారాలను బలోపేతం చేసేందుకు, ఆర్థిక, పర్యావరణ శ్రేయస్సుకు ఇవి ఉపకరిస్తాయని పేర్కొంది.

3 ఇన్ 1 అకౌంట్: కొత్త వినియోగదారులు యోనో యాప్‌లో 3 ఇన్ 1 అకౌంట్ తెరవొచ్చు. పొదుపు ఖాతాతో పాటు, ఎస్‌బీఐక్యాప్ సెక్యూరిటీస్ ద్వారా డీమ్యాట్, ట్రేడింగ్ ఖాతాలనూ ప్రారంభించొచ్చు. అర్హులైన ఖాతాదారులు తమ పొదుపు ఖాతాను కార్పొరేట్ వేతన ఖాతాగా మార్చుకోవచ్చు. వేతన ఖాతాను ఆన్‌లైన్‌లోనే అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. బ్యాంకింగ్ రంగంలో తొలిసారిగా పర్యావరణ అనుకూల విధానాన్నీ యోనోలో ప్రవేశపెట్టింది. ఖాతాదారులు తమ డిజిటల్ లావాదేవీల వల్ల, ఎంత మేరకు కర్బన ఉద్గారాలు ఆదా అయ్యాయో తెలుసుకోవచ్చు. బిజినెస్ బ్యాంకింగ్ విభాగంలో, పూర్తి స్థాయి ట్రేడ్ ఫైనాన్స్ సేవలను అనుసంధానించడం ద్వారా యోనో బిజినెస్‌లో ఇ–ట్రేడ్ సేవలను ఎస్‌బీఐ విస్తరించింది.




## టీ20ల్లో నంబర్‌వన్ బ్యాటర్ ఇషాన్



టీమ్‌ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో తొలిసారి అగ్రస్థానం సాధించాడు. అతను మరో భారత బ్యాటర్ అభిషేక్ శర్మను వెనక్కి నెట్టి నంబర్‌వన్‌గా నిలిచాడు. ఇషాన్ ఖాతాలో 876 పాయింట్లున్నాయి. అభిషేక్ 869 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అభిషేక్, ఇషాన్ కంటే ముందు భారత్ నుంచి విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్ మాత్రమే ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం సాధించారు. ఇటీవలే వైస్ కెప్టెన్సీ చేపట్టిన తిలక్ వర్మ ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానంలో ఉండగా.. కెప్టెన్సీతో పాటు జట్టులో చోటూ కోల్పోయిన సూర్యకుమార్ యాదవ్ ఎనిమిదో స్థానానికి పడిపోయాడు. బౌలర్లలో వరుణ్ చక్రవర్తి, జస్‌ప్రీత్ బుమ్రా ఒక్క స్థానం తగ్గి.. వరుసగా 3, 6 ర్యాంకుల్లో నిలిచారు. అఫ్గానిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

## భారత్–ఇంగ్లాండ్ తొలి టీ20 రద్దు..

# ఆటగాళ్ల రికార్డులివీ!



ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్ తర్వాత భారత్ మరో సిరీస్‌కు సిద్ధమైంది. ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం తొలి మ్యాచ్ బరిలోకి దిగింది. టీమ్‌ఇండియా బ్యాటింగ్ తర్వాత వర్షం రాకతో మ్యాచ్ తుడిచిపెట్టుకుపోయింది. అయితే, ఈ టీ20లో భారత్, ఇంగ్లాండ్ ఆటగాళ్లు పలు రికార్డులను నమోదు చేశారు. అవేంటో చూద్దాం..

**5వేల క్లబ్‌లో శ్రేయస్**

ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ చేసిన శ్రేయస్ అయ్యర్ ఓ మైలురాయిని తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 5వేల పరుగుల మార్క్‌ను దాటేశాడు. శ్రేయస్ టెస్టుల్లో 811, వన్డేల్లో 3,035, టీ20ల్లో 1,185 పరుగులు చేశాడు. దీంతో అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో అతడి పరుగులు 5,031కి చేరాయి. ఇక ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ చేసిన తొలి భారత కెప్టెన్‌గానూ శ్రేయస్ నిలిచాడు.

**అభిషేక్ సిక్సుల రికార్డు..**

టీమ్‌ఇండియా ఓపెనర్ అభిషేక్ శర్మ ఇంగ్లాండ్‌పై కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. 24 బంతుల్లో 59 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. డర్హమ్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో అభిషేక్ నాలుగు సిక్స్‌లు బాదాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా వంద సిక్స్‌లు కొట్టిన బ్యాటర్‌గా అభిషేక్ నిలిచాడు. 785 బంతుల్లో అతడు ఈ ఫీట్ సాధించాడు. ఇంతకుముందు వరకూ విండీస్ ప్లేయర్ ఇవిన్ లూయిస్ (789 బంతులు) పేరిట ఈ రికార్డ్ ఉండేది. భారత్ తరఫున వెయ్యి బంతుల్లోపే ఈ మార్క్‌ను అందుకొన్న తొలి బ్యాటర్ కూడా అభిషేక్ కావడం విశేషం.

**జోస్ బట్లర్ ఖాతాలో..**

ఇంగ్లాండ్ వికెట్ కీపర్ జోస్ బట్లర్ ఓ అద్భుత ఫీట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో వంద డిస్మిసల్స్‌లో భాగమయ్యాడు. అదిల్ రషీద్ బౌలింగ్‌లో హర్షిత్ రాణాను బట్లర్ స్టంపౌట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ తరఫున ఈ ఘనత సాధించిన తొలి వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఓవరాల్‌గా రెండో స్థానంలో ఉన్నాడు. అతడి కంటే ముందు దక్షిణాఫ్రికా ప్లేయర్ క్వింటన్ డికాక్ (117) తొలి స్థానంలో కొనసాగుతున్నాడు.

# సంజయ్ బంగర్‌తో విరాట్ ముమ్మర సాధన!



ఐపీఎల్ 2026 ఫైనల్ సమయంలో విరాట్ కోహ్లి (Virat Kohli Returns) గాయపడిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత అఫ్గానిస్థాన్‌తో వన్డే సిరీస్‌కూ దూరమయ్యాడు. ఇంగ్లాండ్‌తో ఈ నెలలోనే వన్డే సిరీస్ జరగనుంది. ప్రకటించిన స్క్వాడ్‌లో అతడికి చోటు కల్పించిన మేనేజ్‌మెంట్ ఓ కండీషన్ పెట్టింది. ఫిట్‌నెస్ సాధిస్తేనే బరిలోకి దింపుతామని పేర్కొంది. దీంతో కోహ్లి తన ఫిట్‌నెస్‌పై దృష్టిసారించాడు. అందుకోసం మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్‌తో కలిసి సాధన చేస్తున్నాడు. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా విరాట్ కేవలం 50 ఓవర్ల క్రికెట్ ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. మరో సీనియర్ క్రికెటర్ రోహిత్ శర్మ టార్గెట్ కూడా అదే. ఇప్పటికే అఫ్గాన్‌తో వన్డే సిరీస్‌లో ఆడిన రోహిత్.. ఇంగ్లాండ్‌లో సత్తా చాటాలని ఉవ్విళ్లూరుతున్నాడు. వచ్చే ఏడాది వరల్డ్ కప్ నేపథ్యంలో వీరిద్దరికి ప్రతి సిరీస్ కీలకమైందే. ఈ క్రమంలో ఇంగ్లాండ్‌పై రోహిత్–విరాట్ ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం టీమ్‌ఇండియా టీ20 సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లోనే ఉంది. జులై 14 నుంచి వన్డే సిరీస్ మొదలవుతుంది. తొలి మ్యాచ్ 14న, రెండో వన్డే 16న, మూడో మ్యాచ్ 19న జరుగుతుంది. శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతుంది. హార్దిక్ పాండ్యకు చోటు దక్కలేదు. జస్‌ప్రీత్ బుమ్రా జట్టులోకి వచ్చాడు.

## ఒక హార్దిక్.. ఏడు ఫ్రాంఛైజీలు



ముంబయి ఇండి యన్స్ తరఫున గత మూడు ఐపీఎల్ సీజన్లలో తీవ్రంగా నిరాశపరిచాడు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య. కెప్టెన్‌గానే కాక ఆటగాడిగానూ అతను విఫలమయ్యాడు. తన సారథ్యంలో ఆడిన మూడు సీజన్లలో ముంబయి ఒక్కసారే ప్లేఆఫ్స్ చేరింది. ఈ నేపథ్యంలో అతను ముంబయిని వీడడం ఖాయమైంది. అయితే గత మూడేళ్లుగా హార్దిక్ ప్రదర్శన అంతంతమాత్రంగా ఉన్నా.. అంతర్జాతీయ క్రికెట్లోనూ ఫామ్ గొప్పగా లేకపోయినా.. ఫిట్‌నెస్ సమస్యలూ ఎదుర్కొంటున్నా సరే.. ఐపీఎల్‌లో తనకు డిమాండేమీ తక్కువగా లేదు. ఏకంగా ఏడు ఫ్రాంఛైజీలు అతడి పట్ల ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు సమాచారం. 32 ఏళ్ల హార్దిక్ కోసం మిగిలిన ఫ్రాంఛైజీల్లో బెంగళూరు, హైదరాబాద్ మాత్రమే రేసులో లేవు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ హార్దిక్ కోసం గట్టిగా పోటీ పడుతున్నట్లు సమాచారం. రాజస్థాన్ రాయల్స్ కూడా ఆసక్తితోనే ఉంది. హార్దిక్ సారథ్యంలో తొలి సీజన్లోనే విజేతగా నిలిచిన గుజరాత్ టైటాన్స్ సైతం మళ్లీ హార్దిక్‌ను జట్టులోకి తీసుకోవడానికి సుముఖంగానే ఉన్నట్లు సమాచారం. ఇంకా లఖ్‌నవూ, దిల్లీ, పంజాబ్ సైతం రేసులో ఉన్నాయి. వేలానికి ముందు జరిగే ఆటగాళ్ల మార్పిడిలో భాగంగా హార్దిక్ వేరే ఫ్రాంఛైజీకి మారనున్నాడు.

# అమెరికా కూడా ముందంజ..

ఫిఫా ప్రపంచ కప్ (FIFA World Cup 2026) ఆతిథ్యమిస్తున్న మూడు దేశాలూ నాకౌట్‌లో ముందడుగు వేశాయి. రౌండ్ 32లో ఇప్పటికే మెక్సికో, కెనడా గెలిచిన సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా కూడా విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. అమెరికా 2–0 తేడాతో బోస్నియాను చిత్తు చేసింది. అమెరికా ఆటగాళ్లు ఫోలరిన్ బాలోగన్ (45వ నిమిషం), మాలిక్ టిల్‌మన్ (82వ నిమిషం) గోల్స్ సాధించారు. బోస్నియా నుంచి గోల్ పోస్టు వైపు టార్గెట్ చేసినా అమెరికా గోల్‌కీపర్ అద్భుతంగా ఆపేశాడు. ఈ మ్యాచ్‌లో 64వ నిమిషంలో ఫోలరిన్ రెడ్‌కార్డ్‌ను ఎదుర్కొన్నాడు. అక్కడ్నుంచి యూఎస్‌ఏ



(USA FootBall Team) పది మందితోనే ఆడింది. అయినా, బోస్నియా గోల్స్ సాధించడంలో విఫలమైంది. ఇక అమెరికా 24 ఏళ్ల కిందట నాకౌట్‌లో విజయం సాధించింది. ఇప్పుడు మళ్లీ ఆ నిరీక్షణకు తెరదించింది. రౌండ్ 16లో జులై 6న అమెరికా.. బెల్జియంతో తలపడనుంది.

హోరాహోరీగా సాగిన పోరులో సెనెగల్‌పై బెల్జియం (BEL vs SEN) విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. ఆట ఆరంభం నుంచి సెనెగల్‌దే ఆధిపత్యం. 24వ నిమిషంలోనే హబిబ్ గోల్ కొట్టి ఈ జట్టుకు 1–0 లీడ్ ఇచ్చాడు. ఇస్మాయిలా 51 నిమిషంలో చేసిన గోల్‌తో జట్టు 2–0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఇక మ్యాచ్‌లో సెనెగల్‌దే విజయమని అంతా భావించారు. కానీ తర్వాత బెల్జియం ఆటగాళ్లు పుంజుకొన్న తీరు అద్భుతం. రొమేలు లుకాకు (86వ నిమిషం), యౌరి టీలెమన్స్ (89వ నిమిషం) గోల్స్‌తో ఇరు జట్ల స్కోర్ 2–2తో సమమైంది. దీంతో ఉత్కంఠ పెరిగింది. ఆట అదనపు సమయానికి వెళ్లింది. అక్కడా ఎవరూ పట్టువదల్లేదు. అయితే, బెల్జియం జట్టుకు పెనాల్టీ కిక్ రావడంతో యౌరి టీలెమన్స్ (120+5వ నిమిషం) దానిని గోల్‌గా మలిచి సెనెగల్ ఆశలపై నీళ్లుజల్లాడు. చివరికి బెల్జియం 3–2 తేడాతో విజయం సాధించి ప్రిక్వార్టర్స్‌లో అడుగు పెట్టింది.

# వుదయం సినిమా

MOVIE TIME!

## పాన్ ఇండియా ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతున్న 'వనజీవి రామయ్య'



**వుదయం సినిమా** కోటి మొక్కల రామయ్యగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన పర్యావరణ ఉద్యమకారుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి దరిపల్లి రామయ్య సేవలను చిరస్థాయిగా నిలబెట్టే ఉద్దేశంతో రూపొందిన లఘుచిత్రం 'వనజీవి రామయ్య' మూవీ టీమ్ సమక్షంలో, వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనజీవి అవార్డు పురస్కార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వనజీవి దరిపల్లి రామయ్య జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్న స్వచ్ఛంద సేవకులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని పల్లెప్రకృతి వానలకు వనజీవి రామయ్య గారి పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ అలాగే పాన్ ఇండియా ఫీచర్ ఫిల్మ్‌గా రూపొందిస్తున్నామని నిర్మాత నిడిగొండ నరేష్ ప్రజాపతి ప్రకటించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మెగాస్టార్ దంపతులు



**వుదయం సినిమా :** సినీ దర్శకుడు మెహర్ రమేష్ కుమార్తె మోహన వివాహం అనిరుధ్‌తో వైభవంగా జరిగింది. ఈ పెళ్లి వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, చిరంజీవి సతీసమేతంగా హాజరయ్యారు. సినీ నటులు వెంకటేశ్, మురళీ మోహన్ తదితరులు ఈ వేడుకకు విచ్చేశారు.

## ధృవ్ విక్రమ్ హీరోగా 'మైత్రీ మూవీ మేకర్స్' కొత్త సినిమా ప్రారంభం!




**వుదయం సినిమా** ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ 'మైత్రీ మూవీ మేకర్స్' కేవలం తెలుగు పరిశ్రమకే పరిమితం కాకుండా ఇతర భాషల్లోనూ భారీ చిత్రాలను నిర్మిస్తోంది. ఈ క్రమంలో వారి నాలుగవ తమిళ చిత్రాన్ని ప్రకటించారు. ధృవ్ విక్రమ్ హీరోగా నటిస్తున్న నాలుగవ చిత్రం కావడం విశేషం. పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకత్వం వహించనున్నారు. చెన్నైలోని MRC నగర్ మైత్రీ ఆఫీస్‌లో జరిగిన పూజా కార్యక్రమంతో #MythriTamil04 #DV4 ప్రాజెక్ట్ అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి చిత్ర బృందం, పలువురు ప్రముఖ అతిథులు హాజరయ్యారు. ధృవ్ విక్రమ్, దర్శకుడు కరణ్ అరవింద్ కుమార్, చిత్ర బృందంతో కలిసి ఈ శుభకార్యంలో పాల్గొన్నారు. ముహూర్తం షాట్ కు దర్శకుడు కీర్తిశ్వరన్ క్లాప్‌బోర్డ్ కొట్టారు. దర్శకులు అధిక్ రవిచంద్రన్, రవికుమార్, కీర్తిశ్వరన్, ఆంటోనీ భాగ్యరాజ్, రాజా, శశి, 'హాయ్ నాన్న' ఫేమ్ శౌర్యువ్ ఈ ప్రారంభోత్సవ వేడుకకు హాజరయ్యారు. నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం (DV4), ధృవ్ విక్రమ్‌ను పూర్తిగా మాస్‌ఓరియెంటెడ్ అవతార్‌లో కనిపించనున్నారు. నటనకు ప్రాధాన్యతనిచ్చే పాత్రలతో ప్రయోగాలు చేయడానికి పేరుపొందిన ధృవ్, ఇప్పుడు మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందుతున్న ఒక కమర్షియల్ ఎంటర్‌టైనర్ కోసం సిద్ధమయ్యారు. కరణ్ అరవింద్ కుమార్, సబీతో కలిసి ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లేను కూడా అందించారు. ఈ చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. సినిమాటోగ్రఫీని వికీ నిర్వహించనుండగా, జయసూర్య ఎడిటర్. కాస్ట్యూమ్ డిజైనర్ ప్రవీణ్ రాజా, ప్రొడక్షన్ డిజైనర్ జి.ఎం. శేఖర్, యాక్షన్ కొరియోగ్రాఫర్ విక్రమ్ మోర్. త్వరలో ఇతర వివరాలు తెలియజేయనున్నారు.

## ఫ్యామిలీ అంతా ఎంజాయ్ చేసే గ్రేట్ ఫాంటసీ అడ్వెంచర్

### డైరెక్టర్ అభిషేక్ నామా



**వుదయం సినిమా :** విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఎపిక్ ఫాంటసీ అడ్వెంచర్ విజువల్ వండర్ 'నాగబంధం - ది సీక్రెట్ ట్రెజర్'. నిక్ స్టూడియోస్ బ్యానర్‌పై కిషోర్ అన్నపురెడ్డి, నిశిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించారు. ఈ చిత్రంలో నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు, మహేష్ మంజ్రేకర్, రిషభ్ సాహ్నీ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. జూలై 3న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అభిషేక్ నామా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**నాగబంధం ఆలోచన ఎప్పుడు వచ్చింది? మీ ఇన్‌స్పిరేషన్ ఏమిటి?**

పద్మనాభస్వామి ఆలయంలో వాల్ట్ బి ఎందుకు తెరవలేదనే విషయంలో చాలా చర్చలు జరిగాయి. దానిపై ఎన్నో కథలు ఉన్నాయి. ఆ గదిలోపల ఏముందనేది అందరికీ ఎంతో ఆసక్తికరం. నిజంగా ఆ గది తెరిస్తే అందులో ఏముంటుందో ఊహిస్తూ ఒక కథ చేస్తే బాగుంటుందని అనిపించింది. దాన్ని బ్యాక్‌డ్రాప్‌గా తీసుకుని ఒక ఫిక్షనల్ స్టోరీ చేయాలనిపించింది. అలా నాగబంధం కథను రాశాను.

**ఇలాంటి కథలకు పెద్ద హీరోలు అయితే బాగుంటుంది కదా. మీరెందుకు కొత్తవాళ్లతో చేశారు?**

నిజానికి ఈ కథ అనుకున్నప్పుడు ఎవరితో చేయాలనే ఆలోచన లేదు. మంచి కథ చెప్పడంపైనే నా దృష్టి అంతా ఉంది. కథ పూర్తయిన తర్వాత దానికి ఎవరు బాగా సరిపోతారో వారిని ఎంపిక చేశాం. ఇది నేను విజువలైజ్ చేసుకున్న కథ. నా విజన్‌ను నేనే డైరెక్ట్ చేస్తే బాగుంటుందని దర్శకత్వం వహించాను. చాలా పెద్ద కాన్వాస్ ఉన్న కథ ఇది. నేను అనుకున్న సమయానికే ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నాను. ముందుగా అనుకున్నట్లే 107 రోజుల్లో సినిమాను పూర్తి చేశాను. ఈ సినిమాలోని కాన్సెప్ట్స్ అన్నింటినీ నేనే డిజైన్ చేశాను.

**అనంత పద్మనాభస్వామి ఆలయాన్ని సెట్ వేశారు కదా. ఆ అనుభవం గురించి చెప్పండి?**

మేము అనంత పద్మనాభస్వామి ఆలయానికి వెళ్లాము. అయితే అక్కడ ఫొటోలు తీసుకునేందుకు అనుమతి ఉండదు. అందుకే అక్కడ చూసిన వాటిని స్కెచ్‌ల రూపంలో పేపర్‌పై రూపొందించుకున్నాం. ఆ తర్వాత సినిమాటిక్ లిబర్టీ తీసుకుని, వేరే ఆర్కిటెక్చర్‌ను కూడా జోడించి ఆ సెట్‌ను డిజైన్ చేశాం. అయితే ఈ సినిమా కోసం మేము అనంత పద్మనాభస్వామి ఆలయం అనే పేరును వాడడం లేదు. అదొక ఫిక్షనల్ టెంపుల్‌గానే చూపించాం. ఇది ఒక ఫిక్షనల్ ట్రెజర్ హంట్ కథ, దాన్ని ఫాంటసీ కోణంలో చెప్పాం.

**విరాట్ కర్ణలాంటి కొత్త హీరోతో వంద కోట్లకు పైగా సినిమా చేయడం వెనుక కారణం?**

నిజానికి ఈ కథ మొదలుపెట్టినప్పుడు వంద కోట్ల బడ్జెట్ అవుతుందని అనుకోలేదు. కొత్త నటుడితో సినిమా చేయాలని అనుకున్నాను. ఎందుకంటే ఇది కథ మీద నడిచే సినిమా. పెద్ద హీరో ఉంటే కొన్ని అంచనాలు ఉంటాయి.

## బ్యూటిఫుల్ లవ్ స్టోరీ 'కాగితం పడవలు'



**వుదయం సినిమా** ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా బ్యూటిఫుల్ లవ్ స్టోరీ 'కాగితం పడవలు' జూలై 24న గ్రాండ్ గా రిలీజ్ వర్ధన్, కృష్ణప్రియ హీరో హీరోయిన్స్ గా ఎంజీఆర్ తుకారాం దర్శకత్వంలో తెరకెక్కుతున్న బ్యూటిఫుల్ లవ్ స్టోరీ కాగితం పడవలు'. ఎస్ఎల్ఎన్ సినీ క్రియేషన్స్, ప్రణధి క్రియేషన్స్, నవ నారాయణ సినీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కీర్తన నరేష్ T. R. ప్రసాద్ రెడ్డి వెంకట్రాజుల, గాయిత్రమ్మ అంజనప్ప నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా చిత్ర బృందం విడుదల తేదీని అధికారికంగా ప్రకటించింది. జూలై 24న ఈ చిత్రం ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రతిష్ఠాత్మకమైన పంపిణీ సంస్థల్లో ఒకటైన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తుండటం విశేషం. ఒక సినిమా కంటెంట్‌పై బలమైన నమ్మకం ఉన్నప్పుడే ఇలాంటి ప్రముఖ సంస్థలు ముందుకు వస్తాయి. దీంతో 'కాగితం పడవలు' పై పరిశ్రమ వర్గాల్లోనూ, ప్రేక్షకుల్లోనూ మరింత ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి AIS.నౌఫల్ రాజామ్యూజిక్ అందిస్తున్నారు. రుద్రసాయి డీవోపీగా పని చేస్తున్నారు, జెస్విన్ ప్రభు ఎడిటర్. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎం.హిమ బిందు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.




## ఆకట్టుకుంటున్న 'వదలా' కొత్త పోస్టర్



**వుదయం సినిమా :** వెర్సటైల్ యాక్టర్ జగపతి బాబు సస్పెన్స్, మిస్టరీ, బలమైన భావోద్వేగాలతో కూడిన సైకలాజికల్ థ్రిల్లర్ 'వదలా'లో ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. అకెళ్ల వి. కృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో లయ, హృతిక శ్రీనివాస్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. చరిత చిత్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కిషోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మిస్తున్న ఈ చిత్రం, ఇప్పటికే 'ఫస్ట్ గ్లింప్స్'తో ఆసక్తిని రేకెత్తించగా, టీజర్ అంచనాలను మరింత పెంచింది. ఈ చిత్రం జూలై 17న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆకట్టుకునే కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. విడుదల తేదీ పోస్టర్ సినిమా మిస్టీరియస్ వాతావరణాన్ని ఆసక్తికరంగా ప్రతిబింబిస్తోంది. రెడ్ బ్యాక్‌డ్రాప్ లో హృతికా శ్రీనివాస్ లోలోపల ఎన్నో రహస్యాలు దాచుకున్నట్లుగా కనిపించే ఎక్స్‌ప్రెషన్‌తో ఆకట్టుకుంటున్నారు. ఆమెకు ఇరువైపులా జగపతి బాబు, లయ తీవ్రమైన భావోద్వేగాలతో కనిపిస్తూ, ఈ ముగ్గురు పాత్రల మధ్య ఉన్న బంధం ఏమిటనే ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. విడుదల తేదీ ఖరారైన నేపథ్యంలో రానున్న రోజుల్లో సినిమా ప్రమోషన్స్ లో మరింత జోరు పెంచనున్నారు.

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ 'VISA' నుండి 'చింగారి' సాంగ్ రిలీజ్..



**వుదయం సినిమా :** 'VISA - వింటారా సరదాగా' చిత్ర బృందం రెండో గీతం 'చింగారి'ని విడుదల చేసింది. హృదయాన్ని హత్తుకునే బాణీలు అందించడంలో పేరుగాంచిన విజయ్ బుల్గానిన్ అద్భుతమైన సంగీతాన్ని సమకూర్చిన ఈ మెలోడీ గీతాన్ని, తన ప్రత్యేకమైన గానంతో శ్రోతలను అలరించే సిడ్ శ్రీరామ్, లిప్సిక ఎంతో అందంగా ఆలపించారు. సనారే రచించిన 'చింగారి' పాట ప్రతి ఒక్కరి గుండెల్ని తాకేలా ఉంది. ప్రేమలోని నిశ్శబ్ద వేదనను, మనసులో రగిలే భావోద్వేగాలను ఎంతో కవితాత్మకంగా ఆవిష్కరిస్తుంది. మాటల్లో చెప్పలేని ప్రేమ అనుభూతిని సంగీతం ద్వారా అద్భుతంగా వ్యక్తపరిచే ఈ పాట ప్రతి ఒక్కరికీ దగ్గరయ్యేలా రూపొందింది. 'VISA వింటారా సరదాగా' చిత్రం ప్రతి అప్‌డేట్‌తో ప్రేక్షకుల్లో అంచనాలను భారీగా పెంచుతోంది. ఈ చిత్ర టీజర్ ఒక సరికొత్త కథనంతో, విదేశాల్లోని తెలుగు విద్యార్థుల జీవితాన్ని ఆవిష్కరిస్తూ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. తొలి గీతం 'అనగనగా అమెరికా' ఒక హుషారైన పాటగా నిలిచి, అన్ని వేదికల్లో అందరి మనసులను గెలుచుకుంది. సొంత ఊరిని వదిలి దూరంగా వెళ్ళి, విదేశాల్లో తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రయత్నించే యువత భావోద్వేగాలను ప్రతిబింబించే చిత్రంగా 'VISA వింటారా సరదాగా'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పుడు విడుదలైన 'చింగారి' పాటతో ఈ చిత్రం తనలోని రొమాంటిక్ కోణాన్ని ఆవిష్కరించింది. హృదయాన్ని తాకే స్వరాలు, సాహిత్యంతో ఈ పాట సంగీత ప్రియుల మనసులను గెలుచుకుంటోంది. నూతన దర్శకుడు ఉద్భవ్ రఘు దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, సత్య, వైవా హర్ష, గుండు సుదర్శన్ ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.

Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.